

ఎన్నో రకాలు ఎన్నుకోవడానికి
రేడియోలు మరియు ట్రాన్సిస్టర్లు రు 125 లు మొదలుకొని వున్నాయి
మోడెల్ టిబి 0816
మోడెల్ టిబి 0581
మోడెల్ టిబి 0579
మోడెల్ టిబి 0509
మోడెల్ టిఎ/టియు 0777
మోడెల్ టిఎ 0926
మోడెల్ టిఎ/టియు 0202
మోడెల్ టిఎ/టియు 0776
మోడెల్ టిఎ/టియు 0824
మోడెల్ టిఎ 0366
వాటిని మీ స్నేహితుడైన మర్ఫీ డీలరు వద్ద యీరోజే చూడండి.
murphy మర్ఫీ మీ గృహానికి ఆనందాన్నిస్తుంది!
NAS 51426
Murphy sets the standard

పాఠకులందరికీ మా నూతన సంవత్సరాభి వందనాలు. - సం॥

ముఖచిత్రం

ఈవారం (24-11-67) ఆంధ్రపత్రిక ముఖచిత్ర సుందరి జయలలిత 'చిక్కాను; దొరకను' అని అంటున్నట్లు కనిపించింది. నిజం! మీరు నా మాట నమ్మాలి. కె. రామలక్ష్మిగారి సీరియల్ 'ఆడది'కు 'బ్యూటిఫుల్ ఫిగర్' చాలా బాగా చిత్రీకరించిన గంగధర్‌గారికి అభినందనలు. సీరియల్ కూడ బాగుంటోంది.

—ఎస్. వి. ఎస్. ఎస్ మూర్తి, (బరంపురం)

కథలు

రచయితలు ఎప్పుడూ రచయితలే ఏమిచేస్తున్నా చేయకపోయినా, అతడి ఆలోచనలు సినిమారీలులాగా సుడిగుండాల్లాగా తిరుగుతుంటాయి. ఆ భావాలు ఒకరూపం కల్పించుకొంటాడు. ఎన్నెన్నో ట్రాజెడీస్, మరెన్నో కామెడీస్ సృష్టిస్తాడు. తను కల్పించిన ప్రతిదానికి ఒక సార్ధకత సాధించ ప్రయత్నిస్తాడు. ఏదీ మరొకదానికి తీసిపోనివిధంగా తన పాత్రలని తీర్చి దిద్దుతాడు. ఆపాత్రలలో తాను లీనమైపోతాడు. తను సృష్టించిన పాత్రలచూచి తన రచనలు జూచి ఒక్కొసారి తనలో తానే నవ్వుకొంటాడు. మరొకసారి బిగ్గరగా నవ్వుతాడు. ఎందుకు నవ్వుతాడో ఏమో మనం అర్ధం చేసుకోలేము. ఒక వేళ అర్ధంచేసుకోవాలని ప్రయత్నించినా మనకేదో తమాషాగా ఉంటుంది. ఒకరకంగా వారి మీద జాలి కలుగుతుంది.

ఉత్తరాలు

"పాత్రలకి ప్రాణం వస్తే" అను కథానిక రచించి "ద్విభాష్యం సూరీడు"గారు రచయిత—రచనఅంటలి పాత్రలమధ్య బాంధవ్యాన్ని సున్నితంగా వెల్లడించగలిగారు.

—శి. కృష్ణమూర్తి, (వరిగుంటపాడు.)

* * *

'ఆత్మసాక్షి'కథలో 42వ పేజీలో రచయిత్రి "జగన్నాధం స్కూలు ఫైనలు దాకా అక్కడే చదివాడు ఆ తరువాత పట్నంవెళ్లి బి. ఎ.లో చేరి......" అని వ్రాశారు. మరి జగన్నాధం స్కూలు ఫైనలు పాసవగానే బి. ఎ. లో చేరితే పి. యు. సి.ఎప్పుడు చదివినట్లు? — కె. రంగారెడ్డి, (హైదరాబాద్)

ఒకవారం విపరీతం

ఆంధ్రపత్రిక వీక్లీలో వెలువడుతున్న "ఒకవారం విపరీతం" శీర్షిక మమ్మెంతో ఆకర్షిస్తోంది. కొన్ని విషయములలో నమ్మశక్యముగా లేవు అనుకొనేవాళ్లము మేము. కాని దీపావళిసంచికలో మీరు ప్రచురించిన షిల్లాంగ్ సెక్రటేరియట్ భవనంపట్ల బాంబులు శీర్షిక చదివిన తరువాత మా అనుమానం కాస్త తీరినది. అసలు ఆ టయిమ్ బాంబులు వల్ల భూమిలోపల క్రిందగల ఓ అంతస్తు, పైనగల నాలుగు అంతస్తుల భవనము కూలిపోయి వుండేది. అదృష్టవశాత్తు ఆటయిమ్ బాంబులు సరియైన రేంజిలో నుంచక పోవుట, వల్లనో, అవి ప్రేలుటలో తేడావల్లనో యీ భవనమునకు అంత ఎక్కువ ప్రమాదము కలుగలేదు. ఇటువంటి విషయాలు ఆంధ్రపత్రిక పాఠకుల నందరిని ఆకర్షించునవి టలో అతిశయోక్తి ఏమిలేదు. డాక్టర్ మహీధర నళినీమోహన్ మెదడుకి మేత శీర్షిక చాలాబావుంది.

—అల్లాడి బాపిరాజు, (షిల్లాంగ్)

పై వారం!

ప్లాటినమ్

తొలివిచ్చిన తెలిమబ్బులు

సశేషం

పురిటి గదిలో భర్త?

అనూరాధ పురం

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 5—1—'68
(శ్రీప్లవంగనామ సం॥ పౌష్య మాసం శు॥ షష్ఠి)
సంపుటము : 60 సంచిక : *18*

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ


ఆంధ్రపత్రిక కార్యాలయము
4, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా (1-1-1968 నుండి)

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం : "చక్రతీర్థ" (కన్నడ చిత్రం) లో జయంతి.


దురదృష్టం బాస్!
ఇండియా కల్లోలాలని
అరికట్టబోతున్నది
మన ప్రతినిధుల్ని
అదే నాకూడా బాధగా ఉంది
అతివాదుల వత్తిడి నంబూద్రిపాడ్ కి సమస్య అయింది.
అతివాద
హృదయంలో ఏమైనా మార్పు ఉందా
మన విధానాలు వేరు కావచ్చు కాని భాషా విషయంలో మన ఉద్దేశాలు మాత్రం ఒకటే
భాషా
సమస్య
OOMMEN

శ్రీకృష్ణ

పారిశ్రామికుల హస్తగతమైవున్న బ్యాంకింగ్ పద్ధతికి విముక్తి:

ఆర్థికపరిస్థితి మేలుకోసం దేశాయ్ ప్లాను

ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ బ్యాంకుల 'సోషల్ కంట్రోల్' గురించి ఒక ప్రకటనచేశారు. బ్యాంకుల జాతీయం చేయడంపై ఆయన అభిప్రాయాలకి నిరసనగా హిందీ భాషోన్మత్తులు కోపోద్రిక్తు లయ్యారు. ఈ దొమ్మీలో ఉపప్రధాని ప్రకటన చాటుకి వెళ్లిపోయింది. దేశాయ్‌గారిప్లాను మనందరికీ ఎప్పుడో తెలుసు. దానిమీద తీవ్రమైన వాదోపవాదాలు లేస్తూనే వున్నాయి. దేశాయిగారి ప్లానులో కొన్ని అంశాలు:

1. బ్యాంకుల చరిత్ర తిరగవేసి చూస్తే వాటిని పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్థులు ప్రారంభించినట్లు తెలియవస్తుంది. పారంపర్యమైన ఇటువంటి సంబంధాలు ఇప్పుడు తొలగిపోతాయి.

2. కొన్ని పారిశ్రామిక సంస్థలకి బ్యాంకులతో సంబంధం లేకుండా చేయాలని, లేదా బ్యాంకులపై వారి అధికారాన్ని బలహీనం చేయాలని ప్రభుత్వం ఆశయం. బ్యాంకులకి—పారిశ్రామికులకి, వ్యాపారస్థులకి వున్న సంబంధాలు పూర్తిగా మారిపోవాలి. అప్పు ఇవ్వడం పద్ధతిని బ్యాంకుల యాజమాన్యం సవరించాలి. ఇది, ఆర్థికమైన అభివృద్ధిని బట్టి అనుసరిస్తూ వుండాలి.

3. అప్పును ఇచ్చేటప్పుడు ఏ ఖాతాదారునిమీదా ఆసక్తి చూపకుండా పంపకం జరగాలి.

4. బ్యాంకులు ఇచ్చే అప్పును సద్వినియోగం చేసే అలవాటును ఋణగ్రహీతలలో కలగజేయాలి. ముఖ్యమైన వాటికే అప్పు ఇవ్వడంగాని, పెట్టుబడి పెట్టడం గాని జరగాలి. వ్యవసాయం, చిన్నపరిశ్రమలు, ఎగుమతులకి సంబంధించినవి—ముఖ్యమైనవిగా ఎంచుకోవాలి.

5, ఈ విధమైన పంపకం సక్రమంగా జరగాలంటే అందుకు అఖిలభారత స్థాయిలో 'జాతీయ ఋణసంఘం' పేరుతో ఒక సంఘం ఏర్పడాలి. పరిశ్రమలు, వ్యవసాయం సహకార సంస్థలు, వర్తకం, బ్యాంకర్లు మొదలైన సంస్థలకి చెందిన వారు; ఆర్థిక శాస్త్రవేత్తలు. చార్టర్డ్ అక్కౌంటెంట్‌లు, మొదలైనవారు అందులో ప్రతినిధులుగా వుంటారు. ఆర్థికమంత్రి ఛైర్మన్‌గాను, రిజర్వుబ్యాంకు గవర్నరు వైస్-ఛైర్మన్‌గాను వుంటారు.

6. ద్రవ్య సంబంధమైన, ఋణ సంబంధమైన రిజర్వుబ్యాంకు విధానాలమీద ప్రభుత్వం అవసరమైన శాసనాన్ని తయారు చేస్తుంది. ఋణసంఘం అభిప్రాయాన్ని కమర్షియల్ బ్యాంకులు అమలు జరుపుతాయి.

7. ప్రతిపాదించబడే ఈ బిల్లు కమర్షియల్ బ్యాంకుల యాజమాన్యంమీద పెద్ద పెద్ద మార్పులు సూచిస్తున్నది. ఈ మార్పులు ప్రతి బ్యాంకుకి ఒక 'ఫుల్ టయిమ్' ఛైర్మన్‌ని నియోగిస్తాయి. అతను పారిశ్రామికుడుగా వుండకుండా వృత్తి ద్వారా 'బ్యాంకరు' అయివుంటాడు. బ్యాంకులు సూచించిన ఛైర్మన్ రిజర్వు బ్యాంకుకు నచ్చనట్టయితే, ఆ ఛైర్మన్‌ని తొలగించడానికిగాని, మరొకరిని నియమించడానికి గాని రిజర్వుబ్యాంకుకి పూర్తి అధికారం వుంటుంది. డైరెక్టర్ల సంఘం పునర్ వ్యవస్థీకరించ బడుతుంది. అప్పుడు, పారిశ్రామికులు కాని వారు, వ్యవసాయ రంగానికి, చిన్నతరహా పరిశ్రమలకీ, ఇతర సహకార సంస్థలకి చెందిన అనుభవజ్ఞులు ఈ సంఘంలో డైరెక్టర్లుగా వుంటారు. కమర్షియల్ బ్యాంకు కార్యకలాపాలని పర్యవేక్షణ చేయడానికి ఒక డైరెక్టరునిగాని, అంత హోదాలో మరెవ్వరినైనాగాని నియమించడానికి రిజర్వుబ్యాంకుకి అధికారంవుంటుంది. ముమ్ముందుగా ఈ విధానాన్ని 25 కోట్ల రూపాయలకు పైబడిన డిపాజిట్లున్న పెద్ద బ్యాంకులలో ప్రవేశపెడతారు. తర్వాత్తర్వాత అన్ని బ్యాంకులకి అనువర్తింప జేస్తారు.

8. డైరెక్టర్లుగా గాని, భాగస్థులుగా గాని, యజమానులుగా గాని, మేనేజింగ్ ఏజెంట్లు, లేదా షేర్‌హోల్డర్లుగా డైరెక్టరుతో సంబంధ బాంధవ్యాలున్నవారికిగాని—డైరెక్టరు స్వయంగా పూచీ ఇవ్వడాన్ని అరికట్టడానికి ఒక న్యాయ నిబంధనకూడా ఏర్పాటు చేస్తారు. తద్వారా, బ్యాంకులకి డైరెక్టర్లుగా వున్నవాళ్లు స్వంతప్రయోజనాలకోసం, ఆత్మీయులకోసం ఋణాన్ని మంజూరు చేసుకోవడానికి అభ్యంతరం ఏర్పడుతుంది కొన్ని బ్యాంకులలో స్థానికంగా సలహా సంఘాలుంటాయి. ఈ సంఘాలు అప్పు దరఖాస్తుల్ని పరిశీలించి యోగ్యమైన వాటిని 'బోర్డు'కి సిఫారసు చేస్తాయి. ఇటువంటి స్థానికమైన సలహాసంఘాల్లో కూడా ఋణగ్రహీతకు దగ్గరవాళ్లు ఎవరూ వుండకూడదని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

9. విదేశీ బ్యాంకుల విషయంలోకూడా ఇదే విధానం అవలంబించబడుతుంది విదేశీ బ్యాంకుల సలహా సంఘాలు భారతీయులతోనే ఏర్పడతాయి. ఈ బ్యాంకులు, వాటి సలహా సంఘాల సూచనలమీద ఋణాన్ని మంజూరుచేస్తూ వుంటాయి.

10. ఈ ధర్మసూత్రాల ననుసరించి ప్రతి బ్యాంకు పనిచేయవలసిన టుది. ఒక సంస్థతో లావాదేవీలు వుండడంవల్ల బ్యాంకు అభివృద్ధికి దోహదమవుతుంది అనుకున్నప్పుడు ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఇందుకు అవసరమైన

అంశాలు బిల్లులో చేర్చబడతాయి.

11. దీర్ఘకాలిక ప్రయోజనాల విషయంలో ప్రాంతీయమైన బ్యాంకుల అభివృద్ధిని దృష్టిలో వుంచుకోవడం జరుగుతుంది. ఈ బ్యాంకులు గ్రామప్రాంతాలలో డిపాజిట్లను కూడగట్టడమే కాకుండా, ఆయాప్రాంతాలలో చిన్నపరిశ్రమలని, వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికికూడా ఎక్కువ ఉపయోగపడుతాయి. ఇటువంటి అభివృద్ధి—తక్కువ కాలపరిమితిలో జరగడం అసంభవం. ఈ విషయంలో లాభనష్టాల గురించి బేరీజు వేయవలసివుంటుంది. బ్యాంకింగ్ పద్ధతి కార్యకలాపాలు ఉత్సాహంగాను, సామర్థ్యంగాను జరగడానికి యాజమాన్యంలో కొన్ని సవరణలు చేయబడతాయి. బ్యాంకులలో పని, పద్ధతి — ఇవన్నీ ఆధునికంగా తీర్చిదిద్దుతారు.

బ్యాంకింగ్ పరిశ్రమని అభివృద్ధిచేయడానికి ఎదురయ్యే కొన్ని అడ్డంకుల్ని పరిష్కారం చేయడానికి ఒక సంఘాన్ని ఏర్పరచేందుకు కూడా ప్రభుత్వం ఆలోచించింది ఈ సంఘం కార్యకలాపాలు కొద్దిరోజుల్లో వినవస్తాయి.

చిన్నతరహా మదుపులుమీద, వ్యవసాయం, చిన్నపరిశ్రమలు, ఎగుమతి వ్యాపారాలమీద ఉపప్రధాని ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.

చిన్నతరహా మదుపు — జీవనపరిమాణం మీద, ధరలమీద ఆధారపడి వుంటుంది. ధరల్ని అదుపు చేసేందుకు ఉపప్రధానిగారు ఎటువంటి నిర్ణయాన్నీ తీసుకున్నట్టు లేదు చిన్నమదుపులమీద ఎక్కువగా దెబ్బతీసే మరొక విషయం పన్నులు. ఉప్పుగల్లు తప్పితే అన్ని నిత్యావసర వస్తువులమీదా పన్ను వుంది. 'జాతీయ పొదుపు సంఘం' అని ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పరచింది. అది ఎంత ప్రోత్సాహకరంగా వున్నదో తెలియంది కాదు. 'కంపల్సరీ డిపాజిట్లనీ', 'యాన్యుటీ డిపాజిట్ స్కీము'లనీ కొన్ని అసంతృప్తికరమైన పథకాలు కూడా వుండనే వున్నాయి. అవి ఏ ప్రయోజనాన్నీ సాధించినట్టు కనిపించదు.


డబ్బును మిగుల్చుకొని దాచుకోవాలని ఎవరికుండదు? భారతదేశంలో పన్నులు ఇంకా సంపూర్ణం కాలేదు. ప్రతివారూ పన్నులని సక్రమంగా చెల్లిస్తున్నట్టే, అధికపన్నులకి చోటుండదనే మాట కూడా వాస్తవమే. ఇది పరోక్షపు పన్ను విషయంలో సరికాదు. పరోక్షపు పన్నులు పొదుపుమీద చాలా ప్రభావం చూపిస్తున్నాయి. ప్రభుత్వం అనవసరపు ఖర్చు తగ్గించుకుంటే ప్రజలకి ఈ పన్నులబాధ కొంత తగ్గుతుంది.

కమర్షియల్ బ్యాంకుల్ని విమర్శించడం మనవారికి అలవాటైపోయింది. ఎందుకంటే, వాటిని కమ్యూనిస్టులు ప్రారంభించారు. గ్రామాల్లో వున్న స్టేట్ బ్యాంకులు, పోస్టాఫీసు బ్యాంకులు, సహకార బ్యాంకులు, ప్రభుత్వం స్వంత నేషనల్ సేవింగ్స్ ఆర్గనైసేషన్ — ఇవన్నీ చేస్తున్న పనేమిటి? కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్లున్నాయి. అవి తమ తమ పరిమితిలో ఎంత బాగా కృషిచేయగల్గుతున్నాయి?

క్రితం రెండు ప్రణాళికలు భారీపరిశ్రమలకి తప్పితే, వ్యవసాయానికి ప్రాతినిధ్యం ఇవ్వలేదు. బీహారు క్షామ సందర్భంలో అమెరికా 'స్వయంసమృద్ధి' నినాదాన్ని అనుసరించి, భారతదేశం తన దృష్టిని వ్యవసాయోత్పాదన, సామగ్రిని తయారుచేయడం పై మరల్చింది. క్రిందటిసారి కాంగ్రెసు బలాబలాలు తేలిన తర్వాత బ్యాంకులు, జనరల్ ఇన్సూరెన్సు, ఎగుమతి వ్యాపారాల్ని జాతీయం చేయడం సంగతి ఆలోచించింది. ఆర్థికాభివృద్ధికి బ్యాంకుల జాతీయీకరణ అత్యవసరమని దేశాయ్‌గారు పట్టుబట్టారు. ఇందులో వ్యవసాయానికి ఎక్కువ ప్రతిపత్తి ఇవ్వబడింది.

ఈ పథకంవల్ల 'ఒకానొక వ్యక్తి, లేదా కొందరు వ్యక్తులు మాత్రమే అధికార పాత్రులు కావడం వుండదు. పక్షపాతానికి స్థానముండదు', అని దేశాయ్‌గారు చెప్పారు. అలానే అధికారంలో వున్నవారు కూడా తమ అనుయాయులకి సాయం చేయడానికి అవకాశం వుండదు రాజకీయపార్టీలకి బ్యాంకుల సోషల్ కంట్రోలు లొంగదు. అప్పు తీసుకునేవాడి యోగ్యతనిబట్టి మాత్రమే అప్పును మంజూరు చేస్తారు. ఏ పారిశ్రామికుడూ కమర్షియల్ బ్యాంకు ఛెయిర్మన్‌గాగాని, డైరెక్టరుగాగాని వుండకూడదని శ్రీ దేశాయ్‌గారు సూచించారు. అలానే, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమాసంస్థ మొదలైన ముఖ్య సంస్థల్లో కూడా పారిశ్రామికులు డైరెక్టర్లుగా వుండడాన్ని తీవ్రంగా ఖండించాలి.


బ్యాంకింగ్ పద్ధతిలో ఒక్కసారిగా ఇన్ని మార్పులు జరిగినప్పుడు ఎటువంటి కష్టనష్టాలని ఎదుర్కోవలసివస్తుందో దేశాయ్‌గార్కి తెలిసేవుంటుంది. అందుచేత ప్రజల్ని ఆయన ముందుగానే హెచ్చరించారు. భారతదేశం ఆర్థికపరిస్థితిని బాగుచేయడానికి ఈ పథకం మహోపకారం చేస్తుంది ఈ విధానాన్ని ముందుగా పెద్దపెద్ద బ్యాంకుల్లో ప్రవేశపెట్టడం ఎంతయినా శ్రేయస్కరం.



మాంసకృత్తులు, నూనెపదార్థాలు సమృద్ధిగ ఉన్న సోయా గింజల సాగుబడిని భారతదేశంలో ప్రవేశపెడుతున్నది, అమెరికా సహాయంతో నడుస్తున్న ఉ ప్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం. సోయా గింజలు భారతదేశ ఆహారసమస్యకి చాలావరకు పరిష్కారం ప్రసాదించగలవని నిపుణుల నమ్మకం. చిత్రంలో కనిపించేవ్యక్తి డా. ఎం. సి. సాక్సేనా విశ్వవిద్యాలయంలో ఎసోసియేట్ ప్రొఫెసర్.

మూన్ రేకర్-14


జేమ్స్‌బాండ్ బొమ్మల సీరియల్



కారు రాకెట్ స్థావరం దగ్గర ఆగినప్పుడు నాకు తెలివి వచ్చింది. నడవటానికని మా కాళ్ళ బంధాలు విప్పారు....

...... రాకెట్ ప్రయోగించే చోటునుంచి డ్రాక్స్ ఆఫీసుకి వెళ్ళాము....

ఈ రాకెట్ మొనమీద పెట్టిన పరమాణు అస్త్రం దానిని డ్రాక్స్ దారుణమైన పన్నాగానికి తోడ్పడి ఎటువంటి భయంకరాలకి దారి తీస్తుందో తలుచుకుంటే ఒళ్ళు జలదరించింది.



డ్రాక్స్ తన నిజస్వరూపం బయటపెట్టాడు. ఇప్పుడు అసలైన నాజీ..... — 'బ్రాండెన్‌బర్గ్ డివిజన్‌లో నేను మంచి గురి కలవాడినేవాణ్ణి. అందుచేత ఇద్దరూ కదలకుండా ఉండండి'.....

మళ్లీ మా ఇద్దరినీ కట్టేశారు......

క్రెబ్స్‌ని బ్లోటార్చి ఒకటి తేవటానికి పంపించారు.......



'—సరే, బాండ్, ఇక్కడ ధర్మ యుద్ధ నియమాలకి తావులేదు. క్రెబ్స్ ముందు ఈ అమ్మాయిని తీసుకుని ఆ ఆయుధాన్ని చిత్రహింసకి వాడ్తాడు. అందులో అతను మంచి నిపుణుడు.....

—ఇక నువ్వు, గాలా! ఎవరికోసం పని చేస్తున్నావు?'

గాలా మాటాడలేదు.



'—మిస్ బ్రాండేమో ఎవరికోసం పనిచేస్తోందో చెప్పదు కాబట్టి క్రెబ్స్ కొంచెం నచ్చచెప్పవలసి వస్తోంది......'

— క్రెబ్స్ టార్చి మంటని గాలావైపు జడిపించాడు.

— 'ఆగు. క్రెబ్స్‌ని ఆ పని చెయ్యనివ్వలేను. అదీకాక కొన్ని సంగతులు దాచి లాభం లేదు...



— సరే.... డ్రాక్స్. చెప్తున్నా విను. మిస్ బ్రాండ్, నేనూ ఇద్దరం స్కాట్లండ్ యార్డ్ కోసం పని చేస్తున్నాము......

— అలాగా........ మీరిక్కడ బంధీలని ఎవరికయినా తెలుసా?

— (ఔనంటే ఇద్దరినీ కాల్చి చంపేస్తాడు. ఇక వస్తా పోయేదేముంది....)

— తెలీదు— తెలిసే ఉంటే, ఈ పాటికి ఇక్కడికి వచ్చి ఉండేవారు.

— నిజమే! ఈ ఇంటర్వ్యూని ఇంత చక్కా జరిపినందుకు కంగ్రాచులేషన్స్! క్రెబ్స్ ఆ టార్చి దించెయ్యి......



డ్రాక్స్ క్రెబ్స్‌తో రాత్రి జరిగిందంతా కప్పిపుచ్చటానికి మెర్సిడస్‌ని శుభ్రంచేసి ఉంచమన్నాడు.

డ్రాక్స్‌తో మేమిద్దరం ఉన్నాము. అతను తన జీవిత చరిత్ర చెప్పటం మొదలుపెట్టాడు.

... బల్లమీద ఉంచటం చూశాను. నాకో ఊహా తోచింది.....

(ఇంకా ఉంది)

అ పి - యు పి ...

పబ్లిక్ కంపెనీగా బ్రూక్ బాండ్ మార్పు

ఇటీవలి సంవత్సరాలలో సుమారు 14 కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యాన్ని సంపాదించిన బ్రూక్ బాండ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో భారతీయ భాగ స్వామ్యం వృద్ధి చేసేనిమిత్తం, వ్యాపారాభివృద్ధి దృష్ట్యా ఆ సంస్థను పబ్లిక్ కంపెనీగా మార్చినట్లు యిటీవల కన్నెమెరా హోటల్‌లో ఏర్పాటు చేసిన పత్రికా గోష్ఠిలో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ శ్రీ జేమ్స్ గార్టన్ రాబిన్‌సన్ వెల్లడి చేసారు. వాటాకి 3 రూపాయల ప్రీమియంతో ఒక్కొక్కటి 10 రూపాయలు విలువగల ఈక్విటీ షేర్‌లను త్వరలో జారీ చేస్తున్నట్లు ఆయన విశదం చేశారు. కొత్త వాటాదార్లకు జనవరి 1968 నుంచి డివిడెండు లభిస్తుంది. బ్రూక్‌బాండ్ 1967 డిశంబర్ 4 వ తేదీన కాపిటల్ మార్కెట్‌లో ప్రవేశిస్తుంది. జారీ చేస్తున్న ఈక్విటీ షేర్ల మొత్తం 16,75,000. ఆ కంపెనీ ఉద్యోగుల నిమిత్తం వీటిలో 1 67,000 వాటాలను రిజర్వ్ చేశారు. ఉద్యోగులు తీసుకోగా మిగిలిన వాటిని యితరులకి యిస్తారు. ఈ వాటాల మొత్తం కంపెనీ ఫైనాన్స్‌లో 25 శాతం ఉంటుంది.

* *

ఇటీవల మద్రాసులోని గాంధీనగర్‌లోవున్న యానిమల్ వెల్‌ఫేర్‌బోర్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో బెంగుళూరు జీవకారుణ్య సంఘం అధ్యక్షులు తిరువాన్కూర్ రాజా శ్రీ మార్తాండవర్మ జంతువులను ప్రమాదస్థితిలో ఆదుకోడానికి ఆంబులెన్స్—మొబైల్ క్లినిక్‌గా ఉపయోగపడే ఆస్టిన్ వానని యానిమల్ వెల్‌ఫేర్ బోర్డ్ అధ్యక్షులు శ్రీమతి రుక్మిణీదేవి అరండేల్ నుంచి బహుమతిగ పొందారు. ఈ వాన్ లండన్‌లో ఉన్నది. 'ది ఇండియన్ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ యానిమల్స్'నుండి బహుమతిగా లభించింది. ఈ సంస్థ యింతకుముందు డాక్టర్ కపూర్ మెమోరియల్ వెటర్నరీ ఆంబులెన్సు కాన్పూర్ జీవకారుణ్యసంఘానికి బహూకరించింది. తర్వాత దానిని బీహార్ రాష్ట్ర జీవకారుణ్య సంఘానికి మార్చారు. బొంబాయిలోవున్న అఖిల భారత జీవ రక్షా సంఘానికి మరొక చిన్న ఆంబులెన్స్ బహుమతిగా యిచ్చింది.

రాయల్ సొసైటీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు యానిమల్స్, లండన్‌వారి కిడ్డర్ మినిస్టర్ శాఖ యూనిమల్ వెల్‌ఫేర్‌బోర్డ్ వారికి చిన్న మొబైల్ క్లినిక్ నొకదాన్ని బహూకరించింది. ఆ సంస్థ యిటీవల మద్రాసు జీవకారుణ్య సంఘానికి చిన్న ఆంబులెన్స్ వాన్ నొకదాన్ని బహూకరించింది.

* * *

తరచు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూవుండే హైదరాబాదులోని ఎకౌంటెంట్ జనరల్ కార్యాలయంలోని తెలుగు నాటక సమితి ఈనెల 9న తేదీన రవీంద్ర భారతిలో దీపావళి ఉత్సవాన్ని అతివైభవంగా జరుపుకొంది.

ఆనాటి ఉత్సవానికి అనేకమంది పుర ప్రముఖులతోపాటు సినిమాతారలు, దర్శకులు కూడ హాజరయ్యారు. ఆ సభకు సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ శ్రీ పి. ఆర్. కాలె అధ్యక్షత వహించగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఫైనాన్షియల్ ఎడ్వైజర్, చీఫ్ ఎకౌంట్స్ ఆఫీసర్ శ్రీ ఎమ్. వి. లక్ష్మణ్ ముఖ్య అతిధిగా విచ్చేశారు.

* * *

ఇటీవల ఢిల్లీ ఆంధ్రసంఘంవారు కేంద్రమంత్రి డా. కే. ఎల్. రావుగారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో ''జీవోత్పత్తి'' అన్న తెలుగు పుస్తకం డా. ఎస్. భగవంతంగారికి అంకితం ఇవ్వబడింది. ఈ పుస్తక రచయిత డాక్టర్ మహీధర నళినీ మోహన్ రావు ఇక్కడి నేషనల్ ఫిజికల్ లేబొరేటరీలో సైంటిస్టుగా పని చేస్తున్నారు. ''జీవోత్పత్తి'' అన్నది డా. నళినీ మోహన్‌రావుగారు రచించిన ఎనిమిదవ గ్రంథం.

ఈ గ్రంధాన్ని తమకు అంకితం ఇవ్వడంద్వారా చాల సంతోషంగా వుందన్నారు భారత రక్షణశాఖ సలహాదారు డా. భగవంతం.

ఈపుస్తకంగురించి విపులంగా మాట్లాడుతూ డా. ఎస్. శ్రీరామాచార్యులు 'పాపులర్ సైన్సు' రాసేటపుడు కొన్ని తప్పులు దొర్లడం సహజమని, అయితే ఈ ''జీవోత్పత్తి'' లో అటువంటి దోషమేదీ తమకు కనుపించలేదని అన్నారు.

''తెలుగు వారిలో వైజ్ఞానిక తృష్ణను పెంచేందుకు ఇట్టి పుస్తకాలు చాల అవసరం'' అన్నారు డాక్టరు రావు. ఆచార్య గంటి జోగి సోమయాజిగారు, రచయిత ప్రతిభావిశేషాలను ప్రశంసించి, ఆయన మున్ముందు ఇట్టి పుస్తకాలెన్నో రచించగలరన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

రచయిత వందన సమర్పణతో సభ ముగిసింది.

(జ. వి.)



శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేసిన అనంతపురం నాటక పోటీలలో 'మహానటుడు' నాటకంలో భానుమూర్తి పాత్రకి ఉత్తమ నటుడు బహుమతి పొందిన శ్రీ కె. శ్రీరాములు.

కుసుమమయము

కుసుమాంగి వదన కమలము
కుసుమము; నేత్రములు పద్మకుసుమములగుటన్,
కుసుమములో కుసుమం బా
కుసుమములో కుసుమ ద్వయము—కుసుమమయమయెన్.

(భోజ కాళిదాసుల దివ్యస్మృతితో)

—మతుకుమల్లి వెంకటసుబ్బారావు



ఒకవారం విపరీతం

సజీవ సమాధినుంచి విముక్తి

హరిద్వారానికి సమీపంలో ఖంఖాల్ అనేచోట వినరాని, వినలేని ఘోరం జరగబోయింది. పోలీసులు ఒక పసికందుకు ప్రాణదానం చేశారు. తన పసికందును సజీవంగా పాతిపెడితే ఆ తరువాత పుట్టే పిల్లలు బ్రతుకుతారని ఒకాయనకు ఎవరో ఒక యోగి చెప్పాడట. ఆయన సంతానం అంతవరకూ నిలవలేదట. అందుకోసం 20 రోజుల పసికందును సజీవ సమాధి చేయబోతుండగా పోలీసులు పట్టుకున్నారు. అదేదో, దేశంలో తమవంటి సంతానాన్ని వదిలిపెడితే, తరువాత పుట్టే పిల్లలు ఆరోగ్యవంతులు, అఖండ ప్రజ్ఞావంతులు అవుతారనే మహర్షి ఎవరైనా పురాతనకాలంలో వుండేవాడేమో ఇప్పుడు అలాటి వాడున్నాడంటే— అంతకన్నా ఘోరం ఏముంది??



దైవఫలం

గౌహతిలో ఒకాయన [illegible], దాని మీద 'అల్లా'అని ఉర్దూ అక్షరాల్లో కనిపిస్తుందట. ఈ ఫలాన్ని "దైవఫలం"గా గౌరవిస్తున్నారు.

కోలాస్పిస్ హైపోక్లోర అనే విచిత్రమైన పురుగు పళ్ళకు రంధ్రాలు పొడవడం ద్వారా అనేకరకాల వ్యాధులకు కారణం అవుతోందని జిల్లా వ్యవసాయ ఆఫీసరు శ్రీ కె. దత్తా అన్నారు. బహుశా ఆ పురుగుపొడిచిన రంధ్రాలు అరబ్బీ భాషలో 'అల్లా'అనే పదానికి సరిపోలి వుంటుందని అభిప్రాయం.

ప్రధాని అంత ప్రమాదం?

ఆస్ట్రేలియా ప్రధాని హెరాల్డ్ హోల్ట్ విక్టోరియావద్ద (డిసెంబరు 18న) సముద్రస్నానం చేస్తుండగా 15 అడుగుల ఎత్తున సొరగవచ్చి ఆయన్ని మటుమాయం చేసిందట. హెలికాప్టర్లతోనూ, జలగములమీదా వెతికినా ఆయన దేహం కూడా దొరకలేదు. బహుశా ఏ షార్క్ చేపైనా మింగేసి వుంటుందనుకుంటున్నారు. అసలా ప్రదేశం చాలా భయంకరమైనదనీ, అక్కడ ఎవరూ ఈదడం, స్నానం చెయ్యడం వంటివి చేయకూడదనీ అన్నారు. ఓ వారం క్రితం హోల్ట్ అక్కడ స్నానంచేస్తుండగా సంభవించిన ప్రమాదాన్ని జాలరివాళ్ళు తప్పించారట—పాపం..

* * *


ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (దినపత్రిక)లో పనిచేసే శేషాద్రి అనే ఆయనను ఆఫీసు గేటు ప్రాంగణంలో ఎవరో తీవ్రంగా గాయపరిచారట. 13 మంది పనివారిలో కొంతమంది చేరి, పనిలోకివెళ్ళేవారిని అడ్డగించారట. పోలీసులు వచ్చి వారి ఎవరుండుగున్న అరెస్టుచేసి, శ్రీ శేషాద్రిని ఆసుపత్రిలో చేర్చారట. ఆయనకు తలమీద, కుడికాలుమీదా, భుజాలమీదా బలమైన గాయాలు తగిలాయట. అసలీ చర్యకు కారణాలు తెలియలేదు.

రెండు ముక్కలు!

ఉత్తర హిందూదేశంవారు హిందీ వుండి తీరాలని, దక్షిణదేశం వారు హిందీ వుండకూడదనీ పట్టుదలలు ప్రతిఘటించి రాగాన పడ్డాయి. దేశం ఏనాడో చాలా ముక్కలై పోయింది. ప్రభుత్వం చేయవలసిన



పనులు చాలా వుంటే యీభాషా సమస్యను నెత్తిన పెట్టుకు కూర్చుంది— ఇప్పుడు దేశం రెండు వ్రక్కలై పోయేలా వుంది— అదీసంగతి.



విగ్రహ నష్టం

చంద్రావతి ఆనే గ్రామంలో శ్వేతాంబర్‌జైన్ గుడిలోని రాతి విగ్రహాన్ని ఎవరో అపహరించారుట. ఈ విగ్రహం ఖరీదు 50వేల రూపాయలని అంచనా. ఈ నెల 16 న అపహరణ జరిగింది.

రాబడి - ఖర్చు

హిందూదేశంలో తయారైన సినిమాలలో కొన్ని 87 విదేశాలలో ప్రదర్శించడం వల్ల 1.36 కోట్ల విదేశీద్రవ్యం వచ్చిందట. 35 దేశాలనుంచి వచ్చిన విదేశీ సినిమాలు మనదేశంలో 71 లక్షలు సంపాదించాయట. ఈ లెక్కలు 66—67 సంవత్సరకాలం లోనివి.

పాడిన పాటల ఆదాయమా?

1962—66 సంవత్సరకాలంలో ఆదాయపు పన్ను క్రింద ప్రఖ్యాత నేపథ్యగాయని లతామంగేష్కర్ 3,35,771 రూపాయలు కట్టిందట. మహమ్మద్‌రఫీ 2,21,515 రూపాయలుకట్టారట. ఇదంతా ప్రభుత్వానికి రాబడన్నమాట. ఏమవుతుందో.

పులితో పరారి

శాన్‌ఫ్రాన్సిస్కోలో వో జంతుప్రదర్శన శాలలో వున్న జిమ్మా అనే పెద్దపులిని ఎవరో ఎత్తుకుపోయారట. పెద్దపులిని ఎత్తుకుని ఎలాపోతారు? బహుశా అపహరించి వుంటారు. జిమ్మా చాలామంచి పెద్దపులిఅనీ, దానిని తిరిగియిచ్చేస్తే తనకానందమనీ



ఆ జంతుప్రదర్శనశాల డైరెక్టరు రోనాల్డ్ రాధర్ అన్నారు.

రావల్‌పిండి (పాకిస్తాన్) కి 40మైళ్ళదూరంలో రెండు ప్రయాణికుల బస్సులు ఢీకొని, నాలభై మంది చనిపోయారట.

ఇంగ్లీషు

జయపూర్‌లో ఇంగ్లీషు వ్యతిరేక చర్యలు హెచ్చుమీరాయి. వో షాపు యజమాని తన షాపు ముందున్న బోర్డుమీద గుడ్డవేసి, "కొత్తహిందీ బోర్డుకు ఆర్డరిచ్చాను. జై హిందీ" అని రాసి పెట్టాడట. స్కూటర్ల, కార్ల నంబరు ప్లేట్ల నివాడో హిందీలోకి మార్చేశారు.

హిందీ

మద్రాసులో హిందీ వ్యతిరేక చర్యలు మిన్నుముట్టాయి. డిశంబరు 19న మద్రాసులో రెండువేల మంది హిందీ వ్యతిరేక నినాదాలు చేస్తూ వూరేగింపు చేశారు. 12 అడుగుల "హిందీభూతాన్ని" గడ్డితో చేసి, కసితీర తగులపెట్టి, హిందీ బోర్డులకు తారు పూసి నానా అల్లరీ చేశారు. ఆసేతుహిమాచల ప్రాంతం తమిళాన్ని అధికారభాష చేయాలని, హిందీ వద్దని నినాదాలు చేశారు. ఈ విషయం ప్రభుత్వం సమ్మతించకపోతే 25 నుంచి మళ్ళీహిందీ వ్యతిరేక వుద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు.

—ఫాలాక్షుడు ●

అయిల్ ఆఫ్ మాన్ నుంచి కాట్మాండూ

'భారతదేశపు రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అంటే ఆ దేశ ప్రజలకు ఎంతో అభిమానం ఉంది, ఆయన ఆ దేశపు తత్వవేత్తలలో అగ్రగణ్యుడు కూడా. 1956 లో ఆయన నేపాల్‌కి వెళ్ళాడు. వెళ్ళినప్పుడు రాజాతిథి గృహానికి వెళ్ళేముందు, విమానం దిగగానే 130 సంవత్సరాల వయస్సుకల శివపురిబాబా ఆశ్రమానికి వెళ్ళాడు. ఆయనవద్ద సెలవు తీసుకునేముందు తన శిరస్సుని ఆయన పాదాలమీద ఉంచాడు.'

శివపురిబాబా జీవిత చరిత్రకారుడు జె. జి. బెన్నెట్.

అది 1925. ఆ రోజుల్లో నేపాళ దేశానికి వెళ్ళిన భారతీయులు—ఇది కూడా శివరాత్రికే — ఒకవారంకన్నా ఉండటానికి వీలులేదు. అటువంటి శాసనం ఒకటి ఉండేది. రాజధాని కాట్మాండూ తీర్థ ప్రజలతో బిలబిలలాడిపోతోంది. ఒక శకటంలో వెడుతున్న ఇంగ్లీషు వ్యక్తి తల బయటికిపెట్టి ఒక సాధువుతో అన్నాడు – 'గోవిందుడు కదూ!' అతని పేరు విల్కిన్సన్. బడిపిల్లవాడుగా ఉన్నప్పుడు, అయిల్ ఆఫ్ మాన్‌లో గోవిందుడిని కలిశాడు. గోవిందుడికి అప్పటికి నూరుసంవత్సరాల వయసు. అయినా మనిషి కీవిని కోల్పోలేదు. జుట్టు తెల్లబడలేదు. కళ్ళలో తేజస్సు తగ్గలేదు. ఇరవయి సంవత్సరాలక్రితం ఎలా ఉన్నాడో ఇప్పుడూ అలాగే ఉన్నాడు!

శ్రీ విల్కిన్సన్ నేపాల్‌లో బ్రిటిష్ రెసిడెంటుగా ఉద్యోగం చేస్తున్నాడు. రాజుగారికి మంచి స్నేహితుడు. తన పలుకుబడిని ఉపయోగించి తన మిత్రుడయిన గోవిందుడికి మంచి ఆదరణ లభించే ఏర్పాట్లు చేయించాడు. గోవిందుడు కాట్మాండూదగ్గరే ఉన్న శివపురి శిఖరంవద్ద తన నివాసం ఏర్పరుచుకున్నాడు. అందువల్ల అతనికి 'శివపురి బాబా' అనే పేరు వచ్చింది. విల్కిన్సన్ ప్రతి ఆదివారం వెళ్ళి అతన్ని దర్శించేవాడు. ఇది 14 సంవత్సరాలు నిర్విఘ్నంగా జరిగింది. 1939 లో విల్కిన్సన్ ఉద్యోగం నుంచి రిటయిరయి ఇంగ్లండుకి తిరిగివెళ్ళిపోయాడు. శివపురిబాబా విల్కిన్సన్ ప్రజ్ఞాచైతన్యం కలవాడని పొగడుతూ ఉండేవాడు.


1826 లో కేరళలో ఒక నంబూద్రి బ్రాహ్మణ కుటుంబంలో కవల పిల్లలు పుట్టారు. వీరిలో ఒకరు మగ, రెండవ బిడ్డ ఆడ!

ఈ పిల్లల తాత అచ్యుతన్ గొప్ప జ్యోతిష శాస్త్రపండితుడుగా పేరుపొందాడు. మనుమడు పుట్టగానే, అతను పెద్దసన్యాసి అవుతాడని జోస్యం చెప్పాడు; అతనితో తమ వంశవృక్షం అంతమవుతుందనికూడా చెప్పాడు. పిల్లవాడికి 'గోవిందన్' అని పేరుపెట్టారు. అతను గొప్ప మేధావి. పన్నెండవ ఏటికే నాలుగువేదాలు, ఉపవేదాలు రెండూ బాగా నేర్చుకున్నాడు. తాతగారే అతని గురువు. 1840 కల్లా అతని విద్యాభ్యాసం పూర్తి అయింది. అచ్యుతన్ వానప్రస్థాశ్రమం స్వీకరించాడు. మరొక నాలుగు సంవత్సరాల తర్వాత అతని మనుమడు గోవిందన్ కూడా తాతని అనుసరించాడు. సన్యాసాశ్రమ స్వీకరణకి సిద్ధం కాజొచ్చాడు.

అచ్యుతుడి అవసానకాలం సమీపించింది. గోవిందుడిని పిలిచి, కొన్ని రత్నాలు ఇవ్వగలనని, 'వాటివల్ల వచ్చే ధనంతో ప్రపంచం అంతా తిరగవలసినదని చెప్పాడు. ఇది ఆది శంకరుల ఆజ్ఞానుసారం అన్నాడు.

తాత మరణానంతరం గోవిందుడు దక్షిణ

(64 వ పేజీ చూడండి)



'మానవుడే సృష్టికర్త అయితే...'   (–ఫోటో: ఎ. వి. వి. నరసింగరావు, నెల్లూరు)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వై. కె, విజయవాడ

గోరింటాకుతో తలనూనె చేయువిధము చెప్తారా?

కొందరు నూనెలో గోరింటాకువేసి కాచి చేస్తారు. అలా కాకుండా ఇది సులభపద్ధతి గోరింటాకు బాగా నన్నగా దంచి కొబ్బరి నూనెలోవేసి రెండు రోజులు ఊరనివ్వాలి. తరువాత ఆ నూనె బాగా ఐదారెండలు నూడనివ్వాలి. అప్పుడా నూనె వడకట్టిగాని, తేర్చిగాని వాడుకోవచ్చు. దీనికి నూనె కాగితే వచ్చే వాసన ఉండక బావుంటుంది

ఎ. పి. జాలిపూడి

మామూలుగా వేసే కార్టూనులు డ్రాయింగు పేపరుమీద వేయాలా?

అవును.

ఎంత సైజు ఉండాలి?

సాధారణంగా కార్డుసైజు, దానికి రెట్టింపు సైజు ఉంటె చాలు.

ఇండియన్ ఇంకుతో వేయాలా?

అవును.

హోవిగా వ్రాసియివ్వాలా?

తప్పకుండ. లేకుంటే ఒకే కార్టూను నాలు గైదు పత్రికలలో చూడవలసిరాదా?

ఎల్. ఎమ్. ఆర్, అమ్మనబ్రోలు

సుఖదుఃఖాలకు కారణం ఏమిటంటారు?

మానవజన్మ.

జి. ఆర్, రాయకుదురు

చాలామంది గొప్పవాళ్ళం అని చెప్పుకుంటారు. వాళ్ళకి తగిన బుద్ధి చెప్పాలని ఉంది.

ఎందుకు? గొప్పవాళ్ళమని చెప్పుకొన్నందుకా?

ఎస్. పి, ఖమ్మం

గవర్నమెంటు జీతాలు పెంచారు. వ్యాపారస్తులు ధరలు పెంచారు. ఉద్యోగస్తునికీ అదే ధర. పేదవానికీ అదే ధర ఎలాగ?

లేకుంటే బీదవానికి ఉచితంగా ఇస్తే డబ్బిచ్చి కొనుక్కునే వాళ్ళు ఊరుకుంటారా?

వి. కె, శ్రీశైల ఆత్మకూరు

కొడుకుయందు తండ్రికి ప్రేమ కూతురియందు తల్లికి ప్రేమ. ఇద్దరూ వారి సంతానమే కదా ఇలా పక్షపాతం ఎందుకు?

కొడుకు తనంతవాడై అండగా నిలుస్తాడని తండ్రి కోరిక. కూతురెలాగా పరాయి ఇంటికి వెళ్ళవలసినదే అని తల్లి నమ్మిక పక్షపాతం కాదు.

కె. ఎస్, పాకాల

మానవులలో జీవిత తారతమ్యాలు సమానము చేయునదేది?

మృత్యువు.

ఎ. పి. ఆర్, నెల్లూరు

పత్రికలలో ప్రశ్నలకు జవాబు లిచ్చేవాళ్ళు తమ కన్నీ తెలిసినట్లు మేం ఔనన్నది కాదంటూ, కాదన్నది ఔనంటారు. ఏమంటారు? ఔనంటారా? కాదంటారా?

అలాగా! అంటాను.

కె. ఆర్, హైదరాబాదు

మనం అనుకున్న పని ఎందుకు చెయ్యలేము?

సంకల్ప బలం లేక.

పి. ఎస్, హైదరాబాదు

ఎలాగూ స్వల్పకాలంలో చనిపోయే జీవికి జీవం ఎందుకు?

బాగుంది! జీవం లేకుండా చచ్చిపోవడం ఎలాగ?

టి. సి. ఎస్, కర్నూలు

కులం ఉంటేనేగాని గుణం అబ్బదంటాను మీరేమంటారు?

కులం అంటే ఏమిటి? అని అడుగుతాను

బి. కె ఆర్, హైదరాబాదు

నాకు విసుగు కోపం ఎక్కువ. దానివల్ల ఎదుటి మనసులు బాధపడుతూ ఉంటాయి. తగ్గడానికేంచేయాలి?

ఎదుటివారి మాట పూర్తిగా వినే అలవాటు చేసుకొంటే— ఇవి వాటంతట అవే తగ్గిపోతాయి

ఎ. వి. ఎస్. జి, అనకాపల్లి

జీవితంలో ఏదైనా ఒకపని సాధించాలంటే ఏమిటిచేయాలి?

కృషి

ఎమ్. ఎమ్. ఎల్, ఆదిలాబాదు

అక్కయ్యా, జీవితంలో ప్రతి మానవుడూ ఆశించే దేమిటి?

ప్రియోన్నతి

ఎ. ఎస్, తెనాలి

మావారిని మెప్పించాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా విఫలమౌతున్నాయి. ఏం చేయమంటారు?

ప్రయత్నపూర్వకంగా చేయుటలేదే— మెప్పు.

కె. ఎస్. ఆర్, అలహాబాదు

దగ్గర బంధువులలో బాగా తెలిసినవారిని వివాహం చేసుకుంటే అంతకు ముందున్న గౌరవం, విలువ, పలుకుబడి క్రమంగా క్షీణించి పోవడమే కాకుండా ఎదుటివారిముందు చులకనగా చూడబడతాం. ఏమంటారు?

అక్షరాలా నిజం అంటాను.

బి. ఆర్. కె, హైదరాబాదు

మంచితనానికి మరో పేరు?

సంస్కారం

చదువుకున్న వారిలో సంస్కారం ఎక్కువకావడంపోయి మృగ్యం అవుతోంది. ఎందుకో చెప్పగలరా?

అందరిలోనూ కాదు

ఎస్. ఆర్. ఎస్, హీరాకుడ్ ప్రాజెక్టు (ఒరిస్సా)

బజారు ధరలు తగ్గనప్పుడు రెండు పండలు తెచ్చుకుంటేమాత్రం ఏం సరిపోతుంది? జీవితం అంటేనే విరక్తి పుడుతోంది.

పిండికొద్దీ రొట్టె అన్నారు. ఎలాగో సద్దుకుని తృప్తిగ బ్రతికేమార్గం ఆలోచించాలిగాని విరక్తి చెందితే ఏం ప్రయోజనం?

జె. కర్నూలు

చిన్నమాటకే ఛర్రున కోపం వస్తుంది. ఈ బలహీనతతో నలుగురిలో బ్రతకలేనేమో!

బలహీనత అని తెలుసుకున్నాక కూడా నెమ్మదిగా దాన్ని అణగద్రొక్కలేక పోవడం క్రమశిక్షణ లేకపోవడమే.

టి. పి. బి, కావలి

క్షణక్షణానికి మారుతున్నకాలం అంటే నాకు కోపం

మారేదే కాలం అయినప్పుడు కోపం తెచ్చుకుని ప్రయోజనం శూన్యం

టి. వి. ఆర్, గూడెం

ఎటువంటివాడు పెద్దమనిషి?

హాస్పింపక, తానొవ్వక తప్పించుకు తిరుగువాడే పెద్దమనిషి. ●

రీటా ఫరియా

నా అనుభవాలు-4

ఏ అమెరికనని కలవటంతో ఆస్ఫార్క్‌ని వదిలేశాను?

ఒకడిని పెళ్లి చేసుకుంటానని చెబుతూ, మరొకడితో తిరుగుతూ ఇద్దరినీ వదిలించుకున్నాననే వార్తలు, నన్నుగురించి వచ్చాయి. ఇద్దరినీ వదిలి మూడో ప్రియుడిని వెతుక్కున్నానని ఆరోపణ.

అసలు జరిగింది దికాదు.

ఈ రకం కథలు బయలుదేరటానికి కారణం వెతకాలంటే బొంబాయిలో నా విద్యార్థి దశని పరిశీలించాలి. అప్పటికాలంలో 'మిస్ వరల్డ్' అవుతాననుకోలేదు నేను.

ఆ కాలంలో నాకు కాలేజిలో స్నేహితుడు ఒకతను ఉండేవాడు. రెండేళ్ల పరిచయం వివాహోద్దేశానికి దారితీసింది.

అది ప్రేమ అనుకున్నాను. కాదని ఇప్పుడు తెలుసు ఇది వేరేసంగతి. వచ్చిన చిక్కేమిటంటే, అతను హైందవుడు, నేను రోమన్ కాథలిక్‌ని. మా దేశంలో ఇది పెద్దచిక్కే! మా అమ్మ ఈ పెళ్లి జరగటానికి వీలు లేదంది.

ఇంతలో ఆ బ్బాయి ఆఫ్రికాకి వెళ్లిపోయాడు. నాకు కోపం వచ్చింది. నాలో నిరాశ, నిస్పృహ పెరిగాయి. తర్వాతి వ్యక్తి అడగటమే ఆలస్యం పెళ్లికి ఒప్పుకున్నాను. ఎ నుంచో నన్ను వివాహం చేసుకుంటాననే వాడు కూడా.

డబ్బున్నవాడు, అందగాడు, వయుకి వచ్చిన వారిలో ఒకడు — అతనంటే నాకు ఇష్టం లేకపోలేదు. 'సరే' నన్నాను. 'అసలు ప్రేమ' తర్వాత రాకపోతుందా, అనుకున్నాను.

ఇంకో కారణంకూడా ఉంది. అది విధి

నేనెందుకు ఒక ధనికుడి యింట్లో దిగాను?

ఇతని పేరు అస్ఫార్క్ లోబో. టీ ఎస్టేటు వాడు, ధనికుడు. నేను లండన్ వెళ్లే ముందు నా కాబోయే భర్త అని చెప్పాను.

ఆసీ మా కుటుంబానికంతా స్నేహితుడు. ఎప్పటినుంచో తెలిసినవాడు. ఎప్పటి లిఖితం అనుకున్నాను.

అంటే ఏమిటో చెప్తాను. ఎందరో భారతీయులలాగే నాకు జ్యోతిషంమీద నమ్మకం ఉంది.

ఆసీ నన్ను పెళ్లిచేసుకోమని అడగటానికి ఆరునెలల ముందు నేనొక జ్యోతిష్కుడిని కలిశాను. అతను చెప్పిన జోస్యాలు చాలా నిజమయ్యాయి!

ప్రపంచమంతా తిరుగుతావు, అన్నాడు: ఇది నిజమయింది.

మంచి కీర్తి వస్తుందన్నాడు: రానే వచ్చింది.

నీ ఇరవయి నాలుగవ జన్మదినం ముందు ఏదో ఒక వృత్తిద్వారా జీవనోపాధి కలిగించుకున్న అతనికి ఎంగేజ్ అవుతానన్నాడు: ఆసీ ఒక ఇంజనీరు, కాని నా డేవిడ్ ఒక లాయరు.

ఇంగ్లండ్‌కి వచ్చేదాకా డేవిడ్ ఎవరో నాకు తెలీదు అందుకనే నీ కాబోయే భర్త ఎవరంటే ఆసీ పేరు చెప్పేశాను.

దీనితో పుకార్లు లేచాయి.

ఎలాగంటే, లండన్‌లో మా కుటుంబానికి బాగా తెలిసిన ఒక ధనిక భారతీయుడి ఇంట్లో ఉన్నాను కొంతకాలం. నాకు లండనులో ఎవరూ తెలీదు. ఇలా మిత్రుల ఇంట్లో ఉంటే మంచిదనుకున్నాను. ఆ ఇంటి యజమాని నాకు లండన్ చూపించాడు. ఇందులో వింత ఏమీ లేదు.

కాని, జనంమాత్రం రెండూ, రెండూ కలిస్తే — అయిదు అన్నారు! ఈ స్నేహి



స్నేహితురాళ్లతో సరదాగా కబుర్లు చెపుతున్న రీటాఫరియా

కుడికి నాకూ సంబంధం అంటగట్టారు. యోగ్యుడయిన 'వరుడు' (ఆస్తి)ని వదులు కుని ఈ డబ్బున్నవాడిని వట్టుకొనన్నారు.

ఎంత పొరపడ్డారు! నేనున్న ఇంట్లో నా శ్రేయోభిలాషి కుటుంబం అంతా ఉంది. అతనూ నేను వంటరిగా ఎక్కడికీ వెళ్ళలేదు. అతని కుటుంబంలో మూడవవ్యక్తి ఎవరో ఒకరు ఎప్పుడూ మావెంట ఉంటూనే ఉండే వారు—ఒకసారి తప్ప.

ఆ సారి మేమిద్దరం అతని రోల్స్ రాయస్‌లో లండన్‌లో ఏదో వినోద ప్రదర్శనకి వెళ్ళాము. ఆ సందర్భంలో అతనికారుని ఆగకూడదన్న చోట ఆపాము. పోలీసువారు దానిని తీసుకుపోయారు. ఇది చాలా చిన్న సంఘటన. కాని మిస్ వరల్డ్ ఆ కారులో వెళ్ళింది. దానికోసం మళ్ళీ స్టేషనుకి వెళ్ళింది ఇక వదంతులకి తక్కువేమిటి?

కొందరు పురుషులతో షికార్లకి వెళ్ళా నంటారు. అవును, వెళ్ళాను! సరదాగా షికారుకి వెళ్ళని అమ్మాయి ఎవరు?

కాని, నేను షికారువెళ్ళిన ఏ ఒక్క పురుషుడితోనూ నా జీవితం ముడిపెడదా మనుకోలేదు నేను—ఒక్క డేవిడ్‌తో తప్ప! ఇక అతను నన్నెప్పుడూ షికారుకి రమ్మని అడగలేదు!!

నేను వియత్నామ్‌కి వెళ్ళాను. అక్కడి అమెరికన్ సోల్జర్ల వినోదార్థమయి ఇచ్చిన ప్రదర్శనలలో పాల్గొన్నాను. ఆ టూర్ తర్వాత లాస్ ఏంజిలిస్‌లో ఓ రెండురోజులు గడిపాను.

ఒకరోజు ఒక పార్టీ ఏర్పడింది. ఆ పార్టీలో పాల్గొన్నవారు ముగ్గురూ నాలుగవమనిషి ఉంటే బాగుంటుందనుకున్నారు. నన్ను పిలిచారు. సరే నన్నాను. ఇద్దరమ్మాయిలూ, ఇద్దరబ్బాయిలూ. రెండవ అబ్బాయి ఎవరో నాకు ముందు తెలీదు. పేరుమాత్రం చెప్పారు.

అతనే డేవిడ్ గార్డన్. యువ వ్యాపారి. అతని కోసం హోటల్ ఫోయర్‌లో చీరకట్టుకుని కాచుకుని కూర్చోమన్నారు. 3 గంటలకి వస్తాడన్నారు.

చీర కట్టుకుని 3 గంటలకి హోటల్ ఫోయర్‌లోకి వచ్చాను. నలువయివులూ పరిచయించాము. అక్కడ ఉన్నవారిలో అరడుగుల అందగాడొకడు కనిపించాడు.

'అతనే డేవిడ్ గార్డన్ అయితే ఎంత బాగుండును!' అనుకున్నాను.

అతను నన్ను చూసి లేచివచ్చి తనని పరిచయం చేసుకోవటంతో నా ఆశ్చర్యానికి నేనే నమ్మలేకపోయాను!

ఇద్దరం అతని స్నేహితుడి ఇంటికి వెళ్ళాము. అది మాలిబూ బీచ్ దగ్గర ఉంది. తర్వాత కారు షికారుకి వెళ్ళాము.

అయితే—నలుగురిలో తక్కిన ఇద్దరూ రాలేదు! మేము వంటరిగా మిగిలిపోయాము!

డేవిడ్‌ని చూడగానే అనుకున్నాను, ఇతనిని పెళ్ళిచేసుకుంటానని రాసి ఉందని.

నెలరోజుల తర్వాత నేను లండన్‌లో ఉన్నప్పుడు డేవిడ్ విమానంలో ఎగిరివచ్చి నా పక్కన వాలాడు. పెళ్ళి చేసుకోమని అడిగాడు. 1000 పవున్ల (సుమారు 18000 రూపాయల) ఉంగరం నా వేలికి తొడిగాడు. అది ఒక్క పెన్నీ విలువ చేసినా నేను లెక్క చేసేదాన్నికాను! అది ఒక అమూల్యమయిన కానుక!

నా ప్రైవేట్ ఆత్మబంధువు!

డేవిడ్ తిరిగి అమెరికాకి వెళ్ళిపోయాడు. ఒకనెలరోజుల తర్వాత నేను లాస్ ఏంజిలిస్‌కి వెళ్ళి అతనితో కొంతకాలం గడపటానికి నిశ్చయించుకున్నాను.

ఈ 'సెలవు' అయిన తర్వాత మరో సెలవు తీసుకుందామా, అనుకున్నాము—ఈసారి దక్షిణ అమెరికాలో.

మియామీలో ఎకువడోర్ వెళ్ళే విమానం ఎక్కాము. విమానం కదలటం ప్రారంభించింది. క్రమంగా మంచివేగాన్ని అందుకుంది. హటాత్తుగా రెక్కలో ఒక ఇంధనపు పాత్ర ఒకటి పగిలింది! పక్కనే వేడి ఇంజను!

ఇది పెద్ద ప్రమాదం. పయిలట్ పిల్లాగో ఇంజన్లని ఆపాడు. విమానాన్ని ఆపాడు.

బయట ఫయర్ ఇంజన్లు మా వయిపు ఉరుకుతుంటూ వచ్చాయి. అందరం ఎలాగో బయటపడ్డాము.

ఇదే వేల విడిచిన తర్వాత జరిగితే విమానం కాలిపోయి మేమంతా భస్మమయిపోయేవారమే. అందువల్లనే నా ప్రయాణం ఆలస్యం అయింది. మరెందుకూ కాదు.

నాకు 'ప్రైవేట్ ఆత్మబంధువు' ఎవరో ఉన్నారనే పుకారు ఒకటి బయలుదేరింది.

అటువంటి వాడెవడూ లేడు. అసలు ఈ వదంతి ఎలా పుట్టిందో అని ఆలోచిస్తే నాకు ఇలా అనిపిస్తుంది—నేను డేవిడ్‌ని కలుసుకొనటానికి ప్రెజిల్ వెడుతున్నానని సరిగ్గా అర్థం చేసుకోవక ఏవేవో పుకార్లు పుట్టించి ఉంటారు.

నే నెప్పుడు విదేశాలకి వెళ్ళినా ఇంతే! వియత్నామ్ సంగతే తీసుకోండి!

దానిని గురించి రాస్తాను.

నా జీవితంలో జరిగిన ఒక విచిత్ర సంఘటన నన్ను ఇంచుమించు ప్రపంచ సుందరి కాకుండా ఎలా చేయబోయిందో కూడా రాస్తాను.

అసలు ఈ విజయంవల్ల నాకు ఎంత డబ్బు—లక్కం—గిట్టిందో చెప్తాను.

(ఇంకా వుంది)



[illegible] మిస్ [illegible] ప్రశ్నలు, జవాబులు [illegible]
[illegible]

మధ్య పిల్ల



ఇప్పుడు స్కూలు పిల్లలు ఆ ఆట ఆడుతున్నారో లేదో తెలియదుగాని నేను హైస్కూల్లో చదివే రోజులలో బంతాట లోనే 'కోతాట' అంటూ ఒకటి ఆడే వాళ్ళం. ముగ్గురు ఆడతారాఆట. ఇద్దరు ఎదురు బొదురుగా కొంచెం దూరంగా నిల బడతారు. వారి మధ్య ఒకరు నిలబడతారు. అంతా ఒకే వరసలో నిలబడి ఆడతారు. చివరల నున్న ఇద్దరూ బంతి విసురుతారు. ఆ విసరడంలో దాన్ని మధ్యన నిలబడిన పిల్ల ఎగిరి అందుకుందుకో కనీసం తాక డానికో ప్రయత్నించాలి. కొసల నున్నవాళ్ళు అతి జాగ్రత్తగా ఆడితే మధ్య వ్యక్తికి ఎప్పటికీ ఆడే ఛాన్సు రాదు. ఎందుకంటే అలా బంతి పట్టుకుంటే ఆ విసిరినవాళ్ళు 'కోతి' అవుతారన్నమాట. ఆట చాలా సర దాగా ఉంటుంది. ఎంతసేపూ ఒకరే 'కోతి'గా ఉండేలా ఆడకపోతే ఎప్పుడూ 'కోతి'గానే ఉంచేస్తే మధ్య మనిషికి ఆటలో సరదా పోయి ఉడుకుమోత్తనం, కోపం కూడా వస్తాయి. ఆటమానేసి మూతి ముడుచుకుని వెళ్ళిపోవడం కూడా జరగ వచ్చు!

ముగ్గురు పిల్లలలో మధ్యపిల్లపాట్లు —ఎప్పుడూ కోతిగానే ఉండిపోయే వాళ్ల పాట్లే! మధ్య పిల్లకి కాలం సాఫీగా వడవదు.

ఒక్కరే సంతానం అయితే అతి గారం చేసి అతిమొద్దుగా తయారు చేయడమో లేదు అతి మొరటుగా తయారు చేయడమో అవుతుంది ఇద్దరు, నలుగురు ఐదుగురు— ఇలా పెద్ద కుటుంబాలైతే పిల్లలు సర్దుకు పోయి పోయిగానే కాలక్షేపం చేస్తారు. వచ్చిన చిక్కల్లా ముగ్గురయితేనే అన్ని చిక్కులూ.

మొదటిపిల్ల— మొదటిది కాబట్టి అన్నీ హాయిగా అనుభవిస్తుంది. ముద్దుముచ్చట్లు చక్కగా తీరుతాయి. కోరిన బట్టలు, ఆట వస్తువులు అన్నీ కొత్తవి వస్తాయి. ఇటు చివరిపిల్లయినా ఇబ్బంది లేదు. మొదటి పిల్లవి చివరిదాని దాకా రావు కనక కొత్తవి కొనడం జరుగుతుంది. ఇక మధ్యపిల్లకా— అక్కకి పొట్టి అయిపోయిన చొక్కాలు, ఆడి పారేసిన ఆటసామానులు— అన్నీ సంక్ర మిస్తాయి! అనాలోచితంగానే సాధారణంగా మధ్యపిల్లని చిన్న చూపు చూడ్డం జరుగు తుంది. కడసారి పాపతో సతమతమయే తల్లి మన్నితమైన మధ్యదాని మానసికాం దోళనని, అవసరాలని అంతగా పట్టించు కోదు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసేవని కాదు. కాని సర్వసాధారణంగా ఇలాగే జరిగి పోతూ ఉంటుంది...తెలిసీ తెలియని అనేక విషయాలు పేరుకొని మధ్యదాన్ని మొండిగా, చెప్పినమాట వినని పిల్లగా తయారు చేయువచ్చు. ఆ పిల్ల విపరీతంగా అల్లరి గోల చేయువచ్చు. ఇదంతా తల్లిదండ్రుల దృష్టిని తన వైపు తిప్పుకోవాలనేగాని వేరు కాదు. ఇదే కారణంగా అక్కతోనూ, తమ్ముడి తోనూ కూడా సఖ్యంగా ఉండకపోవడం కూడా జరుగుతూ ఉంటుంది. క్రమంగా పెరిగి తల్లి మధ్య దాన్ని దిక్కరించటం కూడా జరుగుతుంది.

తల్లి కొంచెం శ్రద్ధగా మధ్యపిల్లమీద ఆదరణ చూపటం అలవాటు చేసుకోవాలి. ఆ పసిదానికి తన పిల్లలలో ప్రాముఖ్యం యివ్వడం జ్ఞాపకం పెట్టుకోవాలి. ఎప్పుడూ పెద్దదాని బొమ్మలతో ఆడుకోమనో, పెద్ద దానికి చిన్నవైపోయిన చొక్కాలు తొడు క్కోమనో కనరక—చిన్నచిన్న బహుమతులు కొంటూ, సరదాలు ప్రత్యేకంగా తీరుస్తూ ఉంటే ఆటలో ఎప్పుడూ తనే 'కోతి' అన్న భావన పోయి సరదాగా ఉంటుంది రెండో పిల్ల.

—కె. రాజ్యలక్ష్మి

డాక్టర్ కబుర్లు

కాఫీ తాగితే నిద్ర పోతుందా?

వయసు పెరుగుతుంటే కాఫీ తాగితే నిద్ర పోవడం కష్టం అనుకుంటారు, అంటారు చాలామంది.



నిజానికి వయసు పెరుగుతుంటే, రాత్రి పూట అంత అలసటగా ఉండకపోతే, ఒకటి— రెండు కప్పుల కాఫీ తాగితే నిద్ర పట్టక పోగా ఇంకా బాగా నిద్రపడుతుంది. ఇది మీకై స్వానుభవంతోనైనా తెలుసుకోవచ్చు!

అంటే, అదేపనిగా కాఫీ తాగితే, (రాత్రి భోజనంతోబాటు పూర్తిగా తింటే) నిద్ర పట్టదు. జీర్ణకోశానికి పని ఎక్కువ ఎక్కువ అయితే మెలకువ తప్పదు.

టీ, కాఫీలు రెండింటిలోనూ కెఫీన్ ఉంటుంది. అమెరికాలో టీ వల్ల మెల కువ అధికం అవుతుందని విననుం. 'కోలా' పానీయాలలోనూ కెఫీన్ ఉంటుంది. నాలుగు కోలా పానీయం గ్లాసులు ఒక కప్పు కాఫీతో సమానం. వీటిని తాగే వారూ నిద్ర చెడిపోతోందనరు!

కొందరికి కాఫీ తాగితే మెలకువ ఎక్కువ అవుతుంది. అందరికీ ఎక్కువ అవుతుందనుకోవటం పొరపాటు! తాగి చూడండి, తర్వాత నిర్ణయించుకోండి.

డా. ఎస్. కార్ల్‌సన్
(కాలిఫోర్నియా)

తూర్పు - పడమర - అత్తగారు

అమెరికన్ అమ్మాయి 'విముక్తి' చెందింది. ఆమెని కొన్నివేలఏళ్ళ సంప్రదాయాలు దిగబడిపోయివున్న ఒక అత్తగారితో బాటు కాపురం చెయ్యమంటారు. గొడవరాక ఏమి చేస్తుంది? ఇండియాలో ఎన్నో తూర్పు–పడమర' వివాహాలు చెడిపోవటానికి ఇదే కారణం.

ప్యాట్రీషియా అనే అమ్మాయి వుంది. అమెరికాలో ఒక కాలేజీలో చదువుకుంటోంది. స్వతంత్రస్వభావం కలది. జగ్‌జీవన్‌రాం అనే భారతీయుడితో పరిచయం ఏర్పడుతుంది. అతను అందగాడు. జగ్గా ప్రేమించుకుంటారు. పెళ్ళి చేసుకుందా మనుకుంటారు. ప్యాట్రీషియా వయస్సు పద్దెని. స్నేహితులు ఇటువంటి వివాహాలలో ఎన్నో ప్రమాదాలు ఉన్నాయి అంటారు. ఆమె పెడచెవిని పెడుతుంది. జగ్ (జీవన్‌రాం) కుటుంబంవారూ అంతే, అతని ధోరణీ అంతే. వారి వలపు అటువంటిది, పెళ్ళి అయిపోయింది.

ఇద్దరూ గంగానది వడ్డున కుటీరం ఒకటి వేసుకున్నా పోయేది కాని, జగ్ తలిదండ్రులతో బాటు కలిసి వుంటారు. ఆ ఇంట్లో ఒకరి అధికారమే చెల్లుతుంది. అది జగ్ తల్లి అధికారం. ఇండియాలో అత్తగార్లు, నియంతలకన్నా గొప్పవాగని అందరికి తెలుసు.

హిందీ

ప్యాట్‌కి ఇదంతా తెలుసు. అత్తగారి అనుగ్రహం పొందాలని ప్రయత్నిస్తుంది. పొగ తాగటం మానేస్తుంది. చీర కడుతుంది. హిందీ నేర్చుకుంటుంది. జగ్‌కి ఒక ముద్దు కొడుకుని ప్రసాదిస్తుంది. మొదటి సంతానం మగసంతానం. ఇంకేమి కావాలి? కాని, అత్తగారి పాలకం వేరు...

ఒకరోజు ప్యాట్ మొగుడితో అంటుంది–జగ్ మనం మనయింట్లో వేరుగా ఎందుకుండకూడదూ? మన ముగ్గురం హాయిగా ఉండచ్చు. ఇప్పుడు మీ తలిదండ్రులతో ఆయిదుగురమ్, అని.


జగ్ విసుక్కుంటాడు—మా అమ్మనేమి చేస్తామూ? మనని అవుని తరిమినట్లు వీధుల్లోకి తరిమేస్తామా? మా వాళ్ళు ముసల్వాళ్ళు కుక్కల్లా బతుకుతారా? ఇండియాలో తలిదండ్రులనలా తరిమెయ్యము! అంటాడు.

పాట్ కన్నీరు పెట్టుకుంటుంది—అప్పుడు కాని ఎంతకాలం ఇలా ఇంటో పనిమనిషి బతుకు బతకను? నేనేమీ చిన్నపిల్లని కాను. నీ భార్యని. నీ కొడుకు తల్లిని!

జగ్ గుండె కరగదు.—ఇది మా అమ్మ ఇల్లు. ఆమె బతికున్నన్ని రోజులూ ఆమె మాట చెల్లాలిసిందే. ఆమె తర్వాత మన కోడల్ని నువ్వు గదమాయించవచ్చులే, అంటాడు.

పాట్ మరికొన్ని సంగతులు తెలుసుకుంటుంది. భారతదేశానికి వచ్చిన జగ్ మారిపోయాడు. ఏ విషయంలోనూ స్వతంత్రంగా ఒక నిర్ణయానికి రాడు. అన్నిటికీ తలిదండ్రులనే అడుగుతాడు. క్రమంగా భార్యని అశ్రద్ధ చేస్తాడు. మగమిత్రులతో కాలక్షేపం అధికం అవుతుంది. ఎక్కడికి వెళ్లాలంటే, నేనేమన్నా ఒక అమెరికన్ మొగుడినా బెదిరించటానికి? అంటాడు.

చివరికి పాట్ తన నిర్ణయం తెలుపుతుంది.—జగ్ నువ్వంటే నాకు ప్రేమే! కాని, ఈ ఇంట్లో ఒక క్షణం ఉండలేను. నా వ్యక్తిత్వమే మాసిపోయింది. మనం ఇల్లు మారాలి, విడిపోవటమైనా విడిపోవాలి అంటుంది.



50 సంవత్సరాలనాటి చరిత్రాత్మక సంఘటన–జర్మన్ టెలివిజన్ చిత్రం.

యథావిధిగా జగ్ నిర్ణయంకోసం అమ్మానాన్నల సలహా అడుగుతాడు. కుటుంబంలో తక్కినవారంతా సమావేశం అవుతారు. చివరికి జగ్ అంటాడు—నువ్వు ఈ ఇంట్లో సుఖపడటం లేదని మా అమ్మకి తెలుసు. మన పెళ్ళిని రద్దుచెయ్యటమే మంచిదని ఆమె అనుకుంటున్నది. నువ్వు అమెరికాకి తిరిగి వెళ్ళటానికి టిక్కెట్టు నేను కొనియిస్తాను. కాని, నా కొడుకుని ఇక్కడే వదిలివెళ్ళాలి, అని.

కథ

ఇదంతా సినిమాకథలాగా ఉందా? ఇది సినిమా కథ కాదు. ఇటువంటివి ఎన్నో భారతదేశంలో జరుగుతున్నాయి. పోనీ, అమెరికన్ అబ్బాయిలు ఇండియన్ అమ్మాయిలని పెళ్ళి చేసుకుంటున్నారా? వాటి సంగతేమిటి? అమెరికన్‌ని పెళ్ళి చేసుకునే భారతీయ యువతికి అనొక విడుదల కాదా?


ఉదాహరణకి ఒక కథ చెప్తాను. జాబ్ మ్యాడిసన్‌లో పనిచేస్తున్నాడు. కర్మేలా అనే అమ్మాయిని కలుసుకుంటాడు. వివాహోద్దేశం కలుగుతుంది. తనతోబాటు స్వదేశం తీసుకుపోదామనుకుంటాడు. కాని — సమస్యలు కలుగుతాయి. అందుకని — నేను ముందువెళ్ళి తర్వాత నిన్ను రప్పించుకుంటాను, అంటాడు.

ఇంటికి వెళ్ళి మిత్రులతో ఇలా అంటాడు: ఎక్కడ చూసినా జాతిద్వేషాలు. ఇక్కడ కర్మేలాకి అన్నీ సమస్యలే అవుతాయి. మాకు పుట్టే పిల్లల సంగతీ అంతేకదా?

—పోనీ ఆమెని పెళ్ళిచేసుకుని ఇండియాలోనే స్థిరపడిపోదామా అంటే అది జరిగే పనికాదు! మేమిద్దరం విడిపోవటమే మంచిది. ఆమెతో తెగతెంపులు చేసుకోవటానికి నిశ్చయించుకున్నాను.

ఆ తర్వాత జాబ్‌కి తన ఊరి అమ్మాయి ఒక ఆమెతో పెళ్ళి అయింది. ఎప్పుడూనా కర్మేలా జ్ఞాపకం వస్తూ ఉండవచ్చు...

—ఎలిజబెత్ పెదర్‌స్టా (ఇపిఫా)



పురాణాల ప్రయోజనం

[illegible] మనవాళ్ళు ఏదైనా అభూత విషయాన్ని చెప్పినట్లయితే నమ్మకం కలగడం కష్టం. అలాంటప్పుడు ఏ బ్రహ్మాండ పురాణంలోనో, ఏ భవిష్యోత్తర పురాణంలోనో అది వుందని ప్రమాణం చూపుతారు, ఆ పురాణాలను చూసినా, చూడకపోయినా సరే!

మనకు అష్టాదశ పురాణాలున్నాయి. ఆ పద్దెనిమి సంఖ్యలోనే ఉప పురాణాలూ ఉన్నవి. అంతేకాకుండా పురాణాలకు వుండే ప్రామాణ్యంకల గ్రంథాలూ ఉన్నాయి. ఒక దానిలో కాకపోయినా ఇంకొక దానిలో అయినా ఆ విషయం వుండకపోదుండా అని ప్రమాణం చూపే వారి ధైర్యం!


వారు పుస్తకాలు సంపాదించి, వాటిలో చిటికి ప్రమాణం చూపినా కూడా చూపవచ్చు.

చూపినా విదటివారు నమ్మకపోవచ్చు. అసంభవాలైన సంఘటనలు జరిగివుంటాయని నమ్మకం ఎలా కలుగుతుంది?

అయితే ఒక్కమాట! మన పూర్వ గ్రంథాలలోని కథలలోనూ, పంచతంత్రం, హితోపదేశంవంటి నీతికథలలోనూ మృగాలూ, పశులూ మాటలాడుతున్నట్లు వర్ణనలు ఉన్నవి. పక్షులూ, జంతువులూ రాజనీతిలో ఆరితేరినట్లు చిత్రింపబడి ఉన్నది.

ఒక్క మనదేశంలోనే కాదు. పైదేశాల లోనూ ఇలాంటి కథలున్నాయి. ఈసప్ నీతికథలను చాలామంది వినేవుంటారు.

జంతువులూ, పక్షులూ అవి మాట



ధర్మపథం

బులుసు వెంకటరమణయ్య

లాడేయని అంటే మనం నమ్ముతామా?

'ఇవన్నీ శుద్ధ అబద్ధాలు! ఇట్టి పుస్తకాలను చించిపారవెయ్యాలి' అని అనుకుంటామా? చించిపారవెయ్యగలమా?

అసత్యాలని అనుకుంటూనే, ఆ కథలు మనస్సుకు బాగా ఆకర్షించడంవల్ల—వాటిని చదువుకుంటూనే ఉన్నాము.

మన పురాణాలు కూడా ఒక విధంగా ఇట్టిపద్ధతిలో చేరినవని అనుకున్నా అనుకోవచ్చును.

ఇప్పుడు కొందరికి కలుగుతున్న సందేహాలు పూర్వకాలంలోనూ కొందరికి కలిగే ఉన్నవి. వారి విమర్శనలకు సమాధానంగా అప్పటివారే...


[illegible]


[illegible]

'కథలు చెప్పే నెపంగా, విషయగ్రాహ్యంలో ఆసక్తిగలవారికి నీటిలో నీతి బోధింపబడుతూ ఉన్నది' అని తెలిపి వున్నారు.

పురాణాలనుంచి మనం గ్రహింపవలసినది నీతి మాత్రమే కాదు. మన ప్రాచీనుల విజ్ఞానమంతా పురాణాల్లోనే ఇమిడి వున్నది. శాస్త్రాలను అభ్యసించి వానిలోని అమూల్య విషయాలను గ్రహింపలేనివారు, ఆ విషయాలను పురాణాలద్వారా సులభంగా గ్రహిస్తారు. ఏమంటే — ఆ విషయాలు పురాణాల్లో అక్కడక్కడ సులభపద్ధతిలో సంగ్రహింపబడుతూ వుంటాయి.

ఇప్పటికీ ఒక సంప్రదాయం పల్లెటూళ్లలో వున్నది. రాత్రి వేగంగా భోజనాలు ముగించుకుని ఒకచోట పురాణసభ ఏర్పాటుచేయించి, అక్కడ నలుగురూ చేరుతారు. పిన్నలూ, పెద్దలూ, చదువుకున్నవాళ్లూ—నిరక్షరాస్యులూ అందరూ వుంటారు వారిలో. ఒకరు రాగయుక్తంగా పురాణం చదువుతూ వుంటే ఇంకొకరు అర్థం చెప్తూవుంటారు, అందరికీ సులభంగా బోధపడేటట్లు. దీనివల్ల కలిగే ఫలం ఏమిటంటే— విద్యావిహీనులు కూడా పురాణాలలోని విషయాలు గ్రహిస్తారు. ఈవిధంగా మన పురాణాలు జనసామాన్యానికి అశేషమైన జ్ఞానాన్ని అనుగ్రహిస్తూ, ఎంతో ఉపకారకాలుగా వుంటున్నవి.




మాకు బంగారములా చూసుకోతగినవి
Villiers
విల్లియర్
పంప్-సెట్స్
హెచ్చు నీరు
సమృద్ధిగా పంటలు
ఎక్కువ సుఖమైన జీవితము
అమ్మకము మరియు సర్వీసు చేయువారు
గ్రీవ్స్ కాటన్ & కంపెనీ లిమిటెడ్
18/1, జయచామరాజేంద్ర రోడ్, బెంగుళూరు-2
GREAVES
Integrity in Industry
GC/67-29 TEL



ఒకసారి, రామయ్య అనే రైతు, సోమయ్య అనే మరొక రైతు, తన వద్ద పది బస్తాల ధాన్యం అప్పు తీసికొని, తరువాత యెన్నిసార్లు అడిగినా, తిరిగి ఆ ధాన్యం యివ్వలేదని రాజువద్ద ఫిర్యాదు చేశాడు.

తాను యెప్పుడూ రామయ్య వద్ద ధాన్యం అప్పుతీసి కొనలేదు. తనకి యాభై యెకరాల పొలం ఉంది. రామయ్యకు అయిదెకరాల పొలం మాత్రమే ఉంది. అందుచేత రామయ్య తనకు అప్పుయిచ్చే పరిస్థితిలో లేడు అని సోమయ్య రాజువద్ద వాదించాడు.

రామయ్య సోమయ్యకు ధాన్యం అప్పు యిచ్చినట్లుగా సాక్ష్యం యేమీ లేదు. ఈ పరిస్థితిలో యేమిచేయాలో రాజుకు తోచలేదు. కాబట్టి యీ తగాయిదాను పరిష్కరించవలసినదిగా రాజు మల్లన్న మంత్రిని కోరేడు.


ఉద్యానవనంలోని భవనానికి మర్నాడు ఉదయం రమ్మనమని మల్లన్నమంత్రి రామయ్య సోమయ్యలకు చెప్పాడు. మర్నాటి ఉదయమే రామయ్య సోమయ్యలు ఉద్యానవనంలోని భవనానికి వచ్చేరు.

'నిజం చెప్పకపోతే నిన్ను కఠినంగా శిక్షిస్తా'మని మల్లన్నమంత్రి సోమయ్యను బెదిరించగానే సోమయ్య తాను రామయ్యవద్ద ధాన్యం అప్పు తీసికొన్నట్లుగా అంగీకరించాడు. తరువాత మల్లన్న మంత్రి, సోమయ్య పదిహేను బస్తాల ధాన్యం రామయ్యకు యివ్వవలసినదిగా తీర్పు చెప్పాడు.


'సోమయ్య, రామయ్యవద్ద ధాన్యం అప్పుతీసి కొన్నట్లుగా నీకు యెలాగ తెలిసింది? అని రాజు అడుగగా మల్లన మంత్రి యిలాగ సమాధానం యిచ్చేడు.

ప్రభూ! మనతోటలో రామయ్య, సోమయ్య వచ్చేదారిలో బురద ఉండేలాగున యేర్పాటు చేయించాను. వాళ్లిద్దరూ బురదలోనుంచి నడిచి వచ్చినతరువాత కాళ్లు కడుక్కోవడానికి భటులు చెంబులతో నీళ్లు యిచ్చారు. రామయ్య మొదటి చెంబులోని నీళ్లతోనే శుభ్రంగా కాళ్లు కడుక్కొన్నాడు. సోమయ్య మాత్రం యెన్ని చెంబుల నీళ్లు యిచ్చినా యింకా కావాలన్నాడు. అలాగే రామయ్యకు అయిదెకరాల పొలమే ఉన్నా, తన పొదుపువల్ల కొంత ధాన్యం మిగుల్చుకొన్నాడు. సోమయ్యకు యాభై యెకరాల పొలం ఉన్నా, తన దుబారావల్ల ధాన్యం అయిపోగా రామయ్యవద్ద అప్పు తీసికొన్నాడు.

ఈ సమాధానం విని రాజు మల్లన్న మంత్రి సూక్ష్మ బుద్ధిని యెంతగానో మెచ్చుకొన్నాడు. ●



సీరియల్



కె. రామలక్ష్మి

జరిగిన కథ

కళ్యాణి గవర్నమెంటు హాస్పిటల్లో డాక్టరు. స్త్రీప్రకృతిశాస్త్రంకంటె ఆమెకు సంతకాల గొడవే ఎక్కువ. మతి చాంచల్యంతో ఒక పిల్లవాణ్ణి హత్య చేసిందన్న నేరారోపణపై, పోలీసు ఉద్యోగి ఒకామెను కళ్యాణి వద్దకు తీసుకొచ్చాడు. కళ్యాణి ఆమెమీద ఎంతో జాలిపడింది. కొంత ఆమె తరఫున కోర్టులో వాదించడానికి వకాల్తా పుచ్చుకుంటుంది. పంతులు సరళ గురించిన ఒక ప్రేమ కథని కోర్టులో చెబుతాడు. సరళ ఒకతనిని ప్రేమించింది. మరొక వయసు మళ్ళినవాడితో పెళ్ళయింది. అతనుపోయాడు. కొంతకాలానికి పుట్టినపిల్లవాడు కూడా పోయాడు. పిల్లలంటే ఆమెకి ప్రాణం. ప్రజలామెని పిచ్చిదాన్ని చేశారు. ఆమెకో పిల్లవాడు దొరుకుతాడు. ఆ పిల్లవాడు ఆమె దగ్గర్నుంచి తప్పించుకు పోతాడు. ఆమె హత్య చేయలేదు. నేరస్థురాలు కాదని, తానే సరళ ప్రేమించిన వాడినని పంతులు కోర్టులో చెబుతాడు.

10

ఆరాత్రి అంతా ఆస్పత్రిగదిలో సరళ నిద్రపోలేదు. తెలియని భంగ ఆవహించింది ఆమెని. మామూలు మనిషిగా బ్రతకడం మరిచిపోయింది. మమత యెండిన హృదయంతో కర్రబొమ్మలాగ జీవితం వెట్టివేయడం అలవాటు చేసుకొంది. కాని ఆ ఎండిన బీడులాంటి హృదయంలో సన్నని తొలకరివానలాగా వాత్సల్యం చిగిరింపచేశాడు ఎక్కడి నుంచో వచ్చిన కుర్రవాడు. వాడిరాకతో సరళకు స్వర్గం తలుపులు తెరుచుకున్నట్టు అయింది. 'ఎవరూ లేరు' అన్నాడు. దాంతో అన్నీ తనే అయి వాణ్ణి సాకాలన్న బలమైన కోర్కె రోజు రోజుకీ పెరగసాగింది. వాడి తోటిదే లోకంగా మారిపోయింది. అయాచితంగా లభించిన ఈ ఆనందంకూడా చేయిజారిపోయేసరికి తట్టుకోలేకపోయింది. 'అయినవాళ్ళంతా నాకు ఆనందం ఇవ్వలేకపోయారు. సంతృప్తిని యివ్వలేకపోయారు. విశ్రాంతిని చేకూర్చలేకపోయారు. కాని ఈ దిక్కులేని కుర్రాడు నా హృదయం ఆనందంతో నింపాడు. నేనూ ఒకరికి కావాలి. నా అండ అవసరం ఉన్న జీవి ఒకడు దొరికాడు' అనుకుంది. కాని ఎలా వచ్చాడో అలాగే కుర్రవాడు వెళ్ళిపోయాడు. ఒకసారి వెలుగు చూసిన కళ్ళకి ఆ వెలుగుపోగానే చీకటి మరీ భరింపరానిదిగా ఉంటుంది. సరళకి అంతే అయింది. 'నేనెందుకిలా చేస్తున్నాను?' అని ఎన్నడూ ప్రశ్నించుకోలేదు. 'దొరక్కపోతాడా? కోపగించుకుని వెళ్ళిపోయిఉంటాడు. తప్పక కనిపిస్తాడు' అన్న గుడ్డి నమ్మకంతో ఎక్కడ కనిపించినా పిల్లల వెంట పడటం ప్రారంభించింది. తనని ఇక్కడకు తీసుకువచ్చేదాకా కూడ తెలియదు తన మీద ఏం నేరం మోపారో. తీరా తెలిశాక ఏదో వింత విశ్రాంతి లభించినట్టు అయింది. ఈ శిక్ష అన్నిటికంటే ఉరి శిక్ష మేలు అనుకుంది. అందుకే నిశ్చింతగా ఊరుకుంది.

— ఇన్ని కష్టాలు [illegible] ఎప్పుడూ ఆత్మహత్య చేసుకోవాలని ఆలోచించలేదు సరళ. ఇంతకంటె తక్కువ ఇబ్బందులకే ఇట్టే చచ్చిపోతూవుంటారే ఆడ వాళ్ళు! 'నాకు జీవితంమీద అభిమానం కంటె కక్ష ఎక్కువకాబోలు' అనుకుంది. 'అందుకే ఇంత మొండిగా బ్రతకగలిగాను' అనుకుంది.

సరళ మనస్సులో ఏముందో ఎవరికీ తెలియదు.

ఆ మాటకి వస్తే ఏ స్త్రీ హృదయంలో ఏముందో ఎవరు చెప్పగలిగరు?

ఇన్నాళ్ళ ఎప్పటి కప్పుడు తనని చూస్తూవస్తున్న పంతులు ఈ రోజిలా తనకోసం వస్తాడని ఊహించలేకపోయింది సరళ. తన జీవితగాధ నంతా కళ్ళకి కట్టినట్టు పంతులు చెప్తుంటే 'ఎంత బాధపడ్డాడో', అనుకుంది. కాని ఇప్పుడు నిద్ర పట్టకపోవడానికి కారణం - వేరు. సరళ చిన్న మనస్సులో పెద్ద ఆలోచనలు ప్రవేశించాయి. ఇంత నికృష్టంగా బ్రతికిన తనని తీసుకువెళ్ళి ఏం చేస్తారు? అత్తగారు ఆదరిస్తారా? పంతులు యిదివరకులా తనని కోరుతాడా?—ఇవే ఆలోచనలు — కొత్తరకం అలజడి రేకెత్తించాయి.

సరళ పడుకోకుండ మంచంమీదనే కూర్చొనివుండడం చూచింది నర్సు. రాత్రి పదకొండు దాటింది. ఒక నిద్ర మాత్ర పట్టుకు వచ్చింది. మంచి నీళ్ళు ఇచ్చి వేసుకోమంది.

'ఏందుకు ? [illegible]'
అంది [illegible].

'లేదు. డాక్టరుగారు ఇస్తున్నారు. వేసుకు పడుకో' అని మాత్ర మింగించింది వర్షు.

ఒక పది నిమిషాల తరువాత [illegible] తెరుగని నిద్రలో మునిగిపోయింది [illegible].

కోర్టునుంచి వెళ్ళిన సంతులు [illegible] ఇం తొందర చాలాసేపు రోడ్లవెంట తిరిగాడు. కాని ఒక ఆలోచన వచ్చింది. దాంతో తిన్నగా పోలీసుస్టేషన్‌కి వెళ్ళాడు. అక్కడ ఇన్‌స్పెక్టరుతో మాట్లాడాడు.

ఆ స్టేషనుతో ఆ కాలంతో [illegible] ఒక [illegible] [illegible] ఉన్నాయి [illegible]. [illegible] పోయినవాళ్ళు [illegible]. కాని వాళ్ళందరూ చాలా పెద్దవాళ్ళు అందులోనూ ఒకాయన అరవై ఏళ్ళవాడు. ఇంత వయస్సువచ్చినవాళ్ళు ఎందుకిలా పరారీ అయిపోతారో' అనుకున్నాడు.

'అదేం లేదు సార్. ఇంట్లోనుంచి వెళ్ళగొట్టి [illegible] ఇలా [illegible] ఉంటారు. కొందరు [illegible] [illegible] ఉంటున్నారు, [illegible] తెలియం' అన్నాడు ఇన్‌స్పెక్టరు.

అది విన్నాక [illegible] అనుకున్నాడు సంతులు. [illegible] చూసి 'అయితే ఇంట్లో [illegible] చెప్పి [illegible] [illegible] ఉంటాం.

ఆ [illegible] చూసి [illegible]—
'పోయినవాళ్ళు! అక్కడనుంచి ఇంకో స్టేషనుకి వెళ్ళాడు సంతులు. ఇలా [illegible] నాలుగైదు స్టేషనులు [illegible].

[illegible] [illegible] [illegible] [illegible].

ఇంకో స్టేషనులో [illegible]
అతను లోపలికి [illegible] [illegible] రోడ్ అక్కడ పోలీసు '[illegible] [illegible] సార్' అని అడిగాడు.

ఆ ప్రశ్నకి [illegible] [illegible] సంతులు.

'ఏమిటి' అడిగాడు.

'వాళ్ళే...ఆ ముసలాళ్ళే' అన్నాడు పోలీసు.

ముసలవాళ్ళకి [illegible] [illegible]



ఆడది

'ఇనస్పెక్టరుగారు లేరా?' అడిగాడు.

'ఇప్పుడే బయటికి వెళ్ళారు. ఎవ రొచ్చి అడిగినా చూపించమన్నారు. రేపు వాళ్ళని హోముకి మార్చేస్తారు' అన్నాడు పోలీసు.

'అంతే చూస్తాను' అన్నాడు పంతులు.

'ఇప్పటికి చాలామంది చూసివెళ్ళారు. ఒక్కళ్ళ పిల్లాడు వీళ్ళలో లేదు. మీ రైనా చూసుకోండి' అంటూ లోపలికి తీసికెళ్ళాడు పోలీసు.

అందాకా ఆరుగురు కుర్రాళ్ళని ఒక గదిలో ఉంచారు. అందరూ అన్ని రకాలుగా కూర్చున్నారు. ఎవరో వచ్చిన అలికిడి అయి ఆత్రంగా అంతా ఒక్కసారి ఇటు తిరిగారు. కాని మరుక్షణంలోనే వాళ్ళ ముఖాలలో వెల్లివిరిసిన ఆశ అణగారి పోయినట్టు గ్రహించాడు పంతులు. కాని పంతులు ఆశమట్టుకు ఆకాశమంత ఎత్తు లేచింది. ఆ కుర్రవాళ్ళలో సరళ బాబు ఉన్నాడు. తను బాగా చూశాడా కుర్రాణ్ణి. తప్పకుండా వాడే వీడు. అనుకున్నాడు పంతులు. అతని ఉత్సాహానికి అవధులు లేవు.

'ఈ కుర్రాళ్ళని ఎందుకుపట్టారు?' పక్కనున్న పోలీసుని అడిగాడు.

'అంతా కలిసి టికెట్టు లేకుండా తిరుగుతున్నారు.' అంత కలిసి దొరికి పోయారు. కనపడుటలేదన్న వాళ్ళలో ఒకడేనా ఉంటాడేమో అని ఇంకా ఇక్కడే అట్టే పెట్టాం సార్' అన్నాడు.

ఆ కుర్రాణ్ణి చూపెట్టి—

'ఇతణ్ణి గురించి ఏదైనా ప్రకటన లేదా?' అడిగాడు పంతులు.

'ఉన్నట్టు తోచదు సార్. ఆ మర్నాడు తన కెవరూ లేరంటూ ఇనస్పెక్టరు దగ్గర ఏడ్చాడు' అన్నాడు పోలీసు.

'మీ ఇనస్పెక్టరుగారు ఇప్పుడు వస్తారా?'

'వచ్చేస్తారు సార్. కాసేపు ఇక్కడ కూర్చోండి' అని బల్లదగ్గరగా ఉన్న ఒక ఖాళీకుర్చీ చూపించాడు.

పంతులు పోలీసు అధికారి కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు. తన ప్రయత్నం ఇంత సులభంగా ఒకదారికి వస్తుందని ఎదురుచూడని అతనికి హృదయం తేలిక అయింది. ఇకపై చేయవలసిన దేమిటో లాయరు గారితో చెప్పి చూడాలి అనుకున్నాడు.

ఓ అరగంటలో పని పడిపోవు పోలీసా గడియారం చూపిస్తుంటాడు.

స్టేషనులో గోలగా లేదు. అంతమంది కుర్రాళ్ళు ఉన్నా ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం లేదు. ఉన్న ఒక గుమాస్తా కాగితాలు చూసుకుంటున్నాడు. వీధి దగ్గర ఇద్దరు పోలీసులున్నారు. అంతే

ఇంతట్లోకి మోటారు సైకిలు వచ్చి ఆగింది.

పోలీసులు ఎటెన్షన్‌లో నిలబడి సెల్యూట్ చేశారు. టోపీ తీసి చేత్తో పట్టుకుంటూ ఇన్‌స్పెక్టరు లోపలికి వచ్చాడు.

పంతులు కూడా లేచి నిలబడ్డాడు.

పోలీసు పంతులు వచ్చి ఉన్న సంగతి చెప్పాడు.

తక్షణమే లోపలికి పిలిచాడు ఇనస్పెక్టరు.

'నమస్కారం' అన్నాడు పంతులు.

'నమస్కారం. సార్ చాలాసేపు వెయిట్ చేశారట, అర్జంటు పనిమీద వెళ్ళాను. మీరాక దేనికో తెలుసుకోవచ్చా?' చాలా మర్యాదగా అడిగాడు.


తను వచ్చిన పని వివరించాడు పంతులు.


'ఆ కుర్రవాణ్ణి నేను చూశాను సార్, ఈ కుర్రాడే వాడు సందేహంలేదు. మీరేలాగైనా ఈ కుర్రవాణ్ణి రేపు ఉంచేలా చూడాలి—మా లాయరుతో మాట్లాడి ఏం చెయ్యాలో చూస్తాం. మీ సహకారం ఎంతైనా అవసరం సార్. ప్రాధేయపడ్డట్టు అడిగాడు పంతులు.

'నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇదివరకు ఈ కుర్రాళ్ళంతా భయపెట్టినకొద్దీ ఎడ్రసులు చెప్పేశారు. వాడొక్కడే తన కెవరూ లేరన్నాడు.' అన్నాడు ఇనస్పెక్టరు.

'ఈ కుర్రవాణ్ణి హత్య చేసిందన్న నేరానికే ఒక అమాయకురాలు కోర్టు శిక్షింపబడింది. ఆ సంవత్సరంలోనే నేను ఊరు వచ్చాను. యాదృచ్ఛికంగా తోచి ఇలా వచ్చాను. చాలా దైవికంగా పని జరిగింది. రేపు ఉదయమే నేను లాయరుని తీసుకు వస్తాను. రాత్రికి కావలిస్తే వాణ్ణి అడగండి, వాడికి తల్లిదండ్రీ ఉన్నారు. వారే ఈ కేసు బనాయించారు కూడా, వీడు ఇంట్లోంచి పారిపోయాడుట.'

'తప్పకుండాను.' రేపు మీరు వచ్చే లోపలే ఏ సంగతి నిశ్చయిద్దాం.





భాగాల్ని కరక్షనల్ స్కూల్కి తీసికెళ్లాలా తీర్మానం చేయమని అడుగుదాం అనుకున్నాను' అంటూ పంతులుని సాగనంపాడు ఇన్‌స్పెక్టరు.

రాత్రి బాగా ఆలస్యమే అయింది. అయినా లాయరు శాంతగారిని చూసి తీరాలన్న ఆత్రం కొద్దీ తిన్నగా ఆమె ఇంటికి వెళ్లాడు పంతులు.

కాలింగ్ బెల్లు నొక్కాడు ఎవరో పెద్దామె వచ్చి తలుపు తెరచింది.

'లాయరుగారితో అర్జెంటుగా మాట్లాడాలి. ఉన్నారా?' అడిగాడు పంతులు.

'అమ్మగారు చదువుకుంటున్నారు. కూర్చో బాబూ పిలుస్తాను'

అని ఆఫీసుగది తలుపు తెరచారామె. లోపలికి వెళ్లి కూర్చున్నాడు పంతులు.

శాంత వస్తూనే పంతులుని చూసి ఆశ్చర్యపడింది.

'మీరా! ఏమిటి అర్జెంటుగా మాట్లాడాలి అన్నారట' అంది ఇంకో కుర్చీలో కూర్చుంటూ.

'లాయరుగారూ, నేను కుర్రాణ్ణి చూశాను.' అన్నాడు ఎలా మొదలు పెట్టాలో తెలియని పంతులు.

'వాట్' అంది శాంత కుర్చీలోంచి ముందుకి వంగుతూ.

'అవును లాయరుగారు, నే నిప్పుడు అక్కణ్ణుంచే వస్తున్నాను. ఆ కుర్రాడు తన కెవరూ లేరని చెప్పాట్ట. ఇన్‌స్పెక్టరు పెద్దైన కరక్షనల్ స్కూలుకి తీసికెండు చేద్దామని ఆలోచిస్తున్నట్టు చెప్పాడు. నేను ఆ కుర్రవాణ్ణి చూశాను. సందేహం లేదు. వాడే సరళదగ్గర ఉండేవాడు.'


'ఇన్‌స్పెక్టరుకి మీరేం చెప్పారు?' అడిగింది శాంత.

'రేపు ఉదయం లాయరుగారిని తీసుకు వస్తానని దయచేసి కుర్రవాణ్ణి అక్కడే పెట్టుకోమని కోరాను. సరే నన్నా రాయన. ఇంత రాత్రివేళవచ్చి మిమ్మల్ని శ్రమ పెడుతున్నాను. క్షమించండి. నా ఆత్రుత అలాంటిది' మెల్లిగా అన్నాడు పంతులు.

'దానికేం ఫరవాలేదు. ఈ కేసు ఇంత సంభ్రమంగా కొత్త మలుపు తిరుగుతుందని నేనే ఊహించలేకపోయాను. ఇంతకీ ఆ కుర్రవాడి విషయంలో మీరేం పొరపడ లేదుకదా?'

అనుమాన నివారణకోసం రెట్టించి అడిగింది శాంత.

'లేదండీ. నేను కుర్రవాణ్ణి బాగా చూశాను. వాడే. సందేహంలేదు. పైగా టిక్కెట్టు లేకుండా రైల్లోఎక్కి దొరికి పోయాడట. సరళ దగ్గరకే వాడు అలాగే వచ్చాడు. ఎవరూ లేరని చెప్పాడట. అంతే కాని ఇంటి దగ్గరనుంచి పారిపోయి వచ్చిన సంగతి చెప్పనే లేదు.' అన్నాడు పంతులు.



కొన్ని నిమిషాలు ఏదో దీర్ఘంగా ఆలోచించింది శాంత.

'సరే రేపు కోర్టుకి వెళ్లడానికిముందు మనం టూ టౌన్ పోలీసు స్టేషనుకి వెడదాం. తరువాత మిగిలిన విషయాలు చూసుకోవచ్చు' అంటూ లేచింది శాంత.

'చాలా థాంక్సు మీకు సరే సరి శ్రమ ఇస్తున్నాను. క్షమించండి. మీ ఋణం మేం ఎలా తీర్చుకుంటామో' అంటూ బయటికి నడిచాడు పంతులు.

బాగా రాత్రి అయిందేమో రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. ఆకాశం నిర్మలంగా ఉంది. లక్షల నక్షత్రాలు గుంపులు గుంపులుగా మెరుస్తున్నాయి. తేలికపడ్డ మనస్సుతో రోడ్లవెంట నడవడం ప్రారంభించాడు పంతులు. అలసిపోయే దాకా నడిచాడు. చివరికి రూముకివెళ్లి పడుకున్నాడు. ఇన్నాళ్లకి సరళని తనవెంట తీసుకువెళ్లే అవకాశం దగ్గర పడుతోందన్న సంతోషం అతన్ని ఉక్కిరి బిక్కిరి చేసింది. ఏవేవో పాత జ్ఞాపకాలు వెంట తరముగా ముసురు కొంటున్న ఊహల మధ్య కలలతో కలత నిద్రలోకి ఒరిగిపోయాడు పంతులు. అతనికి కలలో పద్దెనిమిది సంవత్సరాల సరళే కన్పిస్తోంది. మెరిసే నీళ్లనిండిన మెరిసే కళ్లతో తనకోసం ప్రతిరోజూ కోవెలకివచ్చే సరళే జ్ఞాపకం వస్తోంది...

ఉదయాన్నే సరళ గాఢనిద్రలో ఉంది.

ఉదయాన్నే పంతులు ఉలిక్కిపడి లేచాడు.

ఉదయం పెందరాడే లేచింది శాంత.

ఉదయం ఏమవుతుందోనన్న ఆత్రంతో లేచింది డాక్టరు కళ్యాణి.

ఆ ఉదయంపూట అందరికీ హడావిడి గానే ఉంది.

పూర్తిగా తొమ్మిది గంటలేనా కాకుండానే పోలీసు స్టేషనుకి వెళ్లడానికి సిద్ధం అయింది శాంత. అంతకు ముందే వచ్చి వేచి ఉన్నాడు పంతులు.

'వెడదామా?' అని డ్రైవరుని కేక వేసింది శాంత. కారులో ఏవో కాగితాలు చూసుకుంటూ కూర్చున్న లాయరు శాంతని ఏవేవో అడగాలనుకునీ, మాట్లాడకుండా ఊరుకున్నాడు పంతులు.

'ముందు టూ టౌన్ పోలీసుస్టేషనుకి

మళ్ళీ అక్కడినుంచి కోర్టుకి వెళదాం' అని డ్రైవరుకి చెప్పింది.

కారు తిన్నగా వెళ్ళి స్టేషను ముందు ఆగింది.

శాంత, శాంతవెనుక పంతులు స్టేషనులో ప్రవేశించారు.

'గుడ్ మార్నింగ్. నేను మా లాయరు గారితో సహా వచ్చాను' అన్నాడు తలవంచుకొని రాసుకుంటున్న ఇనస్పెక్టరు ముందు నిలబడి.

'గుడ్‌మార్నింగ్, కూర్చోండి' అంటూ ఆహ్వానించాడు ఇనస్పెక్టరు.

'ఆ కుర్రవాడి విషయం తెలుసుకుందామని' అంటూ తనకు కావలసిన వివరాలన్నీ అడిగింది శాంత.

'ఓ పని చేయగలరా ?'

'అడగండి, ఒక కేసుపరిష్కారం అవుతుందంటే మేం ఎందుకు సహకరించం లాయరుగారు. ప్లీజ్ చెప్పండి' అన్నాడు మర్యాదగా ఇనస్పెక్టరు.

'ఏం లేదు. పదకొండున్నర దాటిపోయాక, అంటే ఏ ఉద్దేశ్యం కోర్టు కూర్చున్న ఓ గంట గడిచాక ఈ కుర్రవాణ్ణి కోర్టుకి హాజరుపెట్టండి. అక్కడే నేను చూచుకుంటాను' అంది శాంత.

'అలాగే వీలైతే నేనే తీసుకువస్తాను. లేకుంటే పోలీసుకి అప్పగిస్తాను. సరేనా?' అన్నాడు ఇనస్పెక్టరు.

'చాలా థాంక్సు, దీనిమూలంగా ఒక హత్యానేరం కొట్టివేయడం జరుగుతుంది మీకు తెలుసో లేదో ఈ కుర్రవాడినే హత్య చేసిందన్న నేరంమీద ఒక అమాయకురాలిని బంధీ చేశారు. వస్తాను ఇనస్పెక్టర్, థాంక్యూ.' అని లేచింది శాంత.

కారుదాకా వచ్చి దిగవిడిచాడు ఇనస్పెక్టరు.

'ఈ రోజుతో పరిష్కారం అయిపోతుందంటారా?' ముందుసీటులో కూర్చుని తలుపుమూస్తూ అడిగారు పంతులు.

'అయిపోతుందనే అనుకుంటున్నాను. అవును. తరువాత ఏం చేద్దామని విన్నాను ?' కుతూహలంగా అడిగింది శాంత.

'ముందు సగం [illegible] ఉండని

తాతగారికి చెప్పాను. తిరువాత సరళ ఒప్పు కుంటే నేను పెళ్లి చేసుకుంటాను. ఇద్దరం ఏదైనా ఊళ్లో కాపురంపెట్టు కుని కాలక్షేపం చేయాలని నా కోరిక.'

'ఏం తాతగారి ఊళ్లోనే ఉండ కూడదా ?'

'అక్కడ సరళ ఉండగలదని నేను అనుకోడం లేదు.' అన్నాడు పంతులు. 'అంతేకాదండీ, పల్లెటూళ్లలో అందరి విషయం అందరూ పట్టించుకుంటారు. ప్రతి చిన్నవిషయం ఆరాతీస్తారు. ప్రశాం తంగా ఉండనివ్వరు' అన్నాడు.

'అయితే పట్నవాసంలో ఇరుగు పొరు గుల పట్ల కుతూహలం కనపరచే వారు ఉండరనుకుంటున్నారా ? మీరు చాలా పొర పడుతున్నారు. పట్నాలు ఈ నాడు పెద్ద పల్లెటూళ్లు అనుకోండి' అంది నవ్వుతూ శాంత.

కారు కోర్టు ఆవరణలోకి మళ్ళింది. అదేక్షణంలో ఇంకో కారుకూడా వచ్చి శాంతకారు పక్కగా ఆగింది. 'హల్లో' అంటూ డాక్టరు కళ్యాణి దిగింది.

'అప్పుడే వచ్చేశావే !' అంది శాంత.

'కాలు నిలుస్తావా ?' అంటూ స్నేహితురాలి చేయి పట్టుకుని కోర్టు కేసి నడిపించింది డాక్టరు. వారి వెంట పంతులుగారూ నడిచారు.

అప్పటికే కోర్టు వరండాలలో ఒక లకాలి మనుషులు హడావిడిగా తిరుగు తున్నారు. నల్ల కోట్లు తొడుక్కుని హడావిడిగా లాయర్లు కాగితాలు పట్టు కుంటూ అటూ ఇటూ తిరుగుతున్నారు. గోడకు ఆనుకుని కబుర్లు చెప్పుకొంటు న్నారు కొందరు. శాంత డాక్టరుతో సహా తన చాంబర్‌లోకి వెళ్లింది. కాగితాలు బల్ల మీద పెట్టి నల్లకోటు తొడు క్కుంటూ,

'కళ్యాణీ, కోర్టులో ఒక చక్కని సన్నివేశం ఏర్పాటు చేశాను. నువ్వే ఆశ్చ ర్యపడి పోతావు' అంది.

'ఏమిటి ? నీకు తెలుసా ? రాత్రి సరళ చాలా రెస్ట్‌లెస్‌గా ఉందిట. నిద్ర మాత్ర ఇస్తే గాని పడుకోలేదుట' అంది కళ్యాణి.

'దాన్లో ఆశ్చర్యం ఏముంది ? ఈ గొడవంతా ఎంత పట్టించుకోకుండ ఉండ లనుకున్నా — అర్థం అవుతూంది కదా? ఆందోళన చెందక ఏం చేస్తుంది? చాలా మొండిమనిషి. అంది శాంత.

'ఇంతకీ ఏమిటివాళ కోర్టు విశేషం? కుతూహలంగా అడిగింది డక్టరు.

'నువ్వే చూస్తావుగా.' అంటూ కాగి తాలు అందుకుంది శాంత.

కోర్టు లాంఛనాలు పూర్తి అయాయి. ఈ రోజు ప్రేక్షకుల గ్యాలరీ నిండుగా ఉంది. పిచ్చిదాన్ని 'బోను ఎక్కిస్తారని' వింత చూడ్డానికి వచ్చినట్లు వచ్చారు జనం. ప్రేక్షకుల గ్యాలరీ ముందు వరు సలో కళ్యాణి, ఆమె పక్కనే పంతులు కూర్చున్నారు.

నిందితురాలు బోనులో ప్రవేశించే సరికి అంతా ఆశ్చర్యంగా చూడసాగారు. కళ్ల కింద నల్లని వలయాలు తెల్లని సరళ ముఖంలో ప్రస్ఫుటంగా కనబడు తున్నాయి. నీరసించిన ఆ ముఖంలో కొట్టవచ్చినట్లు కన్పిస్తున్నాయి కళ్లు. ఆ కళ్లలో ఆందోళన లేదు. ఆవేదన లేదు. ప్రపంచాన్ని చూసీ చూడనట్లు చూస్తుంది.

వేసిన ప్రశ్నలకి నెమ్మదిగా జవాబు చెప్తూంది.

'పిచ్చిదానిలా నటించడం దేనికి ? మామూలు మనిషిలా బ్రతకలేవా?' అని క్రూరంగా అడిగేసరికి అదిరిపడింది.

'నన్ను చూసి లోకమే పిచ్చిదని నిర్ణ యించింది. నేను పిచ్చిదాన్ని అని ఎవరికీ చెప్పలేదు' స్పష్టంగా అంది సరళ.

ప్రేక్షకుల గ్యాలరీలో గోలగోలగా మాటలు బయలుదేరాయి.

రెండుసార్లు హెచ్చరిస్తేగాని సద్దు మణగలేదు.

ప్రశ్నించిన లాయరుగారి ముఖం కందగడ్డలాగా అయింది. మళ్లీ ప్రశ్నలు మొదలయేలోగా ఇంకో అవాంతరం వచ్చింది. డ్యూటీలో వున్న ఇన్‌స్పెక్టరు ఒక కుర్రవాణ్ణి వెంటబెట్టుకుని లోప లికి వచ్చాడు.


అందరూ అటే చూస్తున్నారు.

ఇంతట్లోకే 'బాబూ, నా యనా బ్రతికే వున్నావా ?' అంటూ చేతులు ముందుకు చాచి ఒక స్త్రీ పరుగెత్తుకు వచ్చింది. 'పిన్నమ్మా' అంటూ ఆమెను చుట్టేసుకున్నాడు కుర్రాడు.

పంతులు లాయరు ఒకరి ముఖా లొకరు చూసుకున్నారు. బోనులో నిలబడి ఉన్న సరళ కన్నార్పక ఆ కుర్రవాణ్ణి చూస్తూంది. 'బాబూ బాబూ' అంటూ నెమ్మదిగా పిలిచింది. కోర్టు అంతా ఒకటే గోల.

[illegible] మధ్య నిలబడ్డాడు

—ఇంకా ఉంది



క్కరాదు.

'బాబూ మావాడు ఇడుగో. బ్రతికే ఉన్నాడు' అంటూ కనబడని దేవుళ్ళకీ ఎదురుగా ఉన్న కోర్టువారికీ దండాలు పెట్టారా తల్లీ తండ్రీ.

'నేరం రద్దు చేసుకున్నట్టేనా?' అంటే ఆ తండ్రి నవ్వి 'పిల్లవాడు బ్రతికే ఉన్నాడు. ఇంక కేసేమిటి?' అన్నాడు.

ఆ తండ్రి ప్రాణం అంత తేలిక పడింది.

కోర్టు ఆ పూటకి రద్దు చేసుకున్నారు.

'క్షమించండి, ఏదో మా బాధ మాది' అని వంతుల్ని క్షమార్పణ వేడాడు తండ్రి.

అంత హడావిడిలోనూ సరళ ఒక వారగా నిలబడింది. పక్కనే వంతులు నిలబడ్డాడు.

'ఇప్పుడింకేం చేస్తారు?' అడిగింది డాక్టరు.

'మీ మేలు ఈ జన్మలో మరిచిపోలేం. మిమ్మల్ని ఆశీర్వదించండి. మేం ఊరికి వెళ్ళిపోతాం' అన్నాడు సరళ చేయి తన చేతిలోకి తీసుకొంటూ.

అతనిచేతిని గట్టిగా పట్టుకుంది సరళ.

'ఎలా వెడతారు?' అడిగింది లాయరు.

'ఏదైనా కారు చూసుకుంటాం. మీ దయవల్ల ఆర్థికంగా కొంచెం స్థోమ తున్న వాళ్ళం!' నవ్వుతూ అన్నాడు వంతులు.

శాంత పాదాలకి వంగి నమస్కరించింది సరళ. ఆమెకళ్ళ వర్షిస్తున్నాయి నోటమాట రావడంలేదు.

ఆప్యాయంగా లేవదీసింది శాంత.

'ఇకమీదట ఈయన మాటకి ఎదురాడకు. అదే నీకు తగిన శిక్ష' అంది నవ్వుతూ.

'మేం మళ్ళీ వచ్చి మీ ఫీజు చెల్లించుతాం లాయరుగారూ, మిమ్మల్ని చూస్తాం. డాక్టరుగారూ' అంటూ ఇద్దరికీ నమస్కరించాడు వంతులు.

'త్వరలోనే తీసుకురండి. కొంచెం [illegible] టానిక్కులు రాస్తాను. చాలా బలహీనంగా ఉంది' అంది డాక్టరు.

సరళ భుజంపై చేయివేసి ముందుకు నడిపించుకుపోయాడు వంతులు. అంత మంది జనాన్ని చీల్చుకుంటూ జంటగా నడిచిపోతూన్న వాళ్ళనిచూసి ముచ్చట పడింది శాంత.

'మరి మనం పోదామా? ఇక నేనూ నా చీటీలూ తయారు' అంది కళ్యాణి.

'నీ చీటీలో మందులేనాడు అప్పుడు కూడా రాస్తూ వుంటావు కళ్యాణి.' అంది స్నేహితురాలిని షేక్‌హేండ్ చేస్తూ.

'మళ్ళీ కలుసుకు?' అని చేయి నొక్కింది కళ్యాణి.

ఆ రెండుగంటలు ఎంతో [illegible] వాళ్ళు బయలుదేరి వెళ్ళారు.

ఊళ్ళో [illegible] మాట్లాడుతున్నాడు వంతులు. అతని నీడ లాగా నిలచి ఉంది సరళ.

(అయిపోయింది)



[illegible] తున్నాయి. దీక్షగా పాదులు తవ్వుతున్న రత్నారావు, ఓ నిముషం తవ్వడం ఆపి ఎర్రగా కందిన చేతులు చూసుకున్నాడు. భుజం మీద వేసుకున్న తుండుగుడ్డ తీసి ఒంటికి పట్టిన చెమట తుడుచుకున్నాడు. నేలలో దిగేసిన గడ్డపలుగుమీద చెయ్యివేసి తియ్యటో తూ బయటికి చూశాడు. దివినుండి భువికి ఏటవాలు గీతలు గీసినట్లుగా వాన పడుతోంది. రత్నా వెర్రవెత్తి పైకి చూశాడు.

శ్వేత ఛత్రం పట్టినట్లు, షామియానా పరిచినట్లు ఆ యింటి ఆకాశ ప్రాంతమంతా తనదే అయినట్లు ధీమాగా నిలబడి రత్నాను సవాలుకు పిలిచినట్లు నిలబడి వుంది వేపచెట్టు. గాలికి కదులుతున్న వేప కొమ్మల సందుగుండా కష్టపడి తప్పించుకు వచ్చి అడపా దడపా పడుతున్న ఒకటే అలా వానచినుకులు. రత్నా చివాలున తల వంచుకున్నాడు. గడ్డపలుగు బలంగా లాగి పట్టుదలగా మళ్లీ తవ్వడం మొదలు పెట్టాడు.

తల వంచుకుని పని చేసుకుంటున్న రత్నా, 'ఎందుకురా అక్కడ తవ్వుతున్నావ్?' అన్న పలుకులకు ఉలిక్కిపడి తలెత్తి చూశాడు.

చేతి సంచితో అప్పుడే లోపల అడుగు పెడుతున్న మేనమామ దశరధరామయ్యగారిని చూడగానే రత్నా మొఖం వికసించింది. రామయ్య ఇన్నాళ్లకు తన అభీష్టం ఫలించింది. అయినా రాకెక్కడికి పోతాడు! ...ఆయనకాదు యీయన తల్లో జేజె కూడా దిగివస్తాడు! ... నా రథం రోజులు చూస్తుంటాడు. జవాబు రాకపోయే సరికి దడపుట్టి పరుగెత్తాడు... అయినా అప్పుడే తను జారిపోకూడదు అనుకున్న రత్నా గంభీరత తెచ్చిపెట్టుకుని, 'పాదులు ఎందుకు తవ్వుతారు?... మొక్కలు పెట్టడానికి...' అన్నాడు.

'చెట్టునీడలో మొక్కలేం ఎదుగుతాయిరా!...'

రత్నాకు ఒళ్లు మండింది. కాబోయే అల్లుడని గౌరవమైనా లేకుండా 'ఒరే! ఒరే!' అనడమే కాకుండా తనేం చేసుకుంటే యీయన కెందుకు? అనుకొని, 'ఏం ఎందుకెదగదూ?...' అన్నాడు విసురుగా.

'చెట్టు నీడన ఏందేం తగు

తుందిరా ?...'

'పై కొమ్మ కొట్టేస్తాను.'

'ఓరి నీ పిచ్చి!... పై కొమ్మ కొట్టేస్తే మాత్రం క్రింద పీతుకుపోయిన వేళ్ళనేం జేస్తావ్ ?...'

రత్నా జవాబు చెప్పలేదు. అబ్బబ్బ యీాయన కెందుకు యివన్నీ ? అక్కరలేని విషయం లేదు. అన్నీ తనకే కావాలి...అను కున్నాడు. పైకి ప్రకాశంగా, 'ఏదోటి చేస్తాను...' అన్నాడు మొఖం మాడ్చు కుంటూ.

రత్నా ముఖ కవళికలు చూసి దశరథ రామయ్యగారు ఓ క్షణం నిశ్చేష్టులయ్యారు. గతంలో అతడెప్పుడూ ఎవ్వరితోనూ యింత విసురుగా మాట్లాడ్డం ఆయన చూడలేదు. మారు మాట్లాడకుండా లోపలికి వెళ్ళి పోయ్యారాయన.

రత్నా తవ్వడం పూర్తిచేసి మొక్కలు పెట్టాడు. బుంగతో నీళ్ళుతెచ్చి పోశాడు. తర్వాత శుభ్రంగా పంపుదగ్గర చేతులు కడు క్కొని టవలుతో తుడుచుకున్నాడు. అతడి మనసు తేలికపడింది. ఆ మొక్కలు అప్పుడే విరిగి బుట్టలకొద్దీ పూలు పూసినంత సంతోషంగా వుంది. అలా చూస్తూ కాస్సేపు నిలబడ్డాడు తర్వాత లోపలికివెళ్ళి అమ్మ మామయ్య మాట్లాడుకుంటున్నా రేమోనని చూశాడు. లేదు అమ్మ మామ య్యకు స్నానానికి నీళ్ళు తోడుతోంది. రత్నా వెళ్ళి పంపుదగ్గరే స్నానంచేసి వచ్చాడు. 'ఇద్దరికీ వడ్డించాను.' అన్న అమ్మ మాట లతో వెళ్ళి భోజనానికి కూచున్నాడు. భోజనం చేస్తున్నంత సేపు, 'ఏరా జవాబు వ్రాయలేదు. ఈ సంబంధం నీ కిష్టం లేదా ?.. ఏమిటి నీ అభిప్రాయం ?' అని మామయ్య అడుగుతాడని ఎదురు చూశాడు. కానీ ఆయన అడగలేదు.

రత్నాకు ఏం తోచలేదు. మామయ్య పెళ్ళివిషయం ప్రస్తావించనే లేదు ఎందు కని ?...చెయ్యి కడుక్కొని తనగదిలో కొచ్చి పడుకున్నా యీ ఆలోచన విరమించ లేదు. అంతలో అతడికో ఆలోచన పోయింది...

అప్పుడే అడిగే అవకాశం ఏదీ ఆయ నకు ? ఇంకా అమ్మే రాయించలేదని అను కుంటూ వుండుంటాడు... అమ్మ నడిగాక గదా ఆయనకు తెలిసేది తనే వ్రాయలేదని ...వాళ్ళిద్దరూ మాట్లాడుకోడానికి తను అవకాశం యివ్వాలి ...'వెనకటిలా రత్నా నే చెప్పిన మాట వినటంలేదని' అమ్మ మామ య్యతో చెప్పుకుంటుంది ... బహుశా ఏడు స్తుందేమో కూడా ... ఆవిడ ఏడుస్తుంటే చూడాలనిపించింది రత్నాకు. కానీ తనక్కడ వుంటే కథ తనుకోరిన మలుపు తిరగదేమో నని 'డ్రెస్' వేసుకుని బయలుదేరాడు...

ఇంకా వన్నాటి జల్లు వుండుండి పడు తూనే వుంది. రోడ్లు చితచితగా వున్నాయి... ఇంకోప్పుడైతే అమ్మ ఆ నశ్రీ సమయంలో బయటికి రానిచ్చి వుండేది కాదు అను కున్నాడు.. ఇప్పుడు రాగల్గినందుకు సంతో షంగా కూడా వుందతనికి. అలా పార్కులోకి వెళ్ళాడు ... నిర్జనంగావుంది పార్కంతా ... వాళ్ళమ్మలు పోనిచ్చివుండరు ఎవ్వరినీ అను కున్నాడు...సైకిలు చెట్టుక్రింద పెట్టి తను జల్లి సిమెంటు బెంచీమీద కూర్చున్నాడు ... వెల్లువడటం ఆగింది...మబ్బుల సందునుండీ మెల్లిగా సూర్యుడు తొంగి చూస్తున్నాడు...

రత్నాకు వాళ్ళమ్మ జ్ఞాపకం వచ్చింది. పాపం అనిపించిందతనికి. పాపం ఆవిడ కూడా తన మంచి కోరేకదా, తనకు తన కిష్టమైన, తనకు ప్రాణమైన సరోజనిచ్చి పెండ్లి చెయ్యాలనే కదా వుత్తరం వ్రాయ మంది. పాపం అనవసరంగా బాధ పెట్టాను. ...అనుకున్నాడు కూడా...పశ్చాత్తాపం కలి గింది కాసేపు, యిన్నాళ్ళ తన ప్రవర్తనకు.

నిజమే పది రోజులయ్యింటుంది. తను ఆవిడతో మాట్లాడి. ఇన్నాళ్ళు ఏమిటి కొద్ది గంటలుకూడా ఆవిడకు ఎదురు చెప్పి వుండలేకపోయ్యేవాడు తను......

కానీ...మరి బాగుంది ఆవిడ మాత్రం తన బాధను అర్థం చేసుకోనక్కరలేదా ? ఎప్పుడూ చంటిపిల్లాడిలా వుండిపొమ్మన డంలో అర్థమేమిటి ? తను యిదివరలో అంతా ఆవిడ ఏ గుడ్డ కుట్టిస్తే అది కట్టలేదా? తన ముచ్చట అనేది లేకుండా ఆవిడ ముచ్చట్లు తీరుస్తూనే కూచోలేదా? ...ఆ రోజు తన ఖర్మకాలి తనూ అమ్మా వెళ్ళిన కొట్టుకే తన క్లాసుమేట్సు లతా, ఊర్మిళా రావాలా?...వచ్చినవాళ్ళు తమ బట్టలు తీసుకునివెళ్ళిపోక తన వైపూ అమ్మవైపూ చూస్తూ ఎందుక్కాచో వాలి!.. తను మాట్లాడకుండా బుద్ధ విగ్రహంలా కూర్చుంటే అమ్మ ఆవిడకు వచ్చిన చౌకా గుడ్డలు చింపిస్తుంటే వాళ్ళు వింత వింతగా వింత హేళనగా తన వైపు చూశారు!...

అమ్మ యిదివరకులానే తనొక్కతే వచ్చి తీసుకొచ్చుంటే ఎంత బాగుండేది అని గూడా అనుకున్నాడు తను...వాళ్ళిద్దరూ అలా తనవైపు చూస్తుంటే తనకి కష్టం వేసింది...వెధవది ఆడపిల్లలు స్వయంగా వచ్చి తమకు కావల్సిన బట్టలేవో తామే కొనుక్కుంటుంటే, యుక్తవయసొచ్చి తను అలా కూర్చోవాలంటే కష్టం వెయ్యదా మరి?...

అందుకే తను ఎదురుగుండా వున్న ఓ చౌకాగుడ్డతీసి దాన్ని చౌకాకు చింప మన్నాడు షాపువాళ్ళతో...పాపి ఆ గుడ్డ కోసం ముచ్చట పడ్డట్టున్నాడని ఆవిడ వూరుకో గూడదూ!...

అంతలో కలుగచేసుకుని, 'అదెందుకురా ...ఆ గుడ్డ మన్నదు...అబ్బాయి...గళ్ళకా యీ గుడ్డ చింపు......వాడికి బాగుం టుంది...' అని ఎందుకనాలి?

మీటరు బద్ద ఒక చేతితో, గుడ్డ యింకో చేతితో పట్టుకుని, 'అబ్బాయిగారు చించమంటున్నారు గదండీ...' అంటూ తన వైపు నిర్లక్ష్యంగా ఓ చూపు చూసి, నీర సంగా చేతిలో గుడ్డ వొదిలేసిన షాపు అతడ్ని చూస్తుంటే తన కెంతవమానం గా అనిపించిందో ఆవిడేమన్నా అర్థం చేసు కుందా?...

పైగా, 'కుర్రకుంక. వాడికేం తెలుసు ...' అంటూ ఆవిడ వేరేగుడ్డ చింపి స్తుంటే అమ్మాయిలిద్దరూ తన అసహాయ స్థితికి ఓ చిన్న నవ్వు విసిరేసి ముసిముసిగా నవ్వుకుంటూ కొట్లోంచి వెళుతుంటే నిలు వునా పెట్రోలు పోసి నిప్పంటించినట్లు ఎంతగా దహించుకుపొయ్యాడో ఆవిడేమన్నా గ్రహించగలిగిందా?...

ఆవిడ మర్యాద కాపాడ్డానికని తను కొట్లో మారు మాట్లాడకుండా యిల్లు చేరుకుంటే వెంటనే, 'నువ్వు రాసిన ఉత్తరం చేరింది. అమ్మ వెంటనే విన్నొచ్చి ముహూర్తం పెట్టుకుపొమ్మన్నది...' అని మామయ్యకు వుత్తరం వ్రాయమనీ ఆర్డరు వేస్తే ఎవరు రాస్తారు?...నిజమే రాయ లేదు...అప్పటినుండీ ఆవిడ చెప్పిన పనీ ఏదీ చెయ్యటంలేదు...ఆవిడ కోప్పడింది...ఒకటికి నాలుగుసార్లు చెప్పింది...చివరికి 'అడ్డాల

చెట్టుని ద

నాడు బిడ్డలుగానీ గడ్డాలవాడు బిడ్డలా...' అంటూ సాధించిపోసింది కూడా... అయినా అతను తొంగదల్చుకోలేదు...తన పునికి, తన వ్యక్తిత్వం గుర్తింపబడేదాకా తవితాగి వుండ దల్చుకున్నాడు.

తనసలు బింకంగా వుండటం చూసి మామయ్య దారికొచ్చాడు.. అనుకున్నాడు...

క్రమంగా పొయంత్రమైంది ... రత్నా హోటల్లో కాఫీ తాగి మళ్ళీ వచ్చి కాసేపు అక్కడే కూర్చున్నాడు...చీకటిపడేవేళకు లేచి యింటికి బయలుదేరాడు...

ఇంట్లో మామయ్య కనిపించలేదు. పంపీ కోసం వెతికాడు. అదీ కనిపించలేదు!... మామయ్య తనతో మాట్లాడకుండానే ఎక్కడికి వెళ్ళినట్టు? ఇల్లంతా వెతికాడు... దొడ్లో కొచ్చేసరికి అమ్మ పక్కవాళ్ళతో చెబుతోంది, 'ఇంక పట్టుమని పది రోజులు కూడా లేదు.' అని...అతన్ని చూసి చెప్పడం ఆపేసింది...

రత్నాకు ఆశ్చర్యమేసింది. 'మామయ్య ఏదని' అమ్మనే అడుగుదామనిపించింది...కానీ ఆవిడ ఎరగనట్టు వూరుకున్నప్పుడు తనెందుకు బయటపడాలి... కాళ్ళబేరానికి...రాక ఎక్కడికి పోతాడు?... అనుకుని వూరుకున్నాడు...

ఆ రాత్రి పడుకున్నప్పుడు అనిపించింది ...బహుశా తను ఏ వేళకూ యింటికి రాకపోయ్యేసరికి మళ్ళీ వస్తానేమ్మని వెళ్ళిపోయ్యుంటాడు...పాపం ఆయన కక్కడ బోలెడు పనులయ్యె...కానీలే, మంచిదే .. తనకోసం ఒకటికి రెండుసార్లు తిరుగుతున్నాడు...అనుకొని నవ్వుకున్నాడు...

తెల్లవారి బాగా ఎండెక్కాక మెళుకువ వచ్చింది. కళ్ళు తెరిచాడు ... ఇల్లంతా చిందరవందరగావుంది...ఎవరెవరివో గొంతులు వినబడుతున్నాయి ... అందులో పని చేసే రంగయ్య గొంతు పరిచితమైంది. రత్నా లేచి ముందు హాల్లోకి వచ్చాడు.

ఇసుక సిమెంటు కలిపిన బొచ్చెలు, గడ్డపలుగు. తాపీవాళ్ళు. వాళ్ళమధ్య రంగయ్య ...రత్నా కర్థంకాలేదు. చుట్టూ చూశాడు.

తను గుడ్డలు పెట్టుకునే పెద్దపెట్టె మామూలుగా వుండే చోటులో లేదు. దాన్ని యింకోమూలకు పెట్టారు. రత్నా కంతా అయోమయంగా వుంది...

'నా పెట్టె పక్కడిమండి ఎందుకు కదిలించారు?' రంగయ్య మద్దేశించి అడిగాడు గట్టిగానే...

'గుమ్మానికెదురుగ్గా వుండదని అమ్మగారు కీడ బెట్టమన్నారు.' అన్నాడు రంగయ్య.

'ఎదురుగానీ గిదురుగానీ నా పెట్టె అక్కడే వుండాలి...పెట్టు...వెనకటిచోటనే పెట్టు.' అన్నాడు స్థాయి హెచ్చించి.

'ఏంది బాబుగారో ... అమ్మగారే అట బెట్టమన్నారంటుంటే...'

రత్నాకు ఒళ్ళు మండింది. తన పెట్టె ఎక్కడ వుండాలో నిర్ణయించేది గూడా ఆవిడేనా?...తన్ను తను మర్చిపోయ్యాడు రత్నా...

'అమ్మగారా?... గిమ్మగారా?...' పెద్దగా అంటూనే పెట్టెను ఆ మూలనుండి బలంగా ఒక్క తోపు తోశాడు...

అది కాస్తా అప్పుడే హాల్లో కడుగుపెడుతున్న రత్నా వాళ్ళమ్మ మోకాలికి తగిలింది...'అబ్బా!' అంటూ కూలబడిపోయిందావిడ...ఆవిడ కళ్ళంట నీళ్ళొచ్చాయి... కాలు పట్టుకుని అక్కడే కూర్చుంది.

'అమ్మగారూ!... బాగా తగిలిందా?... 'అయ్యో! నెత్తురు గూడా వస్తోంది...' అంటూ పనివాళ్ళు మూగారు.

ఆ పరిస్థితిలో అమ్మను చూస్తే జాలేసింది రత్నాకు. వెళ్ళి ఆ నెత్తురు తుడిచి మందు వెయ్యాలనిపించింది ... పాపం బాగా గాయమయింది...అనుకున్నాడు... అంతలోకే ... హాఁ నా మనసుకు తగిలిన గాయం ముందు యిదేమంత.. అని సర్ది చెప్పుకుని లోపలికెళ్ళాడు...

ఇల్లంతా కొత్తగా వుంది. ఒకవైపు గోతంలో పోసిపెట్టిన పసుపు కొమ్ములూ, కుంకుమ పొట్లం ... దంతధావనం పూర్తి చేసుకుని వచ్చి గ్లాసులో వున్న కాఫీ తాగాడు.. వంటయింట్లో బుట్టలో వున్న తమలపాకులూ, అరటిపళ్ళూ అతడి అయోమయపరిస్థితిని మరింత ఎక్కువ చేశాయి... హాల్లో ఇంకా మాణిక్యమ్మగారు ... 'కని పెంచీ, ప్రాణాలు వాళ్ళమీద నే పెట్టుకుని బ్రతకడమేగానీ...వాళ్ళకా విశ్వాసంవుంటేగా ......' అంటూ యింకా ఏదో అంటూనే వున్నది

'పెంచాడుట!... పెంచాడు!...పోసి కనకాలే

గొంతు పిసికి చంపెయ్యక పోయ్యారూ!...' కసిగా గొణుక్కుంటూ వాకిట్లో మొక్కలకు నీళ్ళు పొయ్యడం మొదలెట్టాడు. మొక్కలు వడలి వున్నయి. రత్నాకు ఆ మొక్కలు చచ్చిపోతయ్యేమోనని భయం వేసింది. ఏం చెయ్యాలో తోచలేదు. ఎరువు తెచ్చివేస్తే బాగుండుననుకుంటున్నాడు.

ఇంతలోకే యింట్లో అద్దెకున్న వాళ్ళ అమ్మాయి పదేళ్ళ సుధ పరుగెత్తుకుంటూ వచ్చాడు రత్నాను చూడగానే ... సుధకు వాళ్ళక్క మంజులకు యిద్దరికీ రత్నా దగ్గర మంచి చనువు. సుధ నవ్వుతూనే, 'అన్నయ్యా! నీ పెళ్ళికి నన్ను తోడుపెళ్లికొడుకును చేస్తారుట...మరే పిన్నిగారు నాకు కొత్త బట్టలు కుట్టిస్తారట!...మరే అన్నయ్యా!...తోడుపెళ్లికొడుకంటే ఏమిటన్నయ్యా?...'

రత్నా అతడికి జవాబిచ్చే స్థితిలో లేడు. నీళ్ళుపోస్తున్నవాడు ఆగి 'పెళ్ళా?...ఎవరికి?'...' అన్నాడు తెల్లబోతూ.

'అదేం టన్నయ్యా!... తమాషా చేస్తున్నావా? నీ పెళ్ళెప్పుడో కూడా నీకు తెలియదా!...' వెనకాలే వస్తున్న పన్నెండేళ్ళ మంజూ మాటలు రత్నాలో ఆలోచనలు రేపేయి...

'నిజమే మరి! తనకు పెళ్లి!.. తన పెళ్లి ఎప్పుడో తనకు తెలియకుండానే నిశ్చయమైంది!...ఏమిటీ అన్యాయం'... అనుకుందులో నిజమెంత? అబద్ధమెంత?...అది ముందు తేల్చుకోవాలి...అనుకున్నాడు.

వెంటనే 'మంజూ!...' అంటూ దగ్గరకు పిల్చి, 'మా మామయ్య విన్నెప్పుడు వెళ్లిపొయాడు?...' అని అడిగాడు.

'తాంబూలాలు పుచ్చుకోగానే వెళ్లిపొయ్యారుగా...'అంది మంజూ.

'అది సరే...అసలు ముహూర్తం పెట్టుకోడానికి రమ్మని మామయ్యకు ఎవరు రాశారు వుత్తరం?'

'అదేం టన్నయ్యా!.. నీకు తెలికలేదన్న, పిన్నిగారు నాచేత వుత్తరం వ్రాయించిందిగా మామయ్యగారికి!...'

రత్నా జరిగిందంతా విషు షంతో గ్రహించుకున్నాడు :

'అవునుగాని...అన్నయ్యా!...నువ్వు సరోజ వదిన్ని చేసుకోనన్నావుట ఎందుకని?...మా కాలేజీ అమ్మాయి సేవతని చేసుకోవాలనుకున్నావుటగా?... పిన్నిగారు అమ్మతో చెప్పిందిలే...'


రత్నా కళ్ళముందున్న తెర పూర్తిగా తొలగిపోయింది. తన ప్రవర్తనకి అమ్మ ఎటువంటి అర్థం అంటగట్టింది?...ఎటువంటి భయాలను వూహించుకుంది!... చివరికి యీ పిల్లల ముందు కూడా తన భయాలను వెలిబుచ్చి తన్ను లోకువ చేసింది!...ఇప్పుడు తను ఏం చేయ్యాలి?... తన కర్తవ్యమేమిటి?...తనకు తెలియకుండా పెళ్లిముహూర్తం కూడానిశ్చయమైపోయింది ...ఇక యీ యింట్లో తనకున్న స్థానం ఏమిటి?...అమ్మ చేతిలో తను ఓ బొమ్మ మాత్రమేనా?... ఆవిడ కిష్టమైనప్పుడు బొమ్మలపెళ్లి జరిపిస్తుంది!...ఇక యీ యింట్లో శాశ్వతంగా తన విలువ బొమ్మ విలువే అవుతుందా?...

'సరోజ వదినంటే నీకెందుకన్నయ్యా ఇష్టంలేదు?...చక్కగా వుంటుందిటగా?' రత్నా వివర్ణమైన ముఖంచూచి మళ్లీ మంజూ ప్రశ్నించింది.

ఒక్కసారి యితర ఆలోచనలన్నీ పార ద్రోలి మనోనేత్రం ముందు సరోజ రూపం మెదిలింది... సిగ్గులు తీరే బుగ్గల మీద నల్లని కాటుకచుక్క. నచ్చని ఫాల భాగం మీది కళ్యాణపు బొట్టు. ఎర్రని మెత్తని పాదాలకు పూసిన పారాణి... మనోహరమైన అలంకరణలో సిగ్గులపెళ్లికూతురుగా సరోజ రూపం కనిపించగానే రత్నా కోపం మటుమాయమైంది ... దాని స్థానే మధురోహలు ఆక్రమించుకున్నయి... ఇంత త్వరగా సరోజ తనదవుతుందనుకోలేదు. ఇంత త్వరలో తన కోరిక తీరుతుందని, తన కల ఫలిస్తుందని అనుకోనేలేదు! ...ఏమయితేనేం అమ్మకు ఋణపడివున్నాడు. పాపం యింతచేసినా ఆవిడ చేసింది తను కోరిన పిల్లని తనకు చెయ్యాలనేగా?... అనవసరంగా అపార్థం చేసుకున్నాను...అనుకున్నాడో క్షణం...అతడి ఆలోచనలు సడన్‌గా డైరెక్షను మారాయి...కోపంపోయి పాపమన్న భావం కలిగింది. ఏంతకూ రత్నా జవాబివ్వక పొయ్యేసరికి, అతడికి యీ పెళ్లి యిష్టంలేదనే అనుకున్న మంజూ, 'పిన్నిగారికి సరోజ వదినంటే చాలా యిష్టం అన్నయ్యా...'ఇంకోపిల్ల నా కోడలుగా రావడానికి వీల్లేదు అంది...' అని చెప్పింది నువ్వు కావాలన్నా యింకోపిల్లను చేసుకోలేవని హెచ్చరికగా...

ఒకవైపు పోతున్న రత్నా ఆలోచనలు మళ్లీ వెనుకటి డైరెక్షనువైపే మళ్ళాయి .. అంటే తన కిష్టమని కాదా యీపెళ్లి కుదిర్చింది! ... కేవలం ఆవిడకు యింకో పిల్లను కోడలుగా తెచ్చుకోడం యిష్టం లేకనేనా?...ఆవిడకు నచ్చిన పిల్లనే తను ప్రేమించడం చేతనే యీ పెళ్లి జరుగుతోంది!...

రత్నా మళ్లీ ఆలోచనలో పడిపొయ్యాడు. ఛీ!...ఇక యీ రాయన మాట్లాడేట్టు లేడు అనుకుని మంజూ గప్‌చుప్‌గా వెళ్లిపోయింది.



[illegible] ఖర్చం [illegible] [illegible] వాళ్లను చూడ్డానికి.

రత్నా ఏటూ తోచక వేపచెట్టుక్రింద కుర్చీ తీసుకొచ్చి వేసుక్కూర్చున్నాడు. ఇప్పుడు ఏం చెయ్యాలి? ... ఈ పెళ్లి అవిడ యిష్టంప్రకారం జరిగిపోవలసిందేనా? ...తను అవిడ యిష్టప్రకారం అవిడ నిశ్చయించిన ముహూర్తానికి, అవిడ కిష్టమైన పిల్లమెళ్లో తాళి కట్టవలసిందేనా?

కట్టక యిక చేసేదేముంది?... ఎదురు తిరిగితే?.. ఏమని ఎదురు తిరుగుతాడు? పిల్ల నచ్చలేదనా...పెళ్లి యిప్పుడవసరంలేదనా? ... అలా అంటే సబబుగా వుంటుందా?...కాదు. ఇలాంటి కుంటి సాకులు ఎన్నిచెప్పినా అవిడ పట్టు అవిడ నెగ్గించుకోక మానదు...

పోనీ మామయ్యే వచ్చి నన్నడిగితే గానీ యీ పెళ్లి జరగదని పేచీ పెడితే?.. కానీ .. అవిడ ఏనాడు తన మాటకు విలువ ఇచ్చిందని యీ రోజు వింటుందనుకుంటాడు!...పి. యు. సి. లో నాకు సైన్సు గ్రూపు వద్దు. 'ఆర్ట్సు' గ్రూపు తీసుకుంటానంటే విన్నది గనుకనా?...పోనీ అవిడ యిష్టప్రకారమే గ్రూపు తీసుకున్నా మాత్రం?...'మెడిసిన్ సీట్ సోనీ ఆంధ్రలో రాకపోలేపోయింది. [illegible]లో వచ్చిందిగదా. పెళ్లి చదువుకుంటానని' అంటే పోనిచ్చింది గనుకనా?...అవిడ ఒక్కగా నొక్క కొడుకు అవిడ గీసిన నిర్ణయాల పరిధుల్లో గానుగెద్దులా తిరుగుతూ, అవిడ ఆలోచన నీడల్లో ఆశ్రయం పొందుతూ, అవిడ ముచ్చట్లకూ మురిపాలకూ తన యిష్టాల్ని బలిపెడుతూ ఎదురుగా వుండాలయో!... అప్పుడు తను ఎంత పట్టుబట్టాడు!... ఎంత పేచీ పెట్టాడు!...అంత మొండికెత్తి ప్రయాణమైతే, నేను ఏమయ్యో గాయ్యో చూసుకుంటావని బెదిరించె!...

ఒక్కటదనే ఏముంది!...చివరికి భోజనం, బట్టలు, స్నేహితులు అంతా అవిడ యిష్టమే అయ్యో!...ఇలా యీవిడ ముచ్చట్లు తీర్చలేకనే నాన్నగారు స్వర్గస్థులయ్యుంటారు అనిపించింది రత్నాకు...

ఆలోచించగా చివరికి యిప్పుడు ఏమన్నా ప్రయోజనం వుండదనిపించింది రత్నాకు... కాని యీ పెళ్లి సలక్షణంగా జరిగిపోవ [illegible]

చెట్టునీడ

యీ బానిసత్వపు బంధాలను త్రెంచుకోవాలి. తన వునికిని వ్యక్తిత్వాన్ని నిలుపుకోవాలి...అని నిశ్చయించుకున్నాడు.

రెండురోజులు గడిచాయి...

పెళ్లిపనులు జోరుగా జరుగుతున్నాయి. వింత అయిష్టతను ప్రదర్శించుదామని రత్నా అనుకున్నా, వెల్లవేసిన యిల్లు, కూరుతున్న సంభారాలు రత్నాను ఆ శుభ ఘడియకోసం నిరీక్షించేలా చేస్తున్నాయి... నిర్లిప్తంగానే కనుపిస్తున్నా ఆసక్తితో గమనిస్తూనేవున్నాడు...

ఆ రోజు ఆకాశం మబ్బు పట్టివుంది. సాయంత్రంవేళ గూళ్లకు చేరుకుంటున్న పక్షులు వేపచెట్టుమీద సందడిచేస్తున్నాయి. రత్నా మొక్కలకు నీళ్లు పోశాడు. రోజూ రెండుపూటలా ఆ మొక్కలకు నీళ్లు పొయ్యడం అతడి దినచర్యల్లో ఒకటయింది. ఆ మొక్కల ఆకులన్నీ రాలిపోయ్యాయి. ఆకులన్నీ రాలి మళ్లీ చిగురుపెడుతుందని రత్నా నమ్మకం.

నీళ్లు పొయ్యడం అయ్యాక బట్టలు వేసుకున్నాడు రత్నా. తనతో మాటమాత్రం చెప్పకుండా నిశ్చయమైన ముహూర్తానికి, కనీసం శుభలేఖలైనా తన యిష్టప్రకారం వేయించుకోవాలనుకున్నాడు అతడి మిత్రుడు సుందరం శుభలేఖ నమూనా చాలా నచ్చింది రత్నాకు. అతడితో సంప్రదించి ఆ ప్రెస్‌లో ఆర్డరిద్దామని బయలుదేరాడు.

సుందరం చాలా మంచివాడని, తల్లిదండ్రుల మాట జవదాటడని స్నేహితులలో పేరు మోసినవాడు. రత్నాను చూసి కూడా యిరుగూ పొరుగూ, 'మాణిక్యమ్మగారూ!...ఒక్క కొడుకైతేనేం? ... రత్నం లాంటి పిల్లాడు...ఒక్క కొడుకని గారాబం చేయకుండా మంచి శిక్షణతో పెంచారని' అభినందిస్తుండేవారు. ఇవ్వాళ రత్నాకు సుందరం యింటికెళ్లాలంటే సిగ్గువేసింది. ఎప్పుడైనా సుందరం యింటికి వెళ్లడానికి మాత్రమే అనుమతిచ్చేది మాణిక్యాంబగారు.

సుందరం యిల్లు చేరేప్పటికి మెయిన్ హాల్లో పడక్కుర్చీలో సుందరం వాళ్ల నాన్నగారు కన్పించారు రత్నాకు.

'సుందరం యింట్లో వున్నాడాండీ?...' [illegible]ంగా అడిగాడు రత్నా.

'[illegible]?...[illegible] మేగా చేస్తున్న వుద్యోగం... అన్నీమన్నా జేబులా చూడు.' అన్నారు.

ఆయన కంఠంలో ధ్వనించిన విసుగు, ఛీత్కారం విన్న రత్నా విస్తుపోతూ మేడ మీదికి వెళ్లాడు. గదిలో విషణ్ణవదనంతో కిటికీ ఊచ పట్టుకుని శూన్యంలోకి చూస్తున్న సుందరాన్ని చూడగానే ఏదో జరిగివుంటుందని వూహించుకున్నాడు.

అడుగుల చప్పుడుకు యిటు తిరిగిన సుందరంతో, 'ఏమిటి సుందరం మీ నాన్నగారు చాలా కోపంగా వున్నట్లున్నారు?' అన్నాడు.

'పెద్దవాళ్లంటే కోపాలేం తక్కువ' అసహ్యం, ఆక్రోశం మిళితమైన స్వరంతో అన్నాడు సుందరం.

'ఏమీ మీ కోపాలు కాదుగాని మధ్య నన్ను చంపుతున్నారేరా? నే వెళతాను. మళ్లొస్తాలే...' అన్న రత్నాతో.

'కూర్చో రత్నా... ఈ అభాగ్యుడిని చూసి నీకూ అసహ్యం కలిగిందా?.. లేక నాతో మాట్లాడ్డానికి నీకూ మా నాన్నగారి పర్మిషను కావాలా?...'

'అసలేం జరిగింది సుందరం?.. [illegible]షిగా మాట్లాడుతున్నావ్?..'

'ఏం లేదు రత్నా. ఇవ్వాళ నా భార్య స్నేహితురాండ్రెవరో వచ్చారు ఎప్పుడో క్లాసుమేట్సుట. ఈ వూళ్లో కాలేజీలో చదువుతూ యిక్కడుందని తెలిస్తే చూడ్డానికి వచ్చారు. 'పెళ్లికి కూడా రాలేదు. కాఫీ టిఫిను యివ్వకపోతే బాగుండదు. ఇంట్లో చేద్దామంటే సరుకు లేవి లేవన్నారు అత్తగారు. మీ దగ్గరేమన్నా డబ్బులుంటే హోటలునుండి తెప్పిపెట్టండి.' అని అడిగింది మా ఆవిడ నన్ను...సమయానికి నాన్నగారు బాంకిలో వెయ్యమని యిచ్చిన డబ్బు దగ్గరుంటే, అందులోంచి పెట్టి పట్టుకొచ్చాను ... సరిగ్గా అప్పుడే కాఫీ టిఫిను యిస్తోంది. మా నాన్నగారు వచ్చారు. వచ్చీరావడమే, 'ఎవరు వీళ్లంతా? అడ్డమైన వాళ్లందర్నీ యింట్లోకి చేర్చడమే...పైగా కాఫీలు, టిఫిన్లు...ఎవరు తెచ్చారు వీటినన్నిటినీ?...'అంటూ పెద్దగా కేకలెయ్యడం మొదలెట్టారు.

'మా ఆవిడ నిలువునా కొయ్యబారి [illegible] నిలబడిపోయింది. నేను వచ్చినన్ని,

[illegible] అన్నారు వాళ్ళందరిముందరా... స్నేహితులొకరికి మంచి సంబంధం దొరికిందని, గొప్పింటి కోడలైందని సంతోషిస్తున్న వాళ్ళ స్నేహితులందరంతా దిగ్భ్రాంతులైయ్యారు. కాఫీ కూడా తీసుకోకుండా వాళ్ళు వెళ్ళిపోతుంటే మా ఆవిడ ఏడవడం కాదు నాకు తల కొట్టేసినట్లయింది రత్నా...

'తాళి కట్టినందుకు ఏ రోజూ కోడ పూలు తేలేకపోయినా, సరదాగా ఓ సినిమా అని ఏమీ లేకపోయినా కనీసం నలుగురి ముందూ తన పరువైనా కాపాడలేక పోయ్యాను...అసలు యీ పెళ్ళి నేను కావాలన్నానా?...ఉద్యోగందొరికేదాకా పెళ్ళి ప్రయత్నాలు చెయ్యొద్దని ఎంత చెప్పినప్పుడు! అప్పుడేమో పెద్దవాళ్ళమాట కాదంటావా?...తీరా మేము మాట యిచ్చాక పరువుతీస్తావా?' అన్నారు.. తీరా యిప్పుడే మంటున్నారు?.. ఉద్యోగం లేదు సద్యోగం లేదు అని ఎంత చులకనగా మాట్లాడుతున్నారు!...'

రత్నా రాతిబొమ్మలా వింటూ కూర్చున్నాడు. అతని మనసులో సమసిపోయిందనుకున్న అలజడి మళ్ళీ ప్రారంభమైంది ఒక కొలిక్కి వచ్చాయనుకున్న నిశ్చయాలు మళ్ళీ తిరుగదోడినయి...

'రత్నా తన మాటలు నమ్మలేక తెల్లబోయ్యాడనుకున్న సుందరం, 'నిజం రత్నా!...నా బాధ నీ కర్థంకాదు...చివరికి చచ్చిపోయినా బాగుండునని దేముళ్ళకు మొక్కుకుంటున్నాను...బహుశా ఆ దేముడు కూడా మా నాన్నగారు పర్మిషను యిస్తేగాని నన్ను చంపడేమో!...' పూడిపోయిన గొంతుతో, ఏడవలేక నవ్వుతూ అన్నాడు సుందరం.

రత్నా కళ్ళలో అశ్రువులు చిందాయి. నా మనసుకు 'టేపు రికార్డులా మాట్లాడుతున్నాడే సుందరం...' అనుకున్నాడు.

'మాట మాట్లాడితే భార్య చేతిలో కీలుబొమ్మనైపొయ్యానని విరుచుకుపడతారు... నిజమే మరి...నువు చెప్పు రత్నా ... చిన్నప్పటినుండి ఏనాడైనా నన్ను స్వతంత్రంగా ఆలోచించుకోనిచ్చారా?...తప్పేదో ఒప్పేదో, మంచేదో చెడేదో యోచించడ మనేది నేర్పారా?...శారీరకంగా ఎదగనిచ్చారు గాని [illegible] ఎదగనిచ్చారా?...ఇప్పుడు [illegible] పెళ్ళయ్యాకంటే ఏమిటి తప్పు?... ఇన్నాళ్ళూ వాళ్ళ నీడలో వుండమన్నారు. ఇప్పుడు ఆవిడ చెప్పినట్లు వింటున్నాను...' సుందరం అంటూండగానే రాజా వచ్చాడు.

'హలో! సుందర్!.. అరే రత్నా కూడా యిక్కడే వున్నాడే!...నేను వైజాగ్ వెళ్తున్నాను. మీతో చెప్పిపోదామని వచ్చాను... నాకేమో వాల్తేరులో ఎమ్మెస్సీలో సీటు వచ్చింది...మెడిసిన్‌లో కూడా సీటు వచ్చింది.. నాన్నగారు కూడా 'మెడిసిన్‌లో చేరితే చేరు నీ యిష్టం' అన్నారు గానీ...నాకేమో ఎమ్మెస్సీ చెయ్యాలనివుంది...రాత్రికే వెళ్ళుతున్నాను...సో గుడ్‌బై...' అని చెప్పేసి రాజా వెళ్ళిపోయ్యాడు.

'రాజా ఎంతదృష్టవంతుడో...'

సుందరం ఏమిటి రత్నా గూడా అదే అనుకున్నాడు మనసులో. రాజాకు వాళ్ళ నాన్నగారు తగినంత స్వేచ్ఛ యిచ్చారు. ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోకుండా సక్రమంగా ఆలోచించడం, సరైన నిర్ణయాలు తీసుకోడంలో గూడ తరిఫీదు యిచ్చారు.


రత్నా వచ్చినపని మర్చిపోయికాదు కావాలనే శుభలేఖ విషయం అడగకుండా లేచివచ్చాడు. దారిలో అఘాటుగా వాన వచ్చింది. అనుకోకుండా వెళ్ళి చెట్టునీడన నిలబడ్డాడు రత్నా. సడన్‌గా గుర్తువచ్చింది. తను చెట్టునీడలో వున్నానని...ఇక అక్కడ నిలవ బుద్ధి పుట్టలేదు. వానలో తడుస్తూనే యిల్లు చేరాడు...

వాకిట్లో వేపచెట్టు కనిపించగానే కసి పుట్టుకొచ్చింది. వాన కొంత తగ్గగానే గొడ్డలిపట్టుకు చెట్టెక్కాడు. కొమ్మకొట్టబోతున్న రత్నాను చూసి సావిత్రమ్మగారు పరుగెత్తుకుంటూ వచ్చింది. 'అయ్యయ్యో! ఇదేంపనిరా?...శుభమా అంటూ పెళ్ళిమిటి?...పచ్చనిచెట్టు కొట్టడమేమిటి?... దిగు ముందు' అంటూ...ఇంట్లో పని వాళ్ళు యిరుగూ పొరుగూ అంతా వచ్చారు. బలవంతాన రత్నాను ఆ ప్రయత్నంనుండి విరమింపజేశారు...

రత్నా మనసులో అగ్నిపర్వతాలు బద్దలవుతున్నాయి...తన బ్రతుకు కూడా సుందరం బ్రతుకులానే తయారవుతుందా?... మానసికంగా తనొక్కడే అనుభవిస్తున్న చిత్రవధను సరోజ కూడా అనుభవించాల్సివుంటుందా?...చివరికి భార్య ముందు కూడా అవమానం భరించాల్సివుంటుందా?...వద్దు సుందరంలాంటి జీవితం తన కొద్దు... సుందరం భార్యలా సరోజ కూడా తన అసమర్థతను చూసి వెక్కిరిస్తుంటే తను భరించలేడు. తన సరోజ కూడా అవమానాన్ని భరించలేక నిస్సహాయంగా, దీనంగా తన వైపు చూస్తుంటె భరించలేడు...

అయినా సరా...ముద్దుల మేనగోడలు గదా...అమ్మ అలా ప్రవర్తించదేమో లే...అని సరిపెట్టుకోజూచాడు రత్నా...జాగ లోకే అనుకున్నాడు. నేను మాత్రం ఒక్కగానొక్క కొడుకు నేగా...ఏల్లేదు...ఈ పెళ్ళి జరగడానికి వీల్లేదు.

అతడిలో ఏదో నిశ్చయంలాంటిది రేగింది.. తీవ్రమైన అలజడి బయలుదేరింది. పెను తుఫానులో అల్లకల్లోలంగావున్న సముద్రంలా వుంది అతడి మనస్థితి..ఆ అల్లకల్లోలంలో ఆలోచనలు వుక్కిరిబిక్కిరవుతున్నాయి.. ఈ బంధాలు తెంచుకుని బయటపడ్డాకనే పెళ్ళి



చెట్టునీడ

చేసుకోవాలనే నిశ్చయానికి వచ్చాడు.

కానీ ఇలా పెళ్ళి ఆగాలంటే ఏం చెయ్యాలి? ... అమ్మకు ఎదురు తిరిగి పోట్లాడితే... కానీ...తను ఆవిడ మొఖం చూస్తూ అసలు పోట్లాడగలడా? ఇన్నాళ్ళూ ఎంత కోపమొచ్చినా తప్పుకు తిరిగాడే కానీ ఎదుటపడి ఏనాడూ పోట్లాడలేక పోయ్యాడు...ఒక్క పరుషవాక్యం పలుకలేడు. ఇప్పుడు ఎదురు తిరిగి తను తగువులాడితే నలుగురూ ఏమంటారు?...అయితే ఏం చెయ్యాలి?...ఏ విధంగా తన ప్రాణం నిలబెట్టుకోవాలి?...

ఆ రాత్రంతా అతడికి నిద్రలేదు... అర్ధరాత్రి ఎప్పుడో కునుకు తీస్తే కలలో సరోజ కన్పించింది...అతి దీనంగా ఏదో అర్థిస్తున్నట్లుంది...రత్నా చివాలున లేచి కూచున్నాడు...అతడికి సరోజను తల్చుకుంటే జాలి కలిగింది. రెండునెలల క్రితం సంఘటన జ్ఞాపకం వచ్చింది...

ఎండాకాలం సెలవులకు రత్నా మామయ్యగారి వూరి వెళ్ళాడు. ఓనాటి సాయంత్రం తెల్లని పాము కుబుసంలాంటి చీరలో, తలలో విచ్చుతున్న మల్లెలతో భూమిమీద విహరించడానికి వచ్చిన దేవతలా వున్న సరోజను చూసి హద్దులు మర్చిపోయ్యాడు రత్నా. సరోజ అతడ్ని వారించలేదు. మనసుతోబాటు తనువును గూడా నిస్సంకోచంగా అర్పించింది...

ఆ సంఘటన గుర్తు రాగానే రత్నా నిర్ణయాలు మళ్ళీ సడలిపోయ్యాయి... ఛీ! తనెంత ద్రోహం తల పెట్టాడు!... ఏది ఏమైనా తను సరోజకు అన్యాయం చెయ్యలేడు...ఈ పెళ్ళి జరిగిపోనీ...తన సరోజ వచ్చాకనే తేల్చుకుంటాను...అనుకున్నాడు... ఆ తర్వాత నిశ్చింతగా నిద్రపోయ్యాడు...

తెల్లవారింది. రత్నా యథాప్రకారం మొక్కలకు నీళ్ళు పొయ్యడానికి వచ్చాడు... మొక్కలు ఎండిపోయినయి...వచ్చి అవేది ఎక్కడా కనుపించటంలేదు...రత్నా నిలువునా క్రుంగిపోయ్యాడు...సరిగ్గా అదేసమయానికి సుందరం వాళ్ళ నాన్నగారు వచ్చి గేటు దగ్గర నిలబడి పిల్చారు...

'ఏమోయ్! ... మా సుందరం ఏమన్నా వచ్చాడా మీ యింటికి...' అని అడిగారు. అయినా ఆందోళన అర్థంకాక 'లేదండీ, ఎందుకూ?' అని అడిగాడు...

'నిన్న సాయంత్రం [illegible]

వీటో వెళ్ళాడు...రాత్రి భోజనానికి రాలేదు. ఇంతదాకా అంతులేదు ... దగ్గర డబ్బు కూడా ఏమీలేదు...' అంటూనే వెళ్ళిపొయ్యారు...

ఎంత పనిచేశావ్ సుందరం!...అనుకున్నాడు రత్నా...కన్న తల్లిదండ్రుల్ని కట్టుకున్న భార్యని వదిలి ఎలా వెళ్ళిపోగలిగావ్?... అవును అందరూ తనలాంటి పిరికిపందలుంటారా?...ఓహ్! సుందరం! ... నువ్వు భార్యకంటె స్వేచ్ఛ ఎక్కువనుకున్నావు... కానీ తను? ... సరోజ కోసం జీవితాంతం బానిసత్వానికి ఒప్పుకోబోతున్నాడు...కానీ... జీవితాంతం తను అసమర్థుడిలా ఎందుకుంటాడు?...సరోజ రాగానే తన వ్యక్తిత్వం తను నిలబెట్టుకుంటాడు ... ఓరి పిచ్చి దద్దమ్మా!.. భార్య వచ్చాక నువ్వు నిజంగానే బానిసవయిపోతావు...నీకా వుద్యోగం దొరకలేదు...నువ్వు ఏం చెయ్యబోయినా నీతోబాటు మరో ప్రాణిని బాధ పెట్టాల్సి వుంటుంది...మీ నాన్న దానదమన వినిమయ విక్రయాది సర్వహక్కులతో ఆస్తి అంతా మీ అమ్మపేర వ్రాసిపోయే... అప్పుడు నీ గతి ఏమిటి?...ఆవిడ కోరుకున్న పెళ్ళి జరిగాక యిక మీ అమ్మ నీ మాట వినడమనేది కల్ల...నీకు సుందరం బ్రతుకే గతి ... అంటూ హెచ్చరించింది మనస్సు...

మరి సరోజ సంగతి?...సరోజ ఎప్పటికీ నీదే...సరోజ యీనాటికే కాదు ఏనాటికీ యింకోర్ని పెళ్ళి చేసుకోదు ... అందుకని నువ్వు ముందు మనిషివనిపించుకో...కీలుబొమ్మని కానని ఋజువు చేసుకో...తర్వాత తోడు మనిషిని తెచ్చుకో...అంది మనసు... రత్నా ఇక ఆలోచించలేకపోయ్యాడు ... తల పట్టుకు కూర్చున్నాడు...పిచ్చిగా వుంటే పేపరు తీశాడు.

'ఒరేయ్ రాముడూ!...నువ్వు చెప్పినట్లే వింటాము...నీ యిష్టప్రకారమే చేస్తాము. నువ్వు వెంటనే యింటికిరా...మీ అమ్మ నీకోసం బెంగపెట్టుకుంది...ఇట్లు మీ నాన్న...' రత్నా యువకరక్తం పొంగింది...

[illegible]

కున్నాడు...[illegible] డబ్బు తీసుకోడం యిదే మొదటిసారి... బీరువాలో వున్న రెండువేలూ తీసి జేబులో పెట్టుకున్నాడు ... ఒకసారి మళ్ళీ వెళ్ళి అమ్మను చూసివచ్చాడు...చివరికి ఏదో ఆలోచించి గబగబా బయటికి వెళ్ళిపొయ్యాడు...

కొన్ని శతాబ్దాలు పరదాస్యంలో వుండి ఒక్కసారిగా ప్రజాస్వామ్యం లభించినట్లు ఓటు విలువ తెలియనివాడికి ఓటు హక్కు యిచ్చినట్లుగా వుంది రత్నా పరిస్థితి... హైదరాబాద్ మహా నగరంలో డబ్బుతో కొనుక్కోగల్గిన ఆనందాలన్నిటినీ అనుభవించాడు. రోజులు గడవడమే తెలియలేదు...

తలోపున పేపర్లో ఆశించిన ప్రకటనలేవీ కన్పించలేదు...అమ్మ పంపిన మనుషులెవ్వరూ కలియలేదు...మామయ్య వెతుకుతున్న జాడలూ కన్పించలేదు ... ఒకరోజు హైకోర్టు దగ్గర మామయ్య వాళ్ళ వూరి మనిషి కన్పించాడు... 'అనుకున్న ముహూర్తానికి పెళ్ళి జరిపిస్తానని మీ మామయ్య సంబంధాలు వెతుకుతున్నా'డని చెప్పాడు.

రత్నాకు లోకం తల్లక్రిందులయినట్లుగా వుంది. ఇక లాభంలేదని సరాసరి మామయ్యగారి వూరు బయల్దేరాడు...

తెల్లవారితే ముహూర్తం...ఉదయం ఏడు గంటలవేళప్పుడు బండిదిగి సరాసరి యింటిదారి పట్టాడు ... ఇంటిముందు పందిరి చూసేసరికి అతడి కాళ్ళు చల్లబడ్డయి... భగవాన్!...తన సరోజ పరాయిదై పోతోందా? .. లేని ఓపిక తెచ్చుకుని గబగబా అడుగులేశాడు...

పందిట్లో మధురమైన సన్నాయి కిబదులు ఏడుపులు వినబడుతున్నయి...పెళ్ళి యిల్లులా కాదు ప్రేత గృహంలా వుంటది...

'ఎంత అఘాయిత్యం చేసిందమ్మా!...' పందిట్లో ఓ ఆవిడ విస్తుపోతోంది...

'ఆఁ చెయ్యకేం చేస్తుంది!...ఆ పిల్ల అతగాడ్ని తప్ప చేసుకోనని ఖచ్చితంగా చెబుతుంటే ఆ తండ్రి పంతంగా యింకో సంబంధం తెచ్చె!...'

'అసలు సంగతి అది కాదు... ఆ పిల్లకు నెల తప్పిందిట...'

[illegible] ...' అంటూ... ●

వారఫలం

5-1-68 శుక్రవారం మొదలు
11-1-68 గురువారం వరకు

మేషం: వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది సాంఘిక కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం వ్యాపారంలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారల్లో అధిక వ్యయం జరుగుతుంది. అనుకూల వార్తలను వింటారు.

మిథునం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సాహిత్య కళా రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

కర్కాటకం ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారల్లో అనుకూలత లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయుగలరు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. బంధువులకు సహాయం చేస్తారు.

సింహం. లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి యేర్పడుతుంది. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలివేయడం మంచిది. వారం మధ్యలో అన్ని వ్యవహారల్లోను అనుకూలత లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. సంతోషకరమైన వార్తలను వింటారు.

కన్య. ఫలితం మాట యెలాగ ఉన్నా, ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరుతుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. వారం మధ్యలో అనుకోని చికాకులకు గురి కాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళన కలుగుతుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. అధికవ్యయం జరుగుతుంది.

తుల: వృత్తి వ్యాపారాల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల ఎంపలనం పెరుగుతుంది. ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఉద్యోగంలో అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.

వృశ్చికం ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల ముందు కూడా ఉపయోగం ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు మీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయుడం తగదు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

ధనుస్సు: కొన్నివ్యవహారాల్లో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. వృత్తిలో శ్రమ మీద అనుకూలతను సాధించగలరు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణించగలదు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతానానికి విద్యాసంతోషాలు లభిస్తాయి.

మకరం: వ్యాపార విస్తరణ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విలాసవస్తువులు కొంటారు.


కుంభం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయుగలరు. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం: మీ ఆత్మవిశ్వాసమే అన్నివ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలదు రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించగలదు. పెద్దవారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

—మహేశ్



ఇది సమయం కాదు

కొలకలూరి



[illegible]

[illegible] అనిపించింది.

స్టేషన్ ఎంతో మారిపోయింది. అంతా కొత్తగా వుంది. ఆ మార్పు మధుకు నచ్చలేదు. పూర్వం ఎలా వుండే దిప్పుడూ అలాగే వుంటుందని [illegible] ఆశతో చూస్తే [illegible] ఎంతలో ఎంత మార్పు.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

పిల్లలు ఏవూరు అయినా తీసుకుపోయి చూపించమంటారు. గుంటూరు సినిమా అంటే మధుకు ఎంత ఆశో, అంత నిరాశకూడా వుంది.

ఒక వేలయినా వుంటావు గదరా అని అడిగితే పేలుండని వదిరోజా లుంటావని మధు చెప్పాడు.

కోడళ్ళి పిల్లల్ని తీసుకు రాలేదేమని అడిగితే, వాళ్ళ ఆరు నెలల క్రితమే వచ్చిపోవటం, ఆమె నిండు నెలలతో వుండటం చెప్పి, ఒంటరిగా అవస్థ పడుతుంది. వీలయినంత త్వరగా వెళ్ళి పోవాలంటూ ఏకరువు పెట్టాడు మధు.

వాసు, రాజా, మూర్తి ఇంకా ఎందరో స్నేహితులు. పూర్వం ప్రతి సాయంకాలం అందరూ ఎక్కడో ఒకచోట కలుసుకొని సరదాగా తిరిగేవాళ్ళు. ఇప్పుడూ వాళ్ళంతా గుంటూరులోనే వున్నారు. అయితే మును పటిలాగా వాళ్ళకు సాయంకాలం తీరుబడిగా తిరగటానికి అవకాశం లేదు.

అందరూ పెళ్ళిళ్ళు చేసుకొన్నారు. కాపురాలు ఏర్పడ్డాయి. కుటుంబ పరిస్థితులు, అవకాశాలు, గొడవలు వాళ్ళను కదలనివ్వటం లేదు. యువకులుగా వున్నప్పుడు చేతినిండా స్వేచ్ఛ, కాళ్ళనిండా ఓపిక. సాయంకాలం అంతా ఖాళీ!

ఇప్పుడు బరువు బాధ్యతల మధ్య, తమ సంసారాలు తాము దిద్దుకొనే గృహస్థులు వాళ్ళు. రెండు రోజుల్లోనే హృదయంలో మైత్రీభావం చెక్కు చెదరకుండ వున్నా, సరదాగా కాలక్షేపానికి వాళ్ళు సుముఖంగా లేరని, మునుపటి జీవితం మిత్రులతో, రోడ్డుమీద, సినిమా హాళ్ళలో, కాఫీ హోటళ్ళలో గడపే దశ తొలగిపోయిందని తెలిసి బాధ పడ్డాడు మధు.

కాలేజీకి పోతే విద్యార్థుల్లో తెలిసిన వాళ్ళు ఒకళ్ళూ లేరు. అంతా కొత్త వాళ్ళు. ఆ రోజుల్లో చదువుకొన్న అందరూ, దాదాపు చాలామంది జీవితాలలో ప్రవేశించారు. ఇప్పుడు విద్యార్థులకు తనెవరో ఏమీ తెలియదు.

స్టాఫ్ రూంలో రాజా వున్నాడు. వాణ్ణి పలకరిస్తుంటే ఓ యువకుడు 'నమస్కారం సార్' అంటూ వచ్చాడు. అతన్ని చూచిన గుర్తు లేదు.

'నేను మీ స్టూడెంట్‌ను సార్ ఏనిమిదేళ్ళ క్రితం ఇక్కడే పి. యు. సి చదివాను'

మధుకు గుర్తు రాలేదు. అయినా,

'ఇప్పుడేం చేస్తున్నావు మరి'

'రెండేళ్ళ క్రితం ఇక్కడే లెక్చరరుగా చేరాను సార్.'

మధుకు ఎంతో సంతోషమయింది. కులాసాగా వాళ్ళ క్షేమ కబుర్లు చెప్పు కొన్నాక అతను వెళ్ళిపోయాడు.

స్టాఫ్‌రూంలోంచి బైటికి చూస్తుంటే ఎంతో తృప్తి కలిగింది. ఏనిమిదేళ్ళ క్రితం రెండు సంవత్సరాలు తను ఆ కాలేజీలో లెక్చరరుగా పనిచేశాడు. అప్పుడు నాటిన చెట్లు ఇప్పుడు పెరిగి పెద్దయింది. రాత్రి కురిసిన మంచుబిందువులు ఆకుల మీద నిలిచి అలాగే వున్నాయి. వాటి మీద పడి సూర్యకిరణాలు మెరుస్తున్నాయి.

'ఆమె తెలుసురా నీకు'

రాజా అడిగాడు.

'ఎవరామె!'

'అటుచూడు'

చూస్తూ వుండగానే వృద్ధురాలు ఒకామె లోపలికి పోయింది. సరిగ్గా చూడలేదు.

'ఎవరామె?' మధు ప్రశ్నించాడు.

'లిల్లీ టీచర్ రా'

'ఆమె ఇప్పుడేం చేస్తుంది.

'లెక్చరరు!'

'నిజమే!'

'ఆ! ప్రయివేటుగా ఎం. ఏ. పరీక్షకు కట్టింది. పాసయి ఇక్కడ చేరింది.'

మధుకు ఎందుకో ఎక్కడలేని సంతోషం కలిగింది. ఆమె హైస్కూలు టీచరు. మధు ఆమె దగ్గర చదువు కొన్నాడు.

'ఆమెను పలకరిస్తానురా'

'పద!'

ఇద్దరూ లేడీ స్టాఫ్ మెంబర్సు రూంకు పోయారు.

'నమస్కారం టీచర్'

'ఎవరు నాయనా!'

'నేనండీ!' మధు పరిచయం చేసు కొన్నాడు.

'ఏన్నాళ్ళకు నాయనా చిన్నావు, ఏం కలెక్టర్ కదూ ఉద్యోగం, బాగుందా' భార్యా పిల్లలు ఆరోగ్యంగా వున్నారా కుశల ప్రశ్నలు వేస్తూనే వున్నాయి.

మధు ప్రక్కనున్న మాలతిని చూసి క్షణం నేను స్తంభించి పోయాడు. మళ్ళీ తేరుకొన్నాడు.

'బాగున్నారండీ!'

ఆమె పలకలేదు.

లిల్లీ టీచర్ మాలతికి అట్లా 'మిమ్మల్నే' అంది.

'ఆఁ! ఏమిటి! బాగున్నాను'

ముఖం వాల్చుకొనే జవాబు చెప్పింది.

మధు టీచర్‌తో 'మీ పెద్దబ్బాయి ఏం చేస్తున్నాడండీ.'

'వాడా నాయనా, హైద్రాబాదులో ఉద్యోగం. వాడికొక కొడుకు. కోడలు అంతమంచిదికాదు నాయనా. మనమరాలు కావాలంటే మనుమలే కంది. అది తెలియదూ! పెద్దమ్మాయి, మాచెర్లలో వుంది. మొన్నే పెళ్ళయింది. అతను నాగార్జునసాగర్‌లో ఇంజనీరు. హాయిగా వున్నారు. మొన్న సెలవుల్లో వెళ్ళి వచ్చాను. మీ అత్తగారిది ఏవూరు అన్నావు?

'ఓ మవరం!'

'ఆఁ! ఎవరో చెప్పారు. మాలతి అనుకొంటాను. ఏమమ్మా నువ్వేనా?'

'అవునండి!'

మధు మాలతితో 'మీకు అమ్మాయి అబ్బాయికదండీ!'

'అవును!'

'బాగున్నారా?'

ఆఁ!'

'ఆయనకు రాజమండ్రిలో కదూ ఉద్యోగం.'

'అవును. ఇప్పుడిక్కడే వున్నారు.'

రాజా మౌనంగా కూర్చున్నాడు.

మధు టీచర్‌తో 'ఆయన రిటైరు అయ్యారుకదండీ!'

'అవున్నాయనా! రెండేళ్ళయింది. కొంచెం చూపు తగ్గింది. అయితే ఏం సినిమాలు చూడటం మాత్రం మాన లేదు.'

'టీచర్‌తో మాట్లాడుతున్నంతసేపు

ముఖంలోకి చూస్తున్న మాలతి, రాజా నవ్వటతో మధు ముఖం ఎత్తేసరికి తల వాల్చేసుకొంది.

'టీచర్‌గారికి మాష్టారిమీద ఇంకా కోపమేరా.'

'చూడు నాయనా రాజా ఎలా మాట్లాడుతాడో, ఆయన్ను సినిమా కు వద్దని అన్నానా, ఈ సినిమాలు చూచి చూచి కళ్ళు పోగొట్టుకొన్నా నన్నాను. అదిసరే నాయనా పసిపిల్ల లయినా వారానికి రెండుసార్లు సినీమాకు పోతారా! ఈయనమాత్రం కచ్చితంగా రెండుసార్లు పోవలసిందే! అన్నం తినటం ఎంతమామూలో, అత్యవసరమో ఆయనకు సినిమా అంత!'

రాజా మళ్ళీ నవ్వాడు.

మాలతిమాత్రం తలఎత్తలేదు.

మధు 'వస్తామండి' అంటే 'ఇంటికి రా నాయనా ఆయన సంతోషిస్తారు. నీ సంగతి ఎప్పుడూ తలుచుకొంటూ వుంటారు. రాజా, మధును తీసురా!'

'అలాగేనండి.'

వాళ్ళిద్దరూ వచ్చేస్తుంటే టీచర్ చాలా తృప్తిగా కనిపించింది. మాలతి కళ్ళుమాత్రం తడికావటం మధు గమనించాడు.

'ఏమిటిరా అలా వున్నావు' రాజా ప్రశ్నిస్తే ఏంలేదని జవాబు చెప్పాడు మధు. అతని మనస్సంతా అదోమాదిరిగా చికాకు అయిపోయింది.

కేఫ్టీరియాలో కాఫీ తాగుతున్న

ఇది సమయం కాదు

ప్పుడు, మధుకు ఆ కాలేజీలో ఇంటర్ చదువుతున్నప్పుడు సంఘటనలు ఒకటి రెండు శిలగా హృదయంలో కదిలాయి.

మాలతి క్లాసుమేటు. లాబొరేటరీలో ఆ రోజు ఆమెతో మాట్లాడాడు. ఆవేళ సీనియర్సుకు సెండాఫ్ పార్టీ అయి పోయిం తర్వాత, కళ్ళీ నమిలి ఎరుపెక్కిన పెదాలతో నిలబడ్డ ఆమె, ఫేన్‌గారికి కొట్టుకుపోతుందేమో నన్నంత సన్నగా లతలాగా వూగిపోతూ వున్నామె మధు మనఃఫలకం నుంచి తొలగిపోలేదు.

హైస్కూలులో అతిసామాన్య విద్యార్థి మధు కాలేజీలో బ్రిలియంట్ స్టూడెంట్ కావటానికి కారణం మాలతి. ఆమెకంటే ఎక్కువ మార్కులు రావాలనే అతని పట్టుదల.

అతనికి ఆమె కనిపించటం ఆ రెండేళ్ళు ఎంతో ఉత్సాహకారణం. ఆమె ఆ సంవత్సరాలలో కాలేజీలో చదవకపోతే, తను ఎప్పటిలాగా మామూలు విద్యార్థిలాగానే, వుండిపోయే వాడినని అనుకొంటాడు.

ఆమె తప్పిపోవటంతో, ఆమె మీద కసితో, ఎం. ఎస్సి. మంచి రికార్డుతో పాసయ్యాననుకొంటాడు. మధు ఎప్పుడు ఏం చదువుకొంటున్నా, మాలతి వెలుగులాగా, నీడలాగో అతని గదిలో సంచరించినట్లుగా అయ్యేది. ఆమె కంటే అధికుణ్ణని, ఆమె అనుకోవాలి అనే అనుకొనేవాడు. అందుకు తన సామర్థ్యం విద్యా విషయంగానే వుంటుందని తన నమ్మకం. ఆ భావం మాత్రమే కాదు, ఆమె మీద కోపం రావటానికి కూడా ఒక్కటే కారణం.

ఇంటర్ పూర్తి అయిన సెలవుల్లో ఆమెకు ఎన్నో ఉత్తరాలు వ్రాశాడు. ఒక్కదానికి ఆమె జవాబు వ్రాయలేదు. ఎంతో బాధపడేవాడు. చివరికి ఆమె ఉత్తరం వ్రాసింది.

'బుద్ధి వుంటే ఉత్తరాలు వ్రాయవద్దు!' మధు విపరీతంగా బాధపడిపోయాడు. బుద్ధి వుందని నిరూపించుకున్నాడు.

అయితే ఆమె పలకరించ వద్దు అనలేదు కాబట్టి చలాసార్లు పనిగట్టుకొని ఆమెను పలకరించ బోయాడు.

రెండుసార్లు పలకలేదు. మూడోసారి, మాత్రం కఠినంగా చెప్పింది.

'బుద్ధి వుంటే నన్ను పలకరించవద్దు!'

ఆమెను పలకరించలేదు ఆపైన ఎప్పుడూ! ఆమెను చూడ దే ఉండలేక పోయేవాడు. వీలుకలిగినప్పుడు ఎక్కడ్నుంచో ఆమెను చూస్తూ నిలబడి పోయేవాడు.

అదీ ఆమెకు చిరాకు కలిగించింది. ఒకరోజు పిలిచి చెప్పింది.


'బుద్ధి వుంటే నన్ను చూడకు. నాకు కనబడకు'

ఏడ్చి ఏడ్చి గుండె పీరుగారి, అతనిలో ప్రతీకారం వంటిది తల ఎత్తింది. అదే కసి! అదే కోపం! అయితే అతనిలో మార్పువల్ల ఆమెకు ఏ కష్టం కలగలేదు. అతనికి లాభం కలిగింది.

ప్రేమించటం అంత తెలివితక్కువ జీవితంలో ఏమీ వుండదనిపించింది.

ఒరేళ్ళక్రితం, కాలేజీ లెక్చరరు ఉద్యోగం మానేసి, కలకత్తాలో సీనియర్ సైంటిఫిక్ ఆఫీసరుగాచేరిన కొద్దిరోజులకు, పెళ్ళి సంబంధం ఖాయంచేసి, అమ్మ రమ్మని వ్రాసినప్పుడు — పిల్లను చూడటానికి బయలుదేరేముందు, ఎవరో వ్రాసిన ఉత్తరం వచ్చింది.

ఆ లేఖలో మాలతి నీతో మాట్లాడ దలచుకొంటుందని, ఎప్పుడు అయిన



ఇది సహాయం కాదు

దేరుతూవుంది శేఖ వ్రాయమని ఉంది.

మాలతి ఎవరిచేతో అలా వ్రాయించటం మధుకు నచ్చలేదు. ఆమె వ్రాస్తే ఎంత బాగుండేది అనుకొన్నాడు.

శ్రీమవరం పోయి, ఆమెను చూచి, గుంటూర్కు వచ్చి, మాలతిని చూడబోతే, నాకోసం ఎవరయినా వస్తే మావూరు రమ్మని చెప్పండి అని వార్డనుతో చెప్పి వెళ్లిపోయింది. మధు తల్లితో శ్రీమవరం సంబంధం ఖాయం చేసుకొన్నామని వ్రాయమనిచెప్పి, కలకత్తా వెళ్లిపోయాడు. అప్పుడామె కాలేజీలో లెక్చరరుగా చేరింది. హాస్టల్లో వుంటూవుంది.

వెలకు కలకత్తా ఉత్తరం వ్రాసింది మాలతి. 'మీతో చాలా సంగతులు మాట్లాడాలి వెంటనే రండి' అని. అప్పటికి పెళ్లి కార్డులు అచ్చయి ఎవరెవరికో పంపే తొందరవుండి మధు వెళ్లలేదు.

నాకీ జీవితం నువ్వు పెట్టిన భిక్ష. ఈ భిక్షను నువ్వు ఆశిస్తావని నేను అనుకోను. నాలో ప్రేమించే శక్తిని పెంచి పెద్దచేసి త్రుంచివేశావు నువ్వు. ఇక నేను ఏ స్త్రీని ప్రేమించలేకపోయాను. మా అమ్మకోసం పెళ్లి చేసుకొంటున్నాను. అని వ్రాసి, పెళ్లి కార్డు పంపబోతూ ఉత్తరం చించిపారేసి, కార్డు మాత్రమే పంపాడు మధు.

'ఏమిటిరా దీర్ఘాలోచనలో పడ్డావు, కాఫీ చల్లారిపోతూవుంది. కానీ,' రాజా హెచ్చరించాడు.

గతం గుండెల్లో కలత వేస్తుంటే మాలతిని తలుచుకొంటూ కాఫీ పూర్తి చేశాడు.

'పాపం మాలతి జీవితం అన్యాయంగా వుందిరా.'

'దిగులయింది. 'ఏం' అనకుండా వుండలేకపోయాడు.

'ఆమె మంచిదే పాపం. అతనికి అనుమానం. కొట్టటందాకా పోతుంది వ్యవహారం'

మధు కళ్లలో నీళ్లు తిరిగాయి. ఏమీ అనకుండా లేచాడు. రాజా బిల్లు చెల్లించి వచ్చాడు.

'ఒకరోజు కాలేజీకి ముఖంమీద వాతతో వచ్చింది. ఆ రోజు గట్టి దెబ్బలు కొట్టాడట'

మధు వినలేకపోతున్నాడు.

'తనూ ఏదో లెక్చరరు ఉద్యోగంచేస్తూ బతుకుతున్నాడుగానీ, ప్రతినెలా ఒకటో తారీఖున వచ్చి ఆమె జీతం అంతా తీసుకుపోతుంటాడట. పిల్లల కెప్పుడూ రోగాలు. ఒకసారి నన్నుకూడా అప్పు అడిగింది.

మధు వినలేకపోయాడు.

'ఈ ఏడుపు సంగతులు కాని ఏమయినా సంతోషంగావుండే సంగతులు చెప్పరా' అంటున్నప్పుడు మధుగొంతు జీరపోవటం రాజా గమనించాడు.

మధు రాజా కాలేజీలో ఒకే సంవత్సరం ఉద్యోగంలో చేరారు. రెండేళ్లు కలిసి పనిచేయటంతో ఏర్పడిన స్నేహం చాలా గాఢంగా పెరిగింది. అయితే అవమానంగా వుండే ఆ సంగతి రాజాతో ఎప్పుడూ చెప్పలేదు మధు.

ఆరోజంతా అన్యమనస్కంగా వున్నాడు. మనస్సు వికలమయిపోయింది.

సాయంకాలం అమ్మతోవచ్చి బట్టల షాపులో చీరెలు చూస్తుంటే ప్రక్కనున్న వ్యక్తి పలకరించాడు.

'బాగున్నారా?'

'ఆ!'

'కలకత్తా జీవితం ఎలావుంది?'

'బాగుంది!'

'ప్రమోషన్ వచ్చిందా?'

'వచ్చింది!'

'నన్ను గుర్తుపట్టినట్లు లేదు!'

'అవును, నిజం చెప్పాలంటే, గుర్తు రావటం లేదు. అదే ఆలోచిస్తున్నాను.'

'తిరుపతిలో మీకజిన్ మాధవమూర్తిగారు పరిచయం చేశారు. రఘురాంని.'

అప్పుడు గుర్తుకు వచ్చింది. రాం చాలా మారిపోయాడు. అతనిప్పుడు గుంటూరులో తాసీల్దారు.

అక్కణ్ణుంచి ఏవేవో మాటలు తిరిగాయి. రాం మంచి మాటకారి. పేక బాగా ఆడతాడు. తిరుపతిలోఉన్నాళ్లూ

రోజుల్లో బాగా కలిసిపోయాడు. పదేళ్ల నాటి సంగతి. బాగా పళ్ళు వచ్చింది రాంకి. 'ఎప్పుడొచ్చారు!'

'మూడురోజు లయింది.'

అమ్మ చీరెలు తీసుకొని, డబ్బు చెల్లించింది.

'వస్తాం మరి' అంటే 'ఇంటికి ఒకసారి రాకూడదూ' అన్నాడు రాం.

'అలాగే'

'ఎప్పుడొస్తారు. రేపురండి' అంటూ అడ్రసు చెప్పాడు.

'మాధవమూర్తిగారు తిరుపతిలోనే వున్నారు కదూ!'

'అవును'

మధు అమ్మతో ఇంటికి వెళ్ళిపోయాడు. తోవపొడుగునా జానకి ఆలోచనలే;

మాధవమూర్తి డిప్యూటీ కలెక్టరుగా డైరెక్టు రిక్రూట్. రాం తండ్రి డిప్యూటీ తహసీల్దారు. ఒకప్పటి మైత్రి ఇప్పుడు డిపార్టుమెంటల్‌గా వాళ్ళిద్దరికీ స్నేహం! మూర్తి పి. ఏ. టు కలెక్టరుగా గుంటూరు రాబోతున్నాడని రాంకు తెలుసు.

జానకి బాగా పాడుతుంది. కల్చరల్ ప్రోగ్రాంలో తన పాట ముగించి వచ్చిన జానకిని, అభినందించాడు, డ్రమెటిక్ అసోసియేషన్ ప్రసిడెంట్‌గా మధు.

ఆ రోజు ఆమె అవ్యాయంగా ఆనందంతో ఆల్లాడిపోయింది.

మరునాటిరోజు కాలేజీలో మధును పిలిచి 'మీకొక సంతోషకరమయిన సంగతి తెలుసా' అంది.

'ఏమిటి?'

'రాత్రి నాకు కలవచ్చింది. నా మెడలో ఒక గొలుసు వుందట. దానికో లాకెట్ వుంది. అది విప్పి చూస్తే అందులో మీ ఫోటో వుంది.

ఈ పిల్లకెంత ధైర్యం అనుకొని చుట్టూ ఎవరైనా వున్నారేమో విన్నారేమోనని చూశాడు మధు. ఎవరూలేరు. ఏమీ మాట్లాడకుండా స్టాఫ్‌రూంలోకి వెళ్ళిపోయాడు.

అప్పుడామె థర్డ్ బి. ఏ. లో వుంది. ఆ సంవత్సరమే మధు ఉద్యోగంలో చేరాడు.

ఒకరోజు 'నాయింట్లో పెళ్ళివుంది, నా పుట్టినరోజు రండి, సార్' అంది.

'ఊం!' అని చెప్పకుండా వెళ్ళిపోయాడు.

రెండోరోజు ఎదురయి 'ఏం మీకింత టెక్కు. రమ్మంటే రాలేదు' మండిపడింది.

నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు.

ఆరెండేళ్లలో ఆమె చూపిన చొరవ, ఆశించిన ఫలం, జరిగిన అల్లరి తలుచుకుంటే బాధ తప్ప మరేమీ మిగలదు.

ఫైనల్ పరీక్షలు వ్రాసి, ఒకరోజు ఇంటికి వచ్చింది. అమ్మతో అంతకుముందు ఏం మాట్లాడిందో తెలియదు. మధు వెళ్ళేసరికి అతని రూంలో పేపర్లు సరిదిద్దుతూ కూర్చుని వుంది.

అతన్ని చూచి లేవలేదు. కూర్చోమంది. బాధగా కళ్ళలోకి చూచింది. ఏమేమో చెప్పింది. అంతా ప్రేమ గొడవ.

జానకి మాటలు అమ్మ వింటుందేమో ఏమైనా అనుకుంటుందేమోనని భయపడుతున్నాడు.

ఆమె చెప్పిచెప్పి విసిగిపోయి ఏడ్చింది. ఏడుస్తూ లేచింది.

'మీ రింత హృదయంలేని మనుష్యులు అనుకోలేదు. మీకు గుండెలేదు. అక్కడ రాతిబండ వుండలేదు. యముడికీ మీకు తేడాలేదు. నేను చస్తాను. మీ కెందుకు ఎవతినో తాటకిని పెళ్ళాడండి. పెళ్ళాడి మీరేం సుఖపడతారో చూస్తాను. నా శాపం మిమ్మల్ని వెంటనంటి వస్తుంది. ఈలోగా నేను చచ్చి, దెయ్యాన్నయి మిమ్మల్ని బాధించి బాధించి వదిలిపెడతాను. నన్ను తృణీకరించి, కనీసం జాలిఅయినా లేకుండా మూర్ఖంగా ప్రవర్తించే మీ పాడుమనస్సు ఏనాడో నాశనమయి పోతుంది. నాశనమయి పోండి. చావండి. మీ చావు దెయ్యాన్నయి అయినా చూస్తాను.'

అంతదాకా ఏమీ మాట్లాడని మధుని కోపంగా చూచి, 'థూ!' అని కిటికీలోంచి ఉమ్మివేసింది.

మధు చలించలేదు. ఆమె ముఖాన ఉమ్మి వేసినా కదిలే పరిస్థితిలో లేడు. ఆమె ఎగాదిగా చూచి 'ఛీ! మీరు మగాళ్ళు కాదు. మీకు రోషమే లేదు. మీలాంటి వాణ్ణి చేసుకొని ఏ ఆడదీ సుఖపడలేదు' అంటూ చాచి చెంపమీద కొట్టింది.

అది అతని వూహకు అందని విషయం. ఆమె కొడుతుందని అనుకోలేదు. అప్రతిభుడై ముఖంలోకి చూస్తూంటే


'నన్ను కొట్టారేం నిలువునా చీల్చి పారేయరేం! మీకు సిగ్గు లేదూ! అవమానం లేదు. మీరు మనుష్యులేనా! నన్ను చంపండి. చంపి పారేయండి. అలా గుడ్లప్పగించి చూస్తారేం. నన్ను చంపలేరూ!'

కుర్చీమీద పడి ఏడుస్తూవుంది. ఏం చేయాలో అర్థం కాలేదు.

ఏప్రెల్ నెల ఎండలు మండిపోతున్నాయి, కిటికీ వెలుపల.

అర్థంకాని భయం ఆవరించింది. లేచి ఎటయినా పారిపోదామనుకొన్నాడు. కళ్ళ వెంట నీళ్ళు తిరుగుతున్నాయి.

'అమ్మా!' పిలిచాడు మధు. ముఖం



ఇది సమయం కాదు

తుడుచుకొంటూ.

జానకి లేచింది. ముఖం తుడుచుకొంది. అమ్మ వచ్చేసరికి నవ్వుతూ వుంది. ఎంత మామూలుగా నవ్వుతూ వుందో!

'అత్తమ్మా! నువ్వు మగపిల్లవాణ్ణి కాదు కంది. ఆడపిల్లని, ఆడపిల్లకంటే హీనమయిన ఆడపిల్లని.'

బయటికి నడిచింది ఎంతో మామూలుగా వరండ దిగింది. రిక్షా పిలుచుకొని వెళ్లిపోయింది. ఆమె పోయినవైపు చూస్తూ వుండిపోయాడు మధు.

అమ్మ ముఖంలోకి చూస్తే ఆవురుమని ఏడటం తప్ప ఏమీ చెప్పలేదు. ఆమె ఏమీ అడగలేదు.

రిక్షా బిచ్చావరుమించి పోతూ వుంది.

'ఏంరా అలా వున్నావు' అమ్మ అడిగింది.

'ఏం లేదమ్మా. కలకత్తానుంచి ఇక్కడికి వచ్చిన దాకా ఒక్కసారైనా చేయకూ ఎంతో పోలిక వుందమ్మా.'

కళ్లు తుడుచుకొన్నాడు.

'జానకి సంసారం బాగుందిరా'

మధు మాట్లాడలేదు.

'రఘురాం ఆమెనెంతో ప్రేమగా చూచుకొంటాడుట. ఆర్నెల్లక్రితం ఒక మగపిల్లవాణ్ణి కంది. వాడు పుట్టినప్పుడే పన్నెండు పౌనుల బరువు. ఇనుపగుండు ఉన్నట్లు ఉన్నాడు. దొండపండు అంటే నమ్ము. వాళ్ల దాంపత్యం చూడ ముచ్చటగా వుందిలా.

అయినా ఏమీ పలకలేదు, మధు.

'మొన్నవచ్చి నన్ను ఇంటికి తీసుకుపోయి పిల్లవాణ్ణి చూపించింది. ఏమేమో అడిగింది. సంభాషణ అంతా తన కుటుంబం, పిల్లవాడు ఇంతే! చూ తా ర ని పించే సంసారం'

'అదృష్టవంతురాలు!'

రిక్షా యింటిదగ్గర ఆగింది. అమ్మా కొడుకు లోపలకి వెళ్లారు.

ఉదయం చూచిన తన గది, సాయంకాలం ఎంతో కొత్తగా కనిపించింది.

పదే పదే ఆమె, పిల్లలూ గుర్తుకు వస్తున్నారు. ఎప్పుడు వెళ్లిపోవటం అవి పిస్తూ వుంది. ఆ గదిలో వుండలేక పోయాడు.

తొమ్మిదింటికే పడుకొన్నాడు. ఎంతకీ నిద్ర రావటంలేదు. మాలతి, జానకీ ఆమె మరచిపోదామన్నా గుర్తుకు వస్తున్నారు.

వెళ్లిపోవలసిందే అనుకొన్నాడు. ఆమె వచ్చేయండి అన్నట్లుగా వుంది. పిల్లలు ఎలా వున్నారో అని చింతన కలిగింది. నిద్ర రాక మంచంమీద కూర్చున్నాడు.

ఎటూ పాలుపోవడంలేదు. తలంతా నొప్పిగావుంది. రెండో ఆటకు వెళ్లాడు. సినిమా చూడ బుద్ధికావడంలేదు. మనస్సంతా కలకత్తావైపు మొగ్గింది. సినిమా మధ్యలో లేచి యింటికి వెళ్లిపోయి ముసుగుతన్నాడు. తెల్లవారుజాముకు నిద్ర పట్టింది.

ఉదయం జీపులో వచ్చాడు రాం. బ్రేక్‌ఫాస్ట్ మా యింటిలోనే చేయాలి రమ్మని కూర్చున్నాడు.

మధుకు తప్పలేదు.

జీపు యింటిముందాగేసరికి వరండాలో నిలబడి రోడ్డుమీదకు చూస్తున్న జానకి లోపలికి పోయింది.

హాలులోకి ట్రేతో వచ్చిన జానకిని పరిచయం చేశాడు.

ఆమె చాలా లావు అయింది. అయితే ఆమెకే ప్రత్యేకమయిన కళ మాత్రం ముఖంలోంచి చెరిగిపోలేదు.

ఆమె మధును నిలువెల్ల చూచి లోపలికి పోయింది.

ఆమె కాఫీ తీసుకువచ్చినపుడు రాం అడిగాడు.

'నీకు మధుమూర్తిగారు తెలియదా?'

ఆమె అతని ముఖంలోకి యదాలాపంగా చూచింది. కాఫీకప్పులు టేబిల్ మీద పెట్టింది.

'నువ్వు చదువుకొనేటప్పుడు మీ కాలేజీలో పనిచేశారు. సైన్సు నీకు లేకపోయినా తెలిసివుండవచ్చు. మాధవమూర్తిగారి కజిన్ బ్రదర్. అంతకంటే వీళ్లిద్దరూ మంచి స్నేహితులు.'

ఆమె ఏమీ పలకలేదు.

ఏమంటుందో విందామని ఆసక్తిగా వుంది.

'ఇప్పుడు కలకత్తాలో పని చేస్తున్నారు. మంచి ఉద్యోగం.'

'నాకు తెలియదు. నిన్ని ఇప్పుడే చూడటం.'

కాఫీప్లేట్లు తీసుకొని లోపలికి వెళ్ళిపోయింది.

మీకూ ఆమె తెలియదా అన్నట్లు చూశాడు రాం.

'కాలేజీలో చూచినట్లు నాకు గుర్తులేదు అన్నాడు మధు'

ఆ తర్వాత ఏం మాట్లాడలో తెలియలేదు. గుండెలో ఏదో బాధగా వుంది.

మధు వెళ్ళిపోతున్నప్పుడు రాం చెప్పాడు.

'మీరెప్పుడయినా మాధవమూర్తిగారికి ఉత్తరం వ్రాస్తే మా యిల్లు పావనం చేసినట్లు తెలియజేయండి. వారి నెంత త్వరగా ఇక్కడ చూడగలనా అని ఆశగా వుంది.

రాం మీద ఏవేవో కరప్షన్ ఛార్జస్ వున్నాయని తర్వాత తెలిసింది.

జానకిమాత్రం మరువురాని వ్యక్తిగా దృష్టిలో నిలిచిపోయింది.

మధ్యాహ్నం రాజా దగ్గరకు పోయాడు మధు. ఆదివారం కావటంతో ఇంటిదగ్గరే వున్నాడు. అయిదేళ్ళు అయినా రాజాకింకా పిల్లలు కలగలేదు.

వాళ్ళ దాంపత్యం చాలా అన్యోన్యంగా కనిపించింది.

'నిన్న సాయంకాలం మాలతి నీ గురించి చాలా సంగతులు అడిగిందిరా.'

సిగరెట్టు కాలుస్తూ చెప్పాడు రాజా.

మధు హృదయంలో ఏదో సంచలనం ఆయుబుదేరి ఆగిపోయింది.

'నిన్న సాయంకాలం యింటికి తీసుకురమ్మంది.'

రాజా ముఖంలోకి పిచ్చిగా చూస్తూ తల దించుకొన్నాడు.

'తప్పకుండా తీసుకురమ్మంది'

మధు మాట్లాడలేదు.

'ఆమె నీకెలా తెలుసు'

వెంటనే చెప్పాడు.

'ఇంటర్‌లో నా క్లాసుమేటు'

అతను మళ్ళీ ఏమీ అడగలేదు.

'నువ్వు వూరెప్పుడు వెడుతున్నావు'

'ఇంకా నిశ్చయించుకోలేదు.'

బాదంశీర్ తీసుకొంటున్నప్పుడు అడిగాడు.

'నీలో పూర్వపు ఉత్సాహం లేదు. ఏమిటిరా అలా వున్నావు'

గ్లాసు టేబిల్ మీద పెడుతూ 'మామూలుగానే వున్నాను కదరా!'

'లేదు. నీలో ఏదో విచారం వుంది'

ఏమని చెప్పాలో టం. మాట్లాడకుండా వూరుకొంటే బాగా వుండదు.

'పిల్లలు గుర్తుకు వస్తున్నారు!'

'అయితే విచారం దేనికి?'

మధు ఏమీ చెప్పలేదు. నిశ్శబ్దంగా నడచి పోతున్నారు.

రోడ్డు మలుపు తిరిగిం తర్వాత 'ఇక్కడే మాలతివాళ్ళఇల్లు! వెళదాంరా!'

నడుస్తున్నాడు రాజా.

'నేను రాను'

ఆగిపోయాడు మధు.

'ఎలా అయినా తప్పకుండా తీసుకురమ్మందిరా.'

'రాను! రాను! రాను! రాజులా రాజా నన్ను బాధ పెట్టవద్దు.'

రాజా ముఖంలో ఆశ్చర్యం తప్ప మరేమీ లేదు.

చివరికి తెప్పరిల్లుకొని చెప్పాడు.

'నువ్వు రాకపోతే తనయినా నువ్వుండగా మీ యింటికి వస్తుందట. ఆ మాట చెప్పనా?'

'వద్దు! వద్దురా రాజా! ఆమెను నేను చూడలేను. మాట్లాడలేను. హృదయంలో ఉన్న ఆనందాన్ని చెరిపివేసుకోలేను.'

'అదేమిటిరా!'

'నేను రాను. ఆమె రావద్దు. అప్పుడే అభిమానం మిగిలి వుంటుంది.'

రాజాకు ఏమీ అర్థం కాలేదు.

మధు యింటికి వెళ్ళి అమ్మతో చెప్పాడు.

'ఇవాళ రాత్రి బండికి వెళ్ళిపోతున్నానమ్మా!

'అదేమిటిరా!'


'పిల్లలు గుర్తుకు వస్తున్నారు. ఇక ఈ వూళ్ళో వుండలేను.'

'పది రోజులు అయినా వుంటావన్నావాడివి అయిదు రోజులు అయినా కాకముందే..'

మధు జవాబు చెప్పలేదు.

రాత్రి రైలులో వెడుతుంటే, రైలు వూరు బైటికి వచ్చేస్తుంటే కళ్ళల్లో తిరుగుతున్న నీళ్ళు జల జలా రాలిపోయాయి.

కన్నతల్లి వంటి గుంటూరు ప్రశాంతత వయస్సు పైబడి మారిపోతుంటే ఆ మార్పు చూడలేక పెంపుడు తల్లి దగ్గరకు వెళిపోతున్నట్లు బాధపడి, కళ్ళ వెంట నీరు ప్రవహిస్తుంటే భార్య పిల్లలు గుర్తుకు వచ్చి కళ్ళు తుడుచుకొన్నాడు మధు. ●



జీవనరాగం

ఉన్నవ విజయలక్ష్మి

జరిగిన కథ

ఇద్దరు అన్నయ్యలకి, ఇద్దరు అక్కయ్యలకి ముద్దుల తమ్ముడు నిరంజనం. అందరిలోకి చిన్నగావున్నవాడు అతను. అతనికి భార్య పోవడంతో అత్తగారు సీతమ్మగారిదే యజమాయిషీ. వసంత నిరంజనం కూతురు. పెద్ద కొడుకు మధు. సౌమ్యభద్రురాలయిన అమ్మాయి సుధతో అతనికి పెళ్ళవుతుంది. సీతమ్మగారికి జ్వరం వొచ్చి పడుకుంటే పనంతా సుధే చేయవలసి వస్తుంది. సీతమ్మగారి జ్వరం ఆమె ప్రాణాన్ని తీసుకుంది. వంటపనికి కాంతమ్మని పెట్టుకుంటారు. నిరంజనం గురించిన ఒక కొత్త కథని సుధకి చెబుతుంది కాంతమ్మ. మామగారి గురించిన అబద్ధ ప్రచారానికి ప్రతిఫలంగా కాంతమ్మని పనిలో నుండి తొలగిస్తుంది సుధ.

10

రాత్రి కోడలు వడ్డిస్తూంటే, 'కాంతమ్మ ఎక్కడికి వెళ్ళింది' అన్నాడు నిరంజనం. యథాలాపంగా అడిగాడే కాని సమాధానం అతను ఎదురుచూడలేదు. ఆ కారణం ఏమిటో అతనే వూహించుకున్నాడు. అందుకే,

'మానిపించేశాను.' అని సుధ అనేసరికి తెల్లబోయాడు మొదట. ఆ తరువాత చాల సంతోషించినవాడిలా తల పంకించి,

'మంచి పని చేసిందనుకో—ఆవిడ్ని గురించి వూరంతా రకరకాలుగా చెప్పుకుంటున్నారుట—మొదట తెలియలేదు. మానిపించేస్తే బాగుంటుందని మొన్నోసారి శంకరయ్య అన్నాడు—సరే జరిగినన్నాళ్ళు జరుగుతుంది. అవన్నీ కొడలే చూసుకుంటుంది అన్నాను—' అన్నాడు మధు వంక తిరిగి.

'[illegible] ఆవిడ మధుకి చెప్పిన కథ నిజం కాదేమో అనలా' మధు తన అనుమానం వెల్లడించాడు.

'ఏం చెప్పగలం. పరిస్థితులు మనుష్యుల్ని రకరకాలుగా మార్చేస్తూంటాయి. ఎదుటివాళ్ళ సానుభూతి కోసం ఎన్ని అబద్ధాలయినా చెప్పేలా చేస్తాయి.'

'ప్చ్' అలాంటి వంచకులు వుండటం వల్లనే నిజంగా కష్టాలలో వున్నవాళ్ళంటే కూడ సానుభూతి పోతోంది ప్రజలకి—సుధా నీకు గుర్తు వుందనుకుంటా—ఆ మధ్య ఎప్పుడో ఓ ఇరవై ఏళ్ళ ఆవిడ మరో పెద్దావిడ, ఆ అమ్మాయి తల్లిట ఇద్దరువచ్చారు. ఆఅమ్మాయి నెలలునిండిన మనిషిలా వుంది—'ఆస్పత్రికి వచ్చాం పొరుగు వూరినుంచి — ఇంకా కొన్నాళ్ళు ఇక్కడే వుండాలిట. 'చేతిలో డబ్బయిపోయింది' అని దీనంగా చెప్తూంటే నిజమే అనుకుని నాలుగు రోజులు వండుకోటానికి సరిపడే బియ్యం ఇప్పించి రెండు రూపాయలు కూడ ఇచ్చాను — కొన్నాళ్ళు పోయిం తరువాత వాళ్ళిద్దరు మళ్ళా వచ్చి మళ్ళీ అలాగే చెప్పారు. నాకేదో అనుమానం వేసినా తోచిందేదో యిచ్చి పంపించాను—మొన్న మధ్య మళ్ళీ వచ్చారు. ఎప్పుడు చూసినా అమ్మాయి నెలలు నిండిన మనిషిలాగే వుంటుంది—ముష్టి ఎత్తుకోటానికి అదో మార్గం అయితే అస్తమానూ సహాయం చెయ్యటం నా వల్లకాదని ఏమీ ఇవ్వనన్నాను—అదేంమేం ఇదివరకెప్పుడూ రాలేదన్నారు వాళ్ళు. మనం అంత గుర్తు పట్టలేమని — వాళ్ళ మోసం గ్రహించలేమని ఎలా అనుకుంటారో మరి—నిజంగా అవసరంతో వుండి వచ్చిన వాళ్ళని చూసినా మనకింక అలాగే అనిపిస్తుంది.' స్వానుభవం వివరించాడు మధు.

'వాళ్ళకి తెలుసు ఎప్పుడో ఒకనాడు పట్టుబడి పోతమని — జరిగినన్నాళ్ళు జరిగిపోతుంది అనే ధైర్యం. అంతే—మా తమ్ముడికి ముగ్గురుభార్యలుపోయారు. నాలుగో పెళ్ళికి నలుగుర్ని డబ్బు అడిగి మంగళసూత్రం చేయిస్తేనయినా వాడి జీవితం బాగుపడుతుందేమోనని ఆశతో వచ్చాం, మీకు తోచింది ఇవ్వండి అంటూ వచ్చేవాళ్ళూ—బతికున్న మనిషి నిండుగా బట్టకప్పి శవాన్ని దహనం చెయ్యటానికి డబ్బులేదు అంటూ అడుక్కునేవాళ్ళు మరీ ఎక్కువయి పోయారు—

'మొగుడు తాగి డబ్బంతా తగలేశాడు, తనని ఇంట్లోంచి వెళ్ళగొట్టాడు అని చెప్తే అందరూ సులభంగా నమ్మేస్తారనుకుంది—వినగానే ఆవిడ కథ నమ్మినా తరువాత ఆవిడంటే సదభిప్రాయం కలగలేదు' అన్నాడు నిరంజనం.

భోజనాలు అయాయి. పనులన్నీ ముగించుకుని తలుపులు వేసేస్తూ మధ్యాహ్నం ఉతికి ఆరవేసిన వెంకటగిరి జరీచీర తెచ్చుకుందామని పెరట్లోకి వెళ్ళింది సుధ. ఖాళీ దండెం వెక్కిరిస్తోంది ఆ అమ్మాయిని వెక్కిరిస్తున్నట్లు. నిర్ఘాంతపోయింది పాపం—

'ఎంతకయినా తగుదువు కాంతమ్మ తల్లీ—పాతచీరకూడ అక్కర్లేదన్నట్లు ఇచ్చేసేయబోయి పలభై రూపాయల కొత్తచీర మూట కట్టుకుపోయావు—అనుకుంటూ లోపలికి వెళ్ళి మధుకి చెప్పింది.

'ఆ వేళప్పుడు అటు ఇంకెవరూ రాలేదనుకో. అయినా ఆవిడకి కబురు పంపి అడగకు—ఎలాగో ఆవిడ్ని వదుల్చుకున్నాం చాలు' అన్నాడతను అంతా విని.

'నేనూ అదే అనుకుంటున్నానండీ, బొత్తిగా నీతీ నిజాయితీ లేని మనిషి' అంది సుధ.

* * *

[illegible]

వడ్డనా సంసారం అంటే చిరాకు ఎక్కువయిపోతోంది. దేహానికి సుధకి శాంతిగా వుండటంలేదు. ఇంటి బాధ్యత అంతా మీద పడటంవల్ల పది రోజులపాటు పుట్టింటికి పోయివద్దామన్నా వీలుపడటంలేదు.

అవాళంతా మరీ ఎలాగో గడిచింది. రాత్రి భోజనాలు అయ్యాక రేండో ఆట సినిమా ప్రోగ్రాం పెట్టింది.

ఆలశ్యంగా పడుకోటంవల్ల తొందరగా మెళుకువరాలేదు. అప్పటికీ నిద్ర చాలనట్లు కళ్ళు మంటలు తల నొప్పి కూడా ప్రారంభం అయాయి. పని తెమలక ఊ హడావిడి పడిపోతోంది—'ఇంకా కాఫీలయినా కాలేదు. మామయ్యగారు లేచి చాలసేపయినట్లుంది —కాఫీ అయ్యాక స్నానంచేసి వంట ప్రయత్నం చెయ్యాలి. తొమ్మిదిన్నర అయ్యేసరికి వాళ్ల భోజనం అయిపోవాలి. వెధవ వంట. తలుచుకుంటేనే వళ్లు మండిపోతోంది — ఎంత ముద్దుగా పెరిగింది పుట్టింట్లో. చివరి కిలాంటిచోట వచ్చి పడింది. చూసిన వాళ్లంతా తను ఎంతో అదృష్టవంతురాలంటారు. కాని తనని మాత్రం ఏదో అసంతృప్తి చిరాకు వదలటం లేదు — సీతమ్మగారు ఉన్న రోజుల్లోనే నయం. ఆవిడ మధ్యమధ్య సణుగుతున్నా ప్రాణం హాయిగా ఏ బాధ్యత లేకుండా వుండేది...' ఆలోచిస్తూనే డికాక్షన్‌లో పాలు పోస్తోంది.

'పాలచెంబు అరుగుమీద పెట్టలేదండమ్మగారూ, దూడని వదిలేసి వచ్చాను. గమ్మునియ్యండి.' సూరన్న కంఠం అగ్నిమీద ఆజ్యం పోసినట్లే అయింది.

'కీచురాయిలా అరవక కాస్సేపు నోరు మూసుకో — కావలిస్తే దూడని మళ్లీ కట్టేయి. అంతేకాని నే నిప్పుడు లేవలేను—ఇంట్లో మనుష్యులపనే కాకుండా పశువుల చాకిరీకూడ నా నెత్తిన పడింది—వెధవ పేడకంపు, ఆ సరదా ఏమిటో నా కర్థంకాదు—అంత సరదా వున్నవాళ్లు వేళ్టికి అన్నీ అమర్చుకోవాలి. ఎవరి మట్టుకి వాళ్లు కాలిమీద కాలు వేసుకుకూర్చుంటే నే నొక్కదాన్ని ఎంతకని ఏడుస్తాను...' సుధ పాఠ పూర్తికాకుండానే మధు రావటం పాలగిన్నె బయట పెట్టటం అది తీసుకుని సూరన్న వెళ్లిపోవటం జరిగాయి.

అసలే చిరాగ్గా వున్న భార్యని యింకా రెచ్చగొట్టటం ఇష్టంలేక మాట్లాడకుండా రెండు గ్లాసులు తీసుకుని వరండాలోకి వెళ్లాడు మధు. లోపలి గొడవంతా వినిపించే వుంటుందేమోనని సిగ్గుపడుతూ అపరాధిలా తండ్రి మొహంలోనికి చూడబోయాడు కాని, ప్రశాంతంగా చదువుకుంటూ వాలుకుర్చీలో కూర్చున్న నిరంజనం ఎప్పటిలాగే చిరునవ్వుతో కొడుకు చేతిలో గ్లాసు, అందుకున్నాడు. మధు ప్రాణం కుదుటబడింది కాస్సేపు ఏవో ఖబుర్లు చెప్పి, 'లెసన్ ప్రిపేర్ కావాలి' అని స్వగతంలాగే అనుకుంటూ తండ్రి చేతిలో ఖాళీ గ్లాసు అందుకుని వెళ్లిపోయాడు.

ఆ రోజు మామూలుగా గడిచిపోయింది. మర్నాడు మధ్యాహ్నం సూరన్న ఎప్పటిలాగే దూడలని విప్పుకుని వెళ్లాడు. చీకటిపడినా అవి రోజులా ఇంటికి రాలేదు. చాలాసేపు చూసి మధుకి చెప్పింది సుధ.

'సూరన్నా రాలేదు. ఎటు పోయాడో' అనుకుంటూ ఆ విషయం తండ్రికి తెలియజేయాలని వీధి వరండాలోకి, వెళ్లాడు. ఎప్పటిలా వాలుకుర్చీలో కూర్చుని పుస్తకం చేతిలో పెట్టుకున్నాడు నిరంజనం. అయితే



అతని దృష్టి తెరిచిన పుస్తకంమీద లేదు. ఉదాసీనంగా దూరంగా ఎటో చూస్తూ కూర్చున్నాడు.

'దూడ లింకా యింటికి రాలేదు...' మధు మాట పూర్తి కాకుండానే,

'అమ్మేసేయమని సంతకి తోలించాను.' అన్నాడు నిరంజనం పొడిగా.

మధు కొయ్యబారి పోయినట్లే మాట పలుకు లేకుండా తండ్రి మొహంలోనికి చూస్తూ నిలబడి పోయాడు—దూడలంటే ముఖ్యంగా ఆ నల్లానంటే తండ్రికి ఎంత మమకారమో అతనికి తెలుసు. అవి ఇంటికి రావటం ఒక్క క్షణం ఆలస్యం అయితే పది సార్లు గేటు దగ్గరికి వెళ్ళి వీధిలోకి చూసి వస్తూండేవారు. ఇక వాటిని శాశ్వతంగా వదులుకోవటం అంటే ఆయనకి ఎంత బాధగా వుంటుందో అతను గ్రహించుకో గలడు. కాని అలాంటి బాధని కించిత్తయినా వ్యక్తం చెయ్యకుండా అంత నిర్లిప్తంగా వుండగలుగుతున్నారంటే బాధను మించిన మరో బలమైన గాయం ఆయనకి తగిలి వుండాలి అనుకోటంలో పొరపాటు ఏం లేదు. ఆ గాయం ఏమిటో అతను గ్రహించుకోగలడు.

కొద్ది క్షణాల తరువాత మాటలు కూడ బలుక్కొంటూ 'నేను నిన్ననే చెప్పాలను కొన్నాను—ఏదో చిరాకులో తొందర పడింది.' భార్య ప్రవర్తనకి సంజాయిషీ యివ్వబో యాడు.

'అబ్బెబ్బే. తనందని నాకేం బాధ లేదు.

జీవనరాగం

ఇంట్లో ఉండేది ముగ్గురం. కాసిని పాలు కొనుక్కుంటే పోయేదానికి ఇంత కామాటం పెట్టుకోవడం అనవసరమే—ఏదో శాస్త్రం చెప్పినట్లు ఆ దూడలని చూడటానికి ఓ మనిషి, వాడికి నెల జీతంతో పాటు రోజూ మధ్యాహ్నం భోజనం—ఇవన్నీ చెయ్యటం కష్టమే — నేనూ చాల రోజులనుండీ అమ్మేద్దామనుకుంటూనే అశ్రద్ధ చేశాను.'

'కష్టానికేముంది. ఇన్నాళ్ళూ అమ్మమ్మ చూడలేదా—ఉత్త నీళ్ళపాలు కొనుక్కుని...'

'మీ అమ్మమ్మదారి వేరు. ఆవిడ మొదటినుండీ అలాంటి పనులకి అలవాటు పడ్డారు. అప్పటివాళ్ళకి ఆ ఓపిక వుండేది. ఆ బాధ్యతలన్నీ చిన్న పిల్ల మీద పెడితే ఏం తెలుస్తుంది — అసలు అలవాట్లనేవి అవసరాన్నిబట్టి వస్తుంటాయి. పూర్వం పాల అమ్మకం అదీ అంతగా వుండేది కాదు గనక కాస్త కలిగిన వాళ్ళు విధిగా పాడి ఉంచుకునేవారు, ఆ తిప్పలన్నీ పడేవారు. ఇప్పుడా బాధలేదు. డబ్బుపారేస్తే కావలసిన వన్నీ దొరుకుతాయి. గాస్ స్టవ్‌లు ప్రెషర్ కుక్కర్లులాంటి ఆధునిక సౌకర్యాలతో ప్రపంచంముందుకి నడుస్తూంటే మనం వెనకతరం అలవాట్లని పట్టుకుని కూర్చో టంలో అర్థం లేదు – వెంకన్నకి కబురంపాను. రేపటినుండి శుభ్రమైన పాలుపట్టుకొచ్చి పోస్తాడు.' పరిస్థితి అంతా వివరించాడు నిరంజనం. కాని మధు అంతరంగాన్ని మాత్రం మభ్యపెట్టుకోలేక పోతున్నాడు. తండ్రి చెప్పినదంతా నిజమే. అయితే ఆ మార్పేదో ఇంత హఠాత్తుగా అదీ నిన్న సుధ ఆ గొడవ చేసిన తరువాత జరగటమే అతనికి కష్టంగా వుంది. పెదవి విప్పి ఏదో చెప్పబోయి, లోపలికి వస్తున్న సూరన్నను చూసి వూరుకున్నాడు - సూరన్న నిరంజనం కుర్చీ దగ్గరగా నిలబడి మాట్లాడకుండా, పై పంచలో కట్టిన మూట విప్పుతున్నాడు. ముగ్గురు మనుష్యులున్నా భయంకరమైన నిశ్శబ్దం, గాంభీర్యం అల్లుకు పోయింది ఆ పరిసరాలలో—ఆ డబ్బు అందు కునేటప్పుడు తండ్రి మొహంలో ప్రతి ఫలించే భావాలని చూడగలిగేశక్తిలేక తల వంచుకుని మెల్లిగా లోపలికి వెళ్ళిపోయాడు మధు.

'సుధ అపరాధానికి తండ్రి తనని తను శిక్షించుకుని తద్వారా తమని శిక్షించటం— ఇది మొదటిసారి. ఇదే చివరిసారి కూడ కావాలి. జీవితంలో ఇంకెప్పుడూ ఇలాంటి పరిస్థితి రాకూడదు.' అంతకుమించిన మరో కోరిక ఏదీ తనకి లేదన్నట్లే అనుకున్నాడు మధు.

తరువాత రెండు మూడు రోజులు ఏదోలా గడిచినా క్రమంగా అంతా సర్దుకుపోయింది.

* * *


నిరంజనం వచ్చేసరికి కాస్త ఆలస్యం అయింది. సుధ హడావిడిగా ఇటూ అటూ తిరుగుతూ ఏమేమిటో చెప్పేస్తోంది. హాల్లో నిలబడి అన్నింటికి ఊకొడుతూ షర్టు చేతులు మడుచుకుంటున్నాడు మధు. తండ్రిని చూస్తూనే.


'సుధా వాళ్ళ మామయ్య వస్తున్నారు. మధ్యాహ్నమే ఉత్తరం వచ్చింది.' అన్నాడు ఆ హడావిడికి కారణం చెపుతున్నట్లు.

'అహ అల్లాగా. ఆయన నెల్లూరులో కలెక్టరనుకుంటాను కదూ. ఇప్పుడు ఎక్కడ్నించి వస్తున్నారు' అన్నాడు నిరంజనం. సుధ బంధువులని గురించి అంతగా తెలియక పోయినా, పెళ్ళిలో అయిన పరిచయాన్ని గుర్తు తెచ్చుకుంటూ.

'అబ్బే, ఆ మామయ్య కాదు, మా చిన్న మామయ్య వస్తున్నాడు.' అంది సుధ సగర్వంగా.

ఆ చిన్నమామయ్య భాస్కర్‌ని గురించి





హల్లో—నమస్కారం—

రండి రండి, కాళ్లు కడుక్కోండి.

కూచోండి.

ఏమిటింత ఆలస్యం—బండి లేటా?—ఎంత?—ఓ,—నైన్ గంటా! అయినా, మన హశారాలైన్ బళ్లు ఒకప్పుడేమన్నా టయిముకి వచ్చేడిశాయేమిటి లెండి: ఇస్కూలు పిల్లల్లాగ ఎప్పుడూ లేటే —

ఊఁ—ప్రయాణం సుఖంగా జరిగినట్టేనా?—ముందు కాఫీ తీసుకోండి, తిరిగ్గా, మాటాడుకుందాం. ఎలా వుంది కాఫీ? —స్వ-తయారీలెండి. ఇవాళ మీరు రావటం మాకెంతో సంతోషంగా వుంది సార్. ఈ శుభసమయాన్ని పురస్కరించుకుని మా అందరికీ—ఇవాళ జనవరి ఫస్టు కదండీ—సెలవు పారేశారు.

నిన్న ఆదివారం— అంటే జంట సెలవలకు మీరు బోణీ చేశారన్న మాట. ఈ జంట సెలవలంటే మాకు ప్రాణం లేచొస్తుంది. నిన్ననే అరవై యేడుగారు వెళ్లడం, ఇవ్వాళ మీరు రావటం—ఈ సెలవల్లో ఏదైనా కథో, కాకరకాయో రాసుకుంటే, కాస్త తృణమో పణమో.. అనుకున్నా.

తీరా, శనివారం—సాయంకాలం ఇంటికి వద్దును కదా, ఇల్లంతా నానా హంగామాగానూ వుండే. నా ప్రశ్నార్థకానికి పంక్తిల్లు ఎదురయింది. చూశారా, ఎంత ఆశాభంగమో?—అరవై ఏడుగారు వెళ్తూ వెళ్తూ ఎలాంటి పని చేసిపోయారో, చూడండి.

అలాగని—ఏవండోయ్, అరవై ఎనిమిదిగారూ మీరు మరోలా అనుకోకండేం. ఏదో, అరవై ఏడుగారి టయిమ్‌లో ఉరగాయ లున్నాయిగా—వాటిలో కాలక్షేపం చేసేద్దాం. మాతో పాటే మీరున్నా, అనుకుంటారా?—

మా మీద మేం చాలాచాలా ఆశలు పెట్టుకున్నాం, సార్. అది సహజమే ననుకోండి.

ఏదీ, అరవై యేడుగారు వచ్చారు, వెళ్లారు. ఏంలాభం చెప్పండి?—ఎక్కడి సమస్య లక్కడే. ఎదుగుబొదుగు లేదు. తిండి, చిరుతిండి, బేబీఫుడ్, విద్య, భాష, హద్దు, సరిహద్దు, జిల్లా, కలహాలు, కేంద్ర, రాష్ట్ర, స్వదేశ, విదేశ, యుద్ధ, శాంతి, చావు, బతుకు, జనాభా—వగైరా ఇత్యాది మొదలయిన సమస్యల్లో ఏ ఒక్కటయినా పరిష్కారమయిందా? ఎన్నికల హడావుడి ఎలాగో అయిందంటే అయిందనుకోండి. కొన్ని తలకాయల ఫిరాయింపు, మరికొన్ని తలలు కాస్త చోటు మార్పుచేయడం జరిగింది. అంతే కదా?

ఇక—ఒడుదుడుకులు చూశారూ? అటు ఉత్తరాది నించి గోవధ నిషేధం, శివసేన లేస్తే—ఇటు దక్షిణాన హిందీ నిరోధం, నాగ, తమిళ సేనలూ లేచాయి. ఘెరావో అనే సరికొత్త పదం ఒకటి నిఘంటువుకి చేరింది.

పోతే—రైలు, విమాన, ఓడ ప్రమాదాలు మామూలుగానే వున్నాయి. రైలుచార్జీ హెచ్చింపు, చక్కెరకి చేటు, తిరుపతి కొండ తొక్కిడి, మద్రాసు అగ్నిప్రమాదాలు, కాస్త సంచలనం కలిగించి, పత్రికల్లో చోటు మింగాయి.

ఏవండోయ్, అరవై ఎనిమిదిగారూ!— ఏదో చెప్పుకుపోతున్నా గానీ మీకు మాత్రం తెలీదా?—ఇటా ఏవో కొన్నికొన్ని ఒడిదుడుకులు ఉంటూనే వుంటాయ్. మీరు కాస్త ఘనంగా సత్కార్య నిర్వహణ చెయ్యటంలోనే వుంది, అంతా. మీరు అరవై యేడుగారిలా కాదులెండి. నాకు తెలీదూ?—

జీవనరాగం

విన్నాడేకాని అతన్నింతవరకూ చూడలేదు నిరంజనం. అతనేదో పెద్ద ఉద్యోగంలో ఉన్నాడనీ పని వత్తిడివల్ల పెళ్లికి రాలేకపోయాడనీ చెప్పారు అప్పుడు— అతను ఇంద్రుడు చంద్రుడు అని, ఇండియాలో పలుకుబడి కలిగిన వ్యక్తులలో ఒకడనికూడ చెప్పారు. అతను ఏదో పనిమీద ఆరునెలల్కిందట అమెరికా వెళ్లాడని సుధ చెప్పిందని మధు చెప్పగా విన్నాడు.

'అయితే అమెరికానించి వచ్చేశారన్న మాట.' అన్నాడు నిరంజనం.

'ఓ నెల అయిందిట. రాగానే ఆఫీసులో ముఖ్యమైన పనులన్నీ చూసుకుని, తరువాత బంధువులందర్నీ చూసి రావాలని బయలుదేరాడుట. అతను లేకుండా ఆ లేబరేటరీలో ఒక్కగంట గడవదు—ఓ పది రోజుల్లో కావలసిన వాళ్లందర్నీ పలకరించి వెళ్లిపోతాడుట—రాక రాక వస్తున్నాడా, రేపు సాయంకాలమే వెళ్ళిపోతాడుట.' అంది సుధ ఓ విధమైన అభిజాత్యం ప్రదర్శిస్తూ.

అతను ఇంకా ఎక్కువ రోజాలుంటే తను ఏమైనా అనుకుంటాడేమోనని, ఉండడు లెండి అంటూ ముందుగానే హామీ ఇస్తోందో, లేకపోతే అన్ని అర్జెంటు వ్యవహారాలున్న మామయ్య ఎక్కువ రోజాలుండి పోవటం అతని గొప్పతనానికి భంగకరంఅనే ఉద్దేశ్యంతో చెప్పిందో నిరంజనం తేల్చుకోలేక పోయాడు.

కోటు చెయ్యి వత్తిగించి టైముచూసి, 'వేళయినట్లుంది మరి వెళ్లిరా' అన్నాడు కొడుకుతో.

అరగంటలోనే టాక్సీలో మధు వెంట మామయ్య వచ్చాడు సుధ సంబరంగా ఎదురుకువెళ్లి పలకరించింది. అంతా హాల్లో కూర్చొని ఖబుర్లు చెప్పుకుంటూ ఫలహారం చేశారు. కాఫీలు అయాయి. వంట ప్రయత్నంకోసం లోపలికివెళ్లబోయిన సుధ ఏదో జ్ఞాపకం వచ్చినట్లు.

'మాఇల్లు చూద్దువుగాని రా మామయ్యా' అంటూ అతన్ని తీసుకునివెళ్లి గదులన్నీ తిప్పింది. మర్యాదకి మధుకూడ వాళ్లని అనుసరించాడు. నిరంజనం హాల్లోనే కూర్చు న్నాడు అవాళ్టి పేపరు తిరగేస్తూ.

(ఇంకా ఉంది)

అభియోగాలలో వింతలు

తండ్రికి అనుకూలంగా మూడు సంవత్సరాల బాలిక సాక్ష్యం

మూడు సంవత్సరాల వయస్సు ముద్దుల బిడ్డ సాండ్రా టోపెన్ న్యాయ స్థానానికి వెళ్లి తన తండ్రి మీద పోలీసులు చేసిన ఆరోపణలు పసలేనివని రుజువు చేసినది. అంతే కాదు. బ్రిటన్‌లో మోటారు కార్లను నడిపే వారందరికి సహాయ పడగల తీర్పు న్యాయస్థాన మివ్వడానికి ఈ బాలిక దోహద పడినది.

అలెగ్జాండర్ టోపెన్ ఇంతకు పూర్వం మోటారు కార్లపోటీలో పాల్గొంటూండే వాడు. ఇద్దరు మాత్రమే కూర్చొనడానికి చోటున్న మోటారు కారులో కుమార్తెను కూర్చోపెట్టుకుని ఒకరోజు తన ఆస్టిన్ హీల్‌స్ప్రైట్ కారులో ప్రయాణం చేశాడు. ఆమె భద్రత గురించి జాగ్రత్త వహించ లేదని పోలీసుల ఆరోపణ.

రెండు సీట్లలో ఒకదానిమీద టోపెన్ భార్య ఆన్, రెండోసీటులో మరొక కుమార్తె డోనా వున్నారు. వారిద్దరి మధ్య సాండ్రా నుంచున్నది. కారులోనుంచి ఆమె కింద పడిపోయేట్లున్నదని పోలీసుల కథ. సాండ్రా నుంచునివున్న సంగతిని పోలీసులు దాచిపెట్టి, మరెక్కడో ప్రమాదం కలిగేట్టు కూర్చొని వున్నదని చిత్రించారు. అట్లా కూర్చొనడం అసంభవం. 31 అంగుళాల ఎత్తుదయిన సాండ్రా పోలీస్ చెప్పిన చోట కూర్చొనడం సాధ్యం కాదని టోపెన్ వాదించాడు.

సాధ్యాసాధ్యాల సంగతిని తేల్చే నిమిత్తం ఆ దశలో సాండ్రాను న్యాయస్థానానికి పిలిపించారు. ఆ దశలో 'సాక్షి'గా ఆమెను పిలిపించడంలేదు' అని టోపెన్ తరఫున న్యాయవాది డెరెక్ హోల్డన్ స్పష్టంచేశారు. అంతే. సాండ్రా న్యాయస్థానానికి వెళ్లినది. పసలేని ఆరోపణలు పోలీసులు టోపెన్‌మీద చేసినారని మేజిస్ట్రేట్‌లు తీర్పు చెప్పారు.

—వి. ఎస్. అవధాని

కాలిబంతి - శరీరహాని

ఈ మధ్య మాంటివిడియోలో జరిగిన 'బాటిల్ ఆఫ్ ది ప్లేట్' మాచ్‌లో గ్లాస్గో కెల్టిక్ క్లబ్ జట్టు వారిని ముగ్గురినీ, రేసింగ్ క్లబ్ (అర్జెంటినా) వారిని ఇద్దరినీ గ్రవుండునుంచి పంపించేశారు.

అసలు 1967 ఫుట్‌బాల్ చరిత్రలో భయంకరమయిన సంవత్సరం అయి కూర్చుంది. రవుడీతనం ఎక్కువయి పోయింది.

ఇంతకిముందు బ్యూనోస్ ఎయిర్స్‌లో జరిగిన మాచ్‌లో కెల్టిక్‌వారి గోల్‌కీపర్‌కి ప్రేక్షకులు విసిరిన రాయి తగిలి ఆట మొదలవకముందే అతన్ని బయటికి తీసుకు పోవలిసి వచ్చింది. అప్పుడు కెల్టిక్ 1-2 స్కోర్‌తో వోడిపోయింది. గ్లాస్కోలో ఒకసారిమాత్రం 1-0 గా గెలిచారు.

ఈ సంఘటనవల్ల ముందు ఆడమని తర్వాత నిర్వాహకుల వత్తిడిమీద ఆడారు. ఎంతో మోటుతనం చూపించారు. మోంటి విడియో మాచ్ ఎలా ముగిసిందో పయిన చెప్పటం జరిగింది.

కెల్టిక్ అధ్యక్షుడు బాబ్ కెల్లీ అన్నాడు: 'వారి స్థాయికి మేమూ దిగవలిసి వచ్చినందుకు చింతిస్తున్నాను.'

కొత్త రికార్డ్‌లు

ఈ మధ్య ఫుట్‌బాల్ ఆటలో భీభత్సం బాగా ఎక్కువ అవుతోంది అనటానికి పయి సంఘటనలే నిదర్శనాలు.

1945-55 ల మధ్య 15 మంది పయిన ఆటగాళ్లని బయటికి పంపించారు. 1965-66 లో మాత్రం 46 మందిని బహిష్కరించారు; పోయిన 'సీసన్'లో 50 మందిని వెలివేశారు. ఈ సీసన్‌లో ఇప్పటికే 20 మంది వెళ్లి పోవలసివచ్చింది. రెండు జట్లలనీ ఆరువారాలు ఆడకుండా చేసింది ఏసోసియేషన్.

ప్రతిక్రియలు

ఈ మధ్యనే ఒక ఫుల్‌హామ్ జట్టు వయిపు యువకుడు, 'ఎదురు జట్టు వారిని తీసుకుపోయేందుకు చాలినన్ని అంబులెన్సులు కూడా లేకుండా చూస్తా' నంటూ ఉంటే అతని వయిపు వాడే ఒకతను పోలీసుకి చెప్పాడట. ఆటలకి క్రూర వాళ్లువచ్చి యుద్ధాలు చెయ్యటం పరిపాటి అయిపోయింది. వీరు కత్తులతో వస్తారు. బ్రిటిషు పెన్నీలు పెద్దవిగా ఉంటాయి. కాబట్టి ఆ నాణాలు విసిరి గాయపరుస్తూ ఉంటారు.

వీరి కోపానికి గురి అయ్యేది సాధారణంగా అవతల జట్టువారు. ప్రత్యేకంగా గోల్ కీపర్. ఈ దుండగితనానికి పాల్పడేవారికి కఠిన శిక్ష వేస్తేగాని లాభంలేదని ఎందరో అనుకుంటున్నారు. కొందరు ప్రేక్షకులని ఆట నడిచేచోటికి రాకూడదని నిషేధించటం; ఫుట్‌బాల్ మాచ్‌తోబాటు ఇతర ఆకర్షణలు ఏర్పాటుచెయ్యటం; అసలే మాచ్‌లు జరగనివ్వమని హెచ్చరించడం — ఇవీ ఇటీవల అనుకుంటున్న సంస్కరణలు.

ఇక గ్రవుండుమీద తీర్చుకొనలేని కోపం బయట తీర్చుకుంటారు ప్రేక్షకులు. ఏటా బ్రిటిషు రయిల్వేలకి ఫుట్‌బాల్ స్పెషల్‌లమీద సుమారు 10 కోట్ల రూపాయల నష్టం వస్తుందిట!


ఆటా, యుద్ధమా?

1964 లో 'లిమా' అనే ఊరిలో పెరూ — అర్జంటినాల మధ్య మాచ్ సందర్భంలో 300 మంది మరణించారు. పోయిన నెల టర్కీలో 39 మంది మరణించారు. 610 మందికి గాయాలు తగిలాయి. 'సేవాస్' టీమ్ వయిపువారు కాయిసేరీ అనే ఊరిమీదపడ్డారు.


దీనికి ప్రతీకారంగా 100 మయిళ్ల అవతలకి కాయిసేరీ భక్తులు వెళ్లి అక్కడ నానా గందరగోళం చేశారు. ఒక వ్యక్తి చనిపోయాడు. ఇక భారతదేశంలో — ఆరుగురిని పొడిచారు (అందరూ ఆటగాళ్లే) ఒక పాట్నా హోటలులో. కాశ్మీర్‌లో జరిగిన పోటీ సందర్భంలో ఒక ప్రేక్షకుడు పోలీసు కాల్పులకి ఆహుతి అయ్యాడు.

కొంతకాలం క్రితం గ్రీక్ ఆటగాడు ఒక ప్రేక్షకుడిని కొట్టి కిందపడేసి మీదకి ఎగిరాడుట...

—(పో. వ. పి.)



వింటిఓంపులకి సరిపోయే ఆకారంకల స్నానంతొట్టి—దీనిపేరు వోగ్ 1780. నీటుక్కుల్లయికి కావలసిన మీటలు పాతతొట్లలో ఒక వయిపువుంటే ఇందులో పక్కనే ఉంటాయి, తలకి రబ్బరు మెత్తకూడా ఉంటుంది. (ది. ఇ. వ.)



'దత్తత' నాటకంలో కుమారి ఎం. లలిత, శ్రీమతి కె. మంజుల, శ్రీ రాధాకృష్ణమూర్తి, శ్రీ కె. గోపాల్.

నాటకసమీక్ష:

దత్తత

శ్రీ వెంకటేశ్వర యూనిటీవారు ఇటీవల మద్రాసు సౌందర్యమహల్‌లో 'దత్తత' అనే సాంఘిక నాటకాన్ని హృద్యంగమంగా ప్రదర్శించారు.

శాంతమ్మకి రాము, రవి ఇద్దరు కొడుకులు. రాముని జమిందారు గంగాధరం దత్తుకి తీసుకుంటాడు. ఈ దత్తతని రహస్యంగా వుంచుతానని శాంతమ్మ దగ్గర్నుంచి మాట కూడా తీసుకుంటాడు. కొడుకుమీద అపేక్ష చావక, శాంతమ్మ అదే వూళ్లో ధర్మయ్య దంపతులు యింటి దగ్గర వుంటుంది. ధర్మయ్య కూతురు లక్ష్మిని రాము ప్రేమిస్తాడు. గంగాధరానికిది గిట్టదు. వాళ్లని వేరు చేయడానికి ప్రయత్నిస్తాడు. ధర్మయ్యని పిలిచి—లక్ష్మి పెళ్లి చేసెయ్యమని, కావ సినడబ్బు ఇస్తానని అంటాడు. తీరా పెళ్లిపనులు ప్రారంభించేసరికి గంగాధరం మొండిచెయ్యి చూపిస్తాడు. రవికి వొళ్లు మండుతుంది. వేసిన వాగ్దానం నిలబెట్టుకోలేని రాముని చితకన్ని, తత్ఫలితంగా జైలుకువెళ్తాడు. రాము అతన్ని విడిపిస్తాడు. రవిలో కోపాగ్ని చల్లారదు. జమీందారుని హత్యచేస్తాడు. దత్తత రహస్యం వెల్లడై అన్నదమ్ము లిద్దరూ ఒకరినొకరు తెలుసుకుంటారు.

ఇది శ్రీ పినిసెట్టి శ్రీరామమూర్తి రాసిన 'దత్తత' నవలలోని కథ. ఈ కథని శ్రీ సి. డి. యస్. రామయ్య నాటకరూపంలో తీర్చి దిద్దారు.

ధర్మచింతన, శాంతస్వభావంకల ధర్మయ్యదంపతులుగా కె. రాధాకృష్ణమూర్తి నటన సహజంగావుండి పాత్రకి రాణింపు తీసుకువచ్చింది. దుడుకుస్వభావం ఆవేశంకల రవి పాత్రలో కె. గోపాల్ నటన చాకచక్యంగాను పాత్రోచితంగాను వుంది. రాము పాత్రని జె. గోవర్ధనరావు ప్రతిభావంతంగా పోషించాడు. కథానాయకి లక్ష్మిగా కుమారి యమ్. లలిత ప్రేక్షకుల ప్రశంసల నందుకున్నది. శ్రీమతి కె. మంజుల శాంతమ్మపాత్ర అసనుల మేరకు చక్కగా నటించింది. గంగాధరంగా పి. దామోదరరావు నటన బాగున్నది. హాస్య జంటలో సీతగా కుమారి కె. విజయలక్ష్మి నటన నాటకానికి ప్రేక్షకులకికూడా ఉత్సాహాన్నిచ్చింది. అంజనేయులుగా కె. వి. జయచంద్ర మెచ్చుకోతగిన నటన ప్రదర్శించాడు. సబ్‌ఇన్స్‌పెక్టరుగా గుణాకరరావు, పోలీసు పుల్లయ్యగా విస్సేశ్వరరావు, మల్లయ్యగా సి. డి. యస్. రామయ్య నటించి నాటకాన్ని రక్తి కట్టించారు.

శ్రీ ఎం. మాధవరావు పర్యవేక్షణలో శ్రీ సి. డి. యస్. రామయ్య నాటకానికి దర్శకత్వం వహించారు. సంగీత దర్శకుడు కె. వి. జయచంద్ర, కుమారి హేమలత వేపధ్యాన్ని అందించారు.

మద్రాసు నగరంలో, ఒక మంచి రసవత్తరమైన తెలుగు నాటకాన్ని ప్రదర్శించిన వెంకటేశ్వర యూనిటీని అభినందించాలి.

—శివరాజు



విశాల కలకత్తా ఆంధ్రసమితి ఆధ్వర్యాన ఇటీవల జరిగిన గణేష్ పూజామహోత్సవాల సందర్భంలో "దమామావేలే" బృందంవారిచే ప్రదర్శింపబడిన "శాకుంతలం" నృత్య నాటికలో ఒక దృశ్యం.

నటి జయంతితో ఇంటర్వ్యూ



'అనేకభాషాచిత్రాల్లో అనేకపాత్రలు పోషించాను'

గత ఆదివారం సాయంకాలం ఆరుగంటల సమయం తిరుమూర్తి వీధిలో నివసించే శ్రీమతి జయంతి ఆరుబయట కుర్చీలో కూర్చుని పత్రికను చదువుతూ వుండేప్పుడు నేను వెళ్లడంలో భేటి ప్రారంభమైంది.

'హల్లో జయంతిగారూ! ఏమిటీ పేజీలు తిరగేస్తున్నారు?' అని అడిగాను. 'ఏమీలేదండీ పత్రికను చూస్తున్నా' అని జవాబిచ్చింది.

ప్ర: షూటింగులేదా యీ పూట?

జ: ఈ రోజు మాత్రమే కాస్త ఖాళీ దొరికింది. బొంబాయిలో భూకంపాల మూలంగా అక్కడి షెడ్యూలు క్యాన్సల్ అయింది. అందుకే తీరిక దొరికింది.

* * *

ప్ర: మీ జీవితంలో మరపురాని సంఘటనలేమైనా వున్నాయా?

జ: చాలా వున్నాయండీ. ముఖ్యంగా 'చక్రతీర్థ' కన్నడచిత్రంలో మావారు నాకు ద్విపాత్రల నిచ్చారు. వారి దర్శకత్వంలో రెండింటిపీ శ్రద్ధగా పోషించాను. చిత్రంలో నా నటనను ప్రాతికేయులు, పండితులు, పామరులు అందరూ ఏకకంఠంతో ప్రశంసించారు. ఇంతకంటె ఆనందం ఏంకావాలి చెప్పండి!



'అందరూ ప్రశంసించారు అదే నాకు ఆనందం'

ప్ర: ప్రతిభావంతురాలయిన మీకు తెలుగు మార్కెట్టు తగలలేదేమండీ?

జ: అదే నా బాధ కూడా. కన్నడం, తమిళం, హింది భాషాచిత్రాల్లో అనేక పాత్రలను పోషించి సెభాష్ అనిపించుకున్నాను. కానీ, తెలుగులో యింతవరకు చెప్పుకోదగిన పాత్ర నాకు రాకపోవడం విచారకరమే.

ప్ర: ఎప్పటికయినా మీరు తెలుగువాళ్లచే గర్తించబడగలరనే నమ్మకం వుందా?

జ: నూటికి నూరుపాళ్ళు వుంది. నా వృత్తిలో నాకు ఎనలేని దీక్ష, నేను చేపట్టే పాత్రపై నాకు గల కృషి వుండడంవల్ల, ఆ మంచిరోజు తప్పకుండా వస్తుందనే ఆత్మవిశ్వాసం నాకు వుంది.

ప్ర: మీరు యీ స్థితికి రావడానికి కారకు లెవరంటారు?

జ: నాలోని నటనాశక్తిని పసిగట్టి, నన్ను చేరదీసి, నాకు చేదోడువాదోడుగా

వుంటూ వుండే మావారే. (పేకేటిని చూపిస్తూ) వారే నా సర్వస్వం.

ప్ర: తెలుగులో మీకు నచ్చిన పాత్రలేవి?

జ: అంజలీదేవి నిర్మించిన 'స్వర్ణ మంజరి'లో మత్స్యకన్య పాత్ర; 'మాంగల్యా'లో సింపతిటిక్ రోల్; డా॥ చక్రవర్తి'లో హాస్యభూమిక; 'గాలిమేడలు'లోని వేషం నాకు బాగా నచ్చినవి.

ప్ర: ప్రముఖ హీరోలతో నాయికగా నటించలేదా?

జ: ఎందుకు లేదు; 'స్వర్ణమంజరి'లో శ్రీ రామారావుగారితో నటించాను. శ్రీ నాగేశ్వరరావుగారితో యిటీవలనే రాజ్యం పిక్చర్స్‌లో అవకాశం వచ్చింది. కానీ, నేను వెయ్యలేకపోయాను.

ప్ర: వచ్చిన సదవకాశాన్ని వదులుకున్నారేం?

జ: ఏం చెయ్యమంటారు చెప్పండీ, రాజ్యం షూటింగు వుండే రోజుల్లోనే నాకు జెమినీ 'బహురాణియాం' షూటింగు వుంది.

ప్ర: మీరు నటించిన 'చందవల్లి తోట'కు రాష్ట్రపతివద్ద బహుమతి నందుకున్నప్పుడు మీరు పొందిన అనుభూతి ఎట్టిది?

జ: రాష్ట్రపతివద్ద చేతులు జోడించి బహుమతి నందుకున్నప్పుడు నా కళ్లనుండి నాకు తెలియకుండానే ఆనంద బాష్పాలు రాలాయంటే నమ్మండి. ఈ సంఘటన నా జీవితంలో మరపురాని, మరువలేని ఘట్టం.

ప్ర: మీరు కన్నడరంగంలో ఎలా ప్రవేశించారు?

జ: 'కులదైవం'లో కృష్ణకుమారి తెలుగులో ధరించిన పాత్రను నాకు కన్నడంలో యిచ్చారు. అది విడుదలగాకముందే, నిర్మాతలు శ్రీనివాసన్, సింగ్ ఠాకూర్, భగవాన్ మరియు దొరైరాజ్‌గార్లు యిచ్చిన ప్రోత్సాహం, సహకారంగానా కృషి, పట్టుదల నన్ను నేటి మేటి కన్నడ కథానాయికను చేసింది.

ప్ర: మీరు తీరికగా వుండేప్పుడు ఏం చేస్తారు?

జ: బడిపిల్లలతో ఆడుకుంటాను. సరదాగా ఇంగ్లీషు సినిమాలకు వెళ్తాను. కొత్తకొత్త బొమ్మల్ని కొంటాను.

ప్ర: బడిపిల్లలతో ఆడుకుంటే సరిపోతుందా? మీరు మాతృమూర్తి కావాలనే ఆశలేదా?

జ: స్త్రీకి మాతృత్వంలో లభించే ఆనందం అనిర్వచనీయం. నేను మాత్రం దానికి అతీతురాల్ని కాగలనా? కానీ, సినిమా పరిశ్రమలో సముచితస్థానాన్ని సంపాదించిన పిమ్మట ఆ కోరికను గూర్చి ఆలోచించదల్చుకున్నాను.

ప్ర: ఇంగ్లీషు సినిమాల్లో అవకాశం లభిస్తే నటిస్తారా?

జ: నిరాక్షేపణీయంగా. 'కళ' అనంతమైనది. ఏ భాష అయినాసరే చెయ్యక తప్పదు. ఎవరినొసట ఏం వ్రాసిపెట్టిందో. అలాంటి అవకాశం రావాల్నేగానీ తప్పకుండా నటిస్తాను.

ప్ర: మీ అభిమాన నటులెవరో చెప్తారా?

జ: జెర్రీ లూయిస్; నాగేష్ అండ్ పేకేటిగార్లు.

ప్ర: కారు కొన్నారు గదా? మరి ఇల్లు సంగతేమిటీ?

జ: ఇల్లు కూడా త్వరలోనే కొనాలని వుందండీ. (భగవంతుడు మేలుచేస్తే)

ప్ర: మీరు ప్రస్తుతం నటిస్తున్న తెలుగు చిత్రాలేవో చెప్తారా?

జ: జెమినీ వారి 'భలేకోడళ్లు', కల్పనా వారి 'అత్తగారు—కొత్తకోడలు', మహీజా వారి 'వీరాంజనేయ', శ్రీ చలం నిర్మించే సాంఘికం.

ప్ర: మీరేమీ అనుకోకపోతే ఒక ప్రశ్న? మీశరీరం కాస్త లావుగా కన్పిస్తుందండీ?


జ: అవును. అదే నేనూ ఫీలవుతున్నాను. ఈ మధ్య వ్యాయామాన్ని మానేసాను. ఒకానొక 'చిత్రంలో నాట్యం చేస్తూవుంటే కాలు బెణికింది. మరలా రెండు, మూడు రోజులుగా చేస్తున్నానండీ.' 'సరే, వస్తానండీ అని చెప్పబోయాను. అంతలో ఆమె కాఫీ తెచ్చి యిస్తూ 'వ్యాయామం చేసేందుకు వెళ్తానండీ, మరి వుంటా'నన్నది జయంతి.

ఇంటర్‌వ్యూ : శ్రీనివాస్

ఫొటోలు : ప్రభాకర్ ●



'నిలువుదోపిడి'లో జయలలిత.



'ఉమ చండి గౌరీ శంకరుల కథ'లో బి. సరోజాదేవి, ఎన్. టి. రామారావు.

సినిమా డైరీ

● మాజీ [illegible] రాణిన్, మంచి పర్సనలిటీ, చక్కటి నటనాశక్తి గల రత్నకుమారి ప్రస్తుతం రెండు తెలుగు చిత్రాలలో నటిస్తున్నారు.

● శ్రీ బి. నాగిరెడ్డి నిర్మించనున్న సాంఘిక చిత్రంలో ప్రముఖ తెలుగు తెర నాయకులయిన శ్రీ నాగేశ్వరరావు, శ్రీ ఎన్. టి. రామారావులు నటించగలరని ఊహించబడుతోంది. "మానవసేవయే మాధవ సేవ" అనే సత్యాన్ని నిరూపించే సముజ్జ్వల సాంఘిక కథ యీ చిత్రం యొక్క ఇతివృత్తమట.

● నగరవ్వంగ వెండితెరను ప్రవేశించి, కుమారి రత్నగ మారి, ప్రసన్నలక్ష్మిగా గుర్తింపబడ్డ జోహరాబేగం ప్రముఖ డిస్ట్రిబ్యూటరయిన షేక్ ఉమర్‌తో బొంబాయిలో డిసెంబరు 15న వివాహమాడింది. మద్రాసులోని 'ఎంబాస్సిబరీ'లో 23న తేదీన ఏర్పాటవుతున్న "రిసెప్షన్" జరిగింది. చలనచిత్ర ప్రముఖులందరూ విచ్చేసి వధూవరుల్ని ఆశీర్వదించారు.

● విజయభట్ మూవీస్ వారి రెండవ సాంఘిక చిత్రంలో వాణిశ్రీని నాగేశ్వరరావుకు నాయికగా నటింపడానికి నిర్ణయించారు.

● లక్ష్మీనారాయణ ఫిలింస్ నిర్మించిన "చిక్కడు—దొరకడు" జానపద చిత్రం డిసెంబర్ 21న తెరపైన విడుదలయింది.

● శ్రీ జి. వి. జి. వ్రాసిన "గంధిసగరం" కథను గౌరీ ఆర్ట్ పిక్చర్స్ తెలుగులో నిర్మిస్తున్నారు.

● వీనస్ పిక్చర్స్ నిర్మిస్తున్న "నత" హిందీ చిత్రం యొక్క అవుట్‌డోర్ దృశ్యాల చిత్రీకరణ కాశ్మీర్‌లో 20 రోజులు జరిగింది. ఇందులో నాయికా, నాయకులు వైజయంతి, రాజేంద్రకుమార్లు. దర్శకులు శ్రీధర్.

● ప్రముఖ తమిళ నటులు పద్మశ్రీ శివాజీగణేశన్, జయశంకర్ కమలా పిక్చర్స్‌లో అన్నదమ్ములుగా నటిస్తున్నారు. వీరిద్దరు కలిసి నటించే మొదటి చిత్రం యిది.

● జామీనులో విడుదలయిన ప్రముఖనటుడు శ్రీ ఎం. ఆర్. రాధా తిరిగి సినిమాల్లో నటించడానికి నిర్ణయించారు. అంతేకాదు— స్వంతంగా తానొక చిత్రాన్ని కూడా నిర్మిస్తారట.

● శ్రీ సిరి ఆర్ట్స్ పిక్చర్స్ నిర్మించే జానపదంలో శ్రీ ఎన్. టి. రామారావును నాయకుడిగా నియమించారు. కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం వహించే యీ చిత్రాన్ని టి. నరసింహారెడ్డి నిర్మిస్తున్నారు.

● రూపశిల్పంలో సిద్ధహస్తుడయిన శ్రీ భద్రయ్యకు తెనాలిలో డిసెంబరు 31న తేదీ ఘనమైన పౌరసన్మానం జరిగింది.

● కాస్ట్యూమ్ మేకర్ శ్రీ బి. నారాయణరావు నాగార్జుననగర్‌లో 30 వేల రూపాయలు విలువ చేసే గృహాన్ని నిర్మించుకున్నాడు.

● శ్రీ రామాంజనేయ ప్రొడక్షన్స్ వారి తొలి చిత్రం "తాళిబొట్టు" కి ధాషప్ స్టూడియోలో ప్రారంభోత్సవం జరిగింది. చిత్ర నిర్మాత: బొబ్బట వెంకట సుబ్బయ్య, మాటలు: రాజా శివానంద్, నిర్వహణ: వై. కె. రెడ్డి.

సినిమా

జయంతితో ఇంటర్వ్యూ ముగిసినప్పుడు టైం చూస్తే ఏడయింది. వాహినికి ఫోను చేశాను — షూటింగు వివరాల కోసం. 'జ్యోతిలక్ష్మి డ్యాన్సు జరుగుతూంది' అని జవాబు రావడంతో టాక్సీలో స్టుడియోకి వెళ్ళాను.

వాహిని రెండవ ఫ్లోర్‌లో నృత్య దర్శకుడు కె. యస్. రెడ్డి జ్యోతిలక్ష్మికి రిహార్సల్ యిస్తూవుంటే, ఆమె అతన్ని అనుసరించింది. 'ఎస్. రెడి ... టేక్, స్టార్ట్ ఆన్' అన్నారు దర్శకులు గిడుతూరి సూర్యం. సౌండు స్టార్టు అయింది.

'వయస్సు నన్ను వయ్యారంగా రమ్మంటూంది:
కయ్యానికి కాలు దువ్వి కవ్విస్తూంది'

ఈ పాటకు జ్యోతిలక్ష్మి యిచ్చిన స్పీడ్ మూవ్‌మెంట్సును ప్రేక్షకులు తెరపై చూచి తన్మయత్వం చెందకపోరు. ఈ పాటను శ్రీ కొసరాజు వ్రాసారు. కోదండపాణి



'వీరపూజ'లో కాంచన.


దర్శకత్వం
కె.కామేశ్వర రావు B.A.,
నిర్మాతలు
దగ్గుబాటి భాస్కర రావు B.A.,
కొసరాజు భానుప్రసాద్ M.A., B.L.,
అనంతలక్ష్మీ ప్రొడక్షన్స్
కాంభోజరాజు కథ
మాటలు: ఎ.పిచ్చేశ్వరరావు
పాటలు: కొసరాజు, సి.నారాయణరెడ్డి
సంగీతం: టి.వి.రాజు
కెమెరా: యస్.వెంకటరత్నం
కళ: రాజేంద్రకుమార్ B.A.,
ఎడిటింగ్: సంజీవి
నృత్యం: వెంపటి సత్యం
నిర్వహణ: బి.చెంచురామయ్య

ట్యూను చేసారు. సుశీల పాడింది ఈ పాట 'రణభేరి'లో మీరు వింటారు. 'డెన్' లో ఈ డ్యాన్సు జరుగుతుంది. రామకృష్ణ, కాంతారావులు దీన్ని చూచి పరవశులవుతారట. ఈ చిత్రాన్ని జనవరికి విడుదల చెయ్యాలనుకుంటున్నట్లు శ్రీ పింజల సుబ్బారావు వెల్లడించారు.

తాగుబోతుల మధ్య అందాల బరిణె

రెండవ ఫ్లోర్ నుండి ఏడవ ఫ్లోర్‌కు వెళ్ళాను. అక్కడంతా అయోమయంగా ఉంది. అంతా త్రాగుబోతులే. మాంచి మైకంలో వున్నారు. ఇష్టం వచ్చినట్లు ఏవేవో వాగుతూ వుండడం, వారి మధ్యన ఒక అందాల బరిణె నిలబడడం ఆనాటి షూటింగులో చిత్రీకరించబడిన ఘట్టం.

'ఆం. అదేమీ లేదు. అసలు రహస్యం! ఆడది...యీ మందు పరమ శత్రువులు.' అని కిష్టయ్య ప్రేలుతాడు.

'బలే. బలే. మంచి రహస్యం కని 'పెట్టావే' అని హుస్సేన్ వికటాట్టహాసం చేస్తాడు. సురలా కిష్టయ్య అందుకుని 'అవును. దీనికి లొంగిపోతాడేమో మొగాడని ఆడదాని భయం' అని సమాధాన మిస్తాడు. డైరెక్టర్ 'కట్...ఓ. కే.' అన్నారు. ఇందులో కిష్టయ్యగా త్యాగరాజు, హుస్సేన్‌గా రామదాసు, జోసఫ్‌గా సత్యనారాయణ నటించారు. ఈ ముగ్గురి దొంగల గెటప్ చూస్తూవుంటే భయమేస్తూ వుంది. అంటే అంత బాగా అమరింది రూపశిల్పం 'పాప కోసం' చిత్రంలో.

ఇందులో నర్సుగా దేవిక, డాక్టరుగా జగ్గయ్య, సి. ఐ. డి. గా ప్రభాకరరెడ్డి, పాపగా బేబిరాణి గాక పోలీసు కానిస్టేబులుగా పద్మనాభం నటిస్తున్నారు. జి. వి. ఆర్. శేషగిరిరావు డైరెక్టు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని విజయ–సురేష్ కంబైన్స్ నిర్మిస్తున్నారు.

* * *

సోమవారం రాహుకాలం దాటిన తర్వాత నా దృష్టిని గోల్డెన్ స్టుడియోమీద పోనిచ్చాను. స్టుడియోలో దాదాపు డజను కార్లు ఆగివుండడం చూచి, షూటింగు హడావిడి జోరుగా వుందని నిర్ణయించాను.

స్టుడియోలో అడుగుపెట్టడమే తరువాయి శ్రీ వై. వి. రావ్ కన్పించి తమ 'సర్కార్ ఎక్స్‌ప్రెస్' సెట్టులోకి రమ్మన్నారు.

సెట్టులోపల జీన్స్‌డ్రస్‌లో విజయనిర్మల టేబిల్ లైటు వేసుకుని యేదో పుస్తకాలు చదువుతూవుంటే, అక్కడికి గుమ్మడి వచ్చి 'ఎవరమ్మా? నీవు' అని అడుగుతాడు 'నీవేనా, రోషి అంటే' అని ప్రశ్నిస్తే అవును అని తెలుపుతుంది. 'ఎస్. టేక్. ఒ. కే.' అన్నారు లంకాసత్యం.

జీన్స్‌లో విజయనిర్మల

సర్కార్ ఎక్స్‌ప్రెస్ చిత్రానికి శ్రీ



'పూలరంగడు'లో జమున, నాగేశ్వరరావు

కృష్ణన్‌నాయర్ దర్శకులు ఆయన బిజీగా వుండడంవల్ల లంకాసత్యంగార్ని చూచి పెట్టండి అని చెప్పానండీ అన్నారు వై. వి. రావ్‌గారు. 'ఈ చిత్రం మళయాళంలో హిట్ అయింది. సబ్జెక్టు బాగా వుంది. అందుకే కొని తెలుగులో తీస్తున్నాను. ముఖ్య పాత్రలకు విజయనిర్మల, కృష్ణ, గుమ్మడి, రాజ్‌బాబు, విజయలలిత, రావి కొండలరావు, రమాప్రభ ధరిస్తున్నారు. కెమెరాను మధు చూస్తున్నారు. పాటలను సత్యం ట్యూను చేసారు' అన్నారాయన.

స్కూటర్ ప్రమాదం

పాపం! యిటీవల సంగీత దర్శకుడు సత్యం చిన్న అపాయానికి గురి అయ్యాడు. ఇంకా కట్లు విప్పలేదు కూడా. సత్యం తన స్వంత స్కూటరులో రాయపేటమీదుగా తిరువళిక్కేణికి వెళ్ళే మార్గంలో రెండు బ్రెడకోడలు యెదురయ్యాయి. వాటిని రక్షించబోయి లోను బోల్తా పడ్డాడు. ఇప్పుడు కోలుకుంటున్నాడు.

డైలాగులు — కన్నీళ్లు

గోల్డెన్‌లోని 'ఏ' ఫ్లోర్‌లో ఎం. వి ఆర్. షూటింగు వుందని తెలిసి లోనికేగాను. గేటువద్ద వున్న ఆర్టు డైరెక్టరు చలం నన్ను వెంబడించారు. శ్రీ చలం వేసిన జైలు సెట్టు అది. ఖైదీ దుస్తుల్లో కృష్ణ బోనులో వుంటాడు. అతణ్ని చూచి శ్రీమతి జమున యిలా విలపిస్తుంది:

'ఎంత పనిచేశావు, బావా! ఆ జమీందారు చేసిన నేరానికి నీవు యింతటి కఠిన శిక్షను అనుభవిస్తున్నావే' అని కన్నీరు బొటబొట కార్చింది. ఈ డైలాగు శ్రీమతి జమున నోటవెంట వస్తూవుంటే సెట్టులో వున్న మాకంతా కంటవెంట



'బ్రహ్మచారి'లో జయలలిత.

నీళ్ళు రలాయంటే నమ్మండి. ఈ చిత్రాన్ని శ్రీ ఎం. మల్లికార్జునరావు డైరెక్టు చేస్తున్నారు. శ్రీ ఎం. వి. ఆర్. దాసు నిర్మిస్తున్నారు.

'వెలక్కాయంటే మహాయిష్టం'

గోల్డెన్‌నుండి శారదా స్టుడియోకి వచ్చాను. మేకప్‌రూములో వాణిశ్రీ టచ్ అప్ చేసుకుంటూవుందని తెలిసి లోపలి కెళ్ళాను.

'హల్లో రండి' అని సీటును చూపించింది. చేతిలో వెలక్కాయ పచ్చడి డబ్బా వుండడం చూచి ఆశ్చర్యపోయాను. 'అవు



'రణభేరి'లో రామకృష్ణ, గీతాంజలి.

నండీ నాకు వెలక్కాయ అంటే మహాయిష్టం' అన్నది. 'ఎవరిదండి షూటింగు' అని అడిగాను. ఇది 'మిన్నల్ మయ్యై వెూహిని' తమిళ చిత్రం షూటింగండీ. ఇందులో 'నాన్ ఒరు వాధ్వియారమ్మా. పసంగళుక్కు పాడమ్ సొల్లి కొడుక్కుమ్ కాక్షి యింద్రు పడమ్ ఆక్కపడుం' అని స్వచ్ఛమైన తమిళంలో మాట్లాడింది. వెంటనే వుండబట్టలేక 'మీరు సావిత్రి లాంటి ఆర్టిస్టు కాగలరండీ' అన్నాను. 'అబ్బబ్బ! మరీ అంత అతిశయోక్తి వద్దండీ. ఆమెకు నాకు నాగలోకానికీ,

శక్తికి వున్న వ్యత్యాసం వుంది. 'ఆమె లాంటి ఆర్టిస్టు యిక ఎవ్వరు రాగలరండీ' అని సావిత్రిపట్ల తనకు గల అభిమానాన్ని వ్యక్తం చేసింది.

'ఇల్లు బేరం చేస్తున్నా'

కుమారి వాణిశ్రీ తమిళంలో శ్రీ ఎం.

సినిషరా

జి. ఆర్, శివాజీ, జెమినీగణేష్, జయశంకర్ లతోనూ, తెలుగులో నాగేశ్వరరావుగారితో విజయవారి తదుపరి చిత్రంలోనూ నటిస్తున్నట్లు చెప్పింది. 'జనవరిలో స్వంత యింటికి పోవాలనుకుంటున్నాను.' 'అంటే యిల్లు కొన్నారా' అని ప్రశ్నించాను. 'లేదండీ ఒక ఇల్లు చాలా బాగావుంది. దాన్ని బేరం చేస్తూవున్నానండీ' అన్నది. ఇంతలో షాట్ రెడీ కావడంతో సెట్టులోకి వెళ్లింది

— శ్రీనివాస్

తిరుమలేశ్వర ప్రొడక్షన్స్

తిరుమలేశ్వర ప్రొడక్షన్స్ అనే నూతన చిత్ర నిర్మాణసంస్థ ప్రప్రథమంగా తెలుగులో అనువాద చిత్రాన్నొకదాన్ని నిర్మిస్తున్నారు. తమిళనాడులో జయప్రదంగా ప్రదర్శింపబడిన 'రాజావీట్టుపిళ్లై' అనే తమిళ చిత్రాన్ని ఈ చిత్ర నిర్మాణసంస్థ తెలుగులోకి అనువదిస్తున్నది. జయలలిత,



'అసాధ్యుడు'లో కె. ఆర్. విజయ, కృష్ణ

జయశంకర్, నంబియార్ తేంగాయ్ శ్రీనివాసన్, వి. ఎస్. రాఘవన్, పుష్పలత, జయభారతి, ఎస్. భాగ్యం మొదలగు వారు నటించిన ఈ చిత్రానికి మాటలు, పాటలు రాజశ్రీ సమకూర్చారు. సంగీతం శ్రీ రాజారాం, కూర్పు రాజన్, దర్శకత్వం వి. దాదామిరాసి నిర్వహించిన ఈ చిత్రానికి నిర్మాతలు శ్రీ పి. ఎం. షణ్ముగం, డాక్టర్ ఎం. ఎస్. వెంగళ్రాయనాయుడు: శ్రీ వి. రాధాకృష్ణన్ పర్యవేక్షణలో తయారవుతున్న ఈ చిత్రాన్ని జనవరి చివరివారంలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు తెలియజేశారు.

తప్పించుకోజూచిన తారలు

1962 ఏప్రిల్ 4వ తేదీనుంచి 1967 మార్చి 31 కి పూర్తి అయిన ఆదాయపుపన్ను విధింపులో ప్రఖ్యాత హిందీ తారలు దేవ్‌ఆనంద్, రాజ్‌కపూర్ రాజేంద్ర కుమార్, వహీదారెహమాన్‌లు తమ ఆదాయాల్ని గుట్టుగా ఉంచి ఆదాయపుపన్ను నుంచి తప్పించుకోజూచారని ఇటీవల రాజ్యసభలో ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ వెల్లడించారు. ఆశాపరేఖ్ విషయంలో కూడా పరిశోధన జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. వీరు కాకుండా గత 5 ఏళ్లలో ఆదాయపు పన్నునుంచి తప్పించుకోడానికి యితర నటీనటు లెవ్వరూ ప్రయత్నించలేదని కూడా ఆయన అన్నారు.

పన్నెండుమంది ప్రముఖతారలు చెల్లించిన ఆదాయపుపన్ను వివరాలను తెలిపే పట్టికను శ్రీ పంత్ రాజ్యసభలో ఉంచారు.

ప్రముఖ దక్షిణాది నటుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ పేరు ఈ పట్టికలో లేదు. ఒక్క రాజ్‌కపూర్ మినహా మిగతా వారెవ్వరూ ఎలాంటి బెదిరింపు చర్య తీసుకోకుండానే ఆదాయపుపన్ను చెల్లించారని, రాజ్‌కపూర్ వద్దనుంచి రు 80,000 లు ఆదాయపు పన్ను వసూలు చేయడానికి బెదిరింపుచర్యలు తీసుకోవాల్సివచ్చిందని, ఆయన చెల్లించాల్సిన యితర పన్నులన్నీ తనకుతానుగానే చెల్లించారని శ్రీ పంత్ వెల్లడించారు.

రాజ్యసభలో ఉంచబడిన తారల ఆదాయపు పన్ను వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

1963-64, 64-65, 65-66, 66-67, 67-68 సంవత్సరాలకి సునీల్‌దత్ రు. 49,088, 30,891, 58,130, 43,350, —; ఆశాపరేఖ్ రు 66,401, 70,319, 78,333. 68,460, 44,466;— సయిరాబాను రు. 32 629, 26,007, —,—,—; రాజేంద్రనాథ్ రు. 13,157, 22,821, 27,284, 34,977, —; దేవ్‌ఆనంద్ రు. 1,58,196, 1,62,379, 2,16,063, —, —; షమ్మీకపూర్ రు. 17,380, 1,20,723, 3,28,145, 1,31,675, 49,909; శశికపూర్ రు. 7,078, 10 352, 15,672, 33,960, 14,578, రాజ్‌కపూర్ రు. 4,87,679, —, 11,54,134, 75,604, —; రాజేంద్రకుమార్ రు. 1 61,682, 1,39 058 5,58,895,1,67,341, 3,46,723; ధర్మేంద్ర రు. 13,051, 14,778, 87,023, 1,33,319, 95,699; మనోజ్‌కుమార్ రు 13,968, 23,227, 33,961, 73,633, 36,386; వహీదారెహమాన్ రు. 1,40,834, 82,422, 96,489, 1,40,700.

1967 ఆగస్టు 1 నుంచి నవంబర్ 30వ తేదీవరకు నల్లధనాన్ని బయటపెట్టడానికి ఆదాయపుపన్నుశాఖ జరిపిన 49 దాడులలో రు. 32.28 లక్షల విలువచేసే వస్తుసామగ్రి, నేరారోపణకి పనికివచ్చే పుస్తకాలు, కాగితాలు కొన్ని బయటపడ్డాయని ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి వ్రాతపూర్వకమైన ఒకసమాధానంలో పేర్కొన్నారు. నల్లధనాన్ని అరికట్టడానికి తీసుకొనేచర్యల్ని రద్దుచేయటమో, లేక సడలించటమో జరగదనికూడా ఆయన అన్నారు.

—ఎం. ఆర్



నటి జమున. (ఫొటో: నిప్పాణి గిరిధర్)

పుస్తకాలు

ఆంధ్రలక్షణ సంగ్రహము

వ్యాకరణం పీరియడు వస్తుందంటే చాలు విద్యార్థులు క్లాసులు ఎగగొట్టి వేయడం సహజంగా జరుగుతూ వుంటుంది. వ్యాకరణం కొరకరాని కొయ్యగా వుండడమే విద్యార్థులు దానిని కంటక ప్రాయంగా చూడడానికి కారణం. అందులో ఆసక్తి జనించినప్పుడు, వ్యాకరణం పుస్తకం చేత పుచ్చుకుని లెక్కల్ని సాధించినట్లుగా సాధిస్తారు. వ్యాకరణాన్ని ఆసక్తికరమైన పాఠ్యవిషయంగా తయారు చెయ్యడానికి చాల కృషి కావాలి. ఈ కృషి ముఖ్యంగ ఉపాధ్యాయుడి మీద, వ్యాకరణాన్ని అందిస్తున్న పుస్తకం మీద ఆధారపడి వుంటుంది.

వ్యాకరణం నేర్పేముందు రచయిత తరగతుల వారిగా విద్యార్థుల మానసిక పరిస్థితులను అర్థం చేసుకుని వుండాలి. విద్యార్థి మేధశక్తికి తగిన మేతను మాత్రమే వేయాలి. అదే సమయంలో విషయాన్ని విడిచిపుచ్చడానికి వీలులేదు. వ్యాకరణం పటిష్ఠంగాను వుండాలి. ఇవన్నీ దృష్టిలో వుంచుకొని, సిలబసు గీటు దాటకుండా విద్యార్థులకి వ్యాకరణ బోధిని అందించడానికి ఎంతో శ్రమ, ఓర్పు కావాలి. అంతకంటె ఎక్కువగా బహుళ ప్రావీణ్యం కావాలి.

అర్థంకాని భాషలో సూత్రాన్ని సూత్రప్రాయంగా చెప్పి బట్టీ వేయించేకంటె, వరి ఆ సూత్రంలోని భావాన్ని విడమర్చి చెబుతూ నాలుగైదు ఉదాహరణలని చెప్పి, విద్యార్థులతో చెప్పించి అభ్యాసం చేయించినట్లయితే వ్యాకరణం విద్యార్థులకు తప్పకుండా వంటపడుతుంది.

పండితులుగను, ఉపాధ్యాయులుగను పేరెన్నికగన్న శ్రీ బులుసు వేంకటరమణయ్యగారు శనగవరపు వేంకట సుబ్బయ్యగారి సహకారంతో ఆంధ్ర లక్షణ సంగ్రహాన్ని వెలువరించారు.

ఆంధ్రలక్షణ సంగ్రహం పై లక్ష్యాల్ని చాల వరకు నెరవేరుస్తుంది. 9, 10, 11 తరగతులు మూడింటికిని సరిపోగినట్లు వ్యాకరణ విశేషాల్ని సోదాహరణంగా అరటిపండు ఒలిచి చేతులో పెట్టినట్లుగ ఇందులో వివరించారు.

వర్ణసమామ్నాయములో వరసగా అక్షరములు, పదములు, వాక్యములు గురించి వివరించిన విధం విద్యార్థులకి సుబోధకంగా వుంటుంది. అలానే విద్యార్థులు గొంగళి పురుగులుగా ఎంచే విభక్తులు సంధులు, సమాసములు, అలంకారములు, ఛందస్సుల గురించి తేటతెల్లంగా చెప్పబడింది. ఇచ్చిన ఉదాహరణలలో ఏది జ్ఞాపకమున్న సూత్రాన్ని జ్ఞాపకం తెచ్చుకో గలిగినంత సులభసాధ్యంగా వున్నాయి.

పుస్తకాన్ని మూడు భాగాలుగా వేరుచేసి, తొమ్మిది, పది, పదకొండు తరగతులకని వేర్వేరుగ విభజించి రచించారు. ఒక్కొక్క భాగంలోను ఇరవై అంశాలున్నాయి. క్లిష్టంగాను, సరళంగాను, సులభ గ్రాహ్యంగాను వున్నందువల్ల విద్యార్థులకి చాల ప్రయోజనాన్ని నెరవేరుస్తాయి.

పాఠముల చివరిలో అభ్యాసాలు కూడ ఇచ్చారు. ఇవి విద్యార్థుల జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి ఎంతయినా సాయం చేస్తాయి. 'ఆంధ్ర లక్షణ సంగ్రహము' విద్యార్థికి ఉపాధ్యాయుడుగా వుండి దర్శకమవుతుందని వేరే చెప్పనక్కరలేదు. ఆంధ్రలక్షణ సంగ్రహం మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖ ప్రణాళిక ననుసరించి రాసిన, అఖిలాంధ్ర విద్యార్థుల దగ్గిరా వుండవలసిన పుస్తకం.

88 పేజీల పుస్తకం వెల రు 1—25 పైసలు.

శ్రీ బులుసు వెంకట రమణయ్యగారి మరికొన్ని గ్రంధాలు. విజయశతక (87 పై.) ఆంధ్రకవి సప్తశతి (రు. 5), నా ఉత్తర దేశయాత్ర (రు. 1—50 పై.), గజపతులవాటి గాధలు (ఒక రూపాయి).

పుస్తకాలకి బి. వెంకటరమణయ్య,
34, పురుషోత్తమనగర్,
క్రోంపేట, మద్రాసు—44 కి రాయాలి.

—సీతరాజు ●

అయిల్ ఆఫ్ మాన్...

(14వ పేజీ తరువాయి)

శంకరమఠానికివెళ్లి అక్కడ సన్యాసాశ్రమం స్వీకరించాడు. గోవిందానంద భారతి అనే పేరు పెట్టుకున్నాడు. కొన్ని సంవత్సరాలు నర్మదా నదితీరం వెంబడే ఉన్న వనంలో గడిపాడు. ఒకనాడు అతనికి హటాత్తుగా జ్ఞానోదయం అయింది. అప్పటికి గోవిందుడి వయసు ఏభయి సంవత్సరాలు. ఇంకా కొన్ని కర్తవ్యాలు, నెరవేరవలసినవి, ఉన్నాయి. తాతగారికి ఇచ్చినమాట ఉంది—పర్యటనలు కొన్ని ఉన్నాయి. ముందు పశ్చిమంగా బరోడా వెళ్లాడు; అక్కడినుంచి కాలినడకమీదనే, కలకత్తాకి వెళ్లాడు. అక్కడ రామకృష్ణ పరమహంసని సందర్శించాడు. (పరమహంస గోవిందుడి కన్నా ఎనిమిదేళ్లు చిన్న.)

అంతకిముందు సన్యాసుల పర్యటన భారత దేశం నలుమూలలకి మాత్రమే పరిమితమయి ఉండేది. గోవిందానంద భారతిమాత్రం ఆఫ్ఘనిస్తాన్, పర్షియా, మెక్కా, పాలస్తీనాలద్వారా యూరప్ వెళ్లాడు. ఆ ఖండాన్ని పర్యటించాడు. కైజర్ విల్హెల్మ్ 2 ని కూడా కలిశాడట.

1875—1915 ల మధ్య 25000 మయిళ్లు నడిచాడు. విక్టోరియా రాణి అతనిని ఇంగ్లాండుకి ఆహ్వానించింది. అక్కడ 1896 నుంచి 1901 దాకా ఉన్నాడు. ఈ కాలంలో రాణిని 18 సార్లు కలుసుకున్నాడట. ఒకసారి అయిల్ ఆఫ్ మాన్‌కి వెళ్లాడు. అక్కడ విల్కిన్సన్‌ని కలిశాడు. గోవిందుడి ఇంగ్లీషు భాషాజ్ఞానమూ, సంస్కృత పాండిత్యమూ, చమత్కృతీ అందరినీ ఆకర్షించేవి.

1901 లో గోవిందుడు అమెరికాకి వెళ్లాడు. అక్కడ మూడేళ్లు గడిపి మెక్సికో, న్యూజిలాండు, ఆస్ట్రేలియాలు కూడా పర్యటించాడు. 1913 లో జపాన్ చేరుకున్నాడు. ప్రపంచయుద్ధం ప్రారంభం అయ్యేకాలానికి స్వదేశం చేరుకుని నేపాళానికి వెళ్లిపోయాడు. అక్కడ 38 సంవత్సరాలు గడిపాడు

శివపురిబాబా బోధనలు వాటిని వినేవారిని బట్టి ఉండేవి; హైందవులతో భగవద్గీతని గురించీ, క్రైస్తవులతో బైబిలు గురించీ, బౌద్ధులతో వారి పవిత్రగంధాలని గురించీ మాట్లాడేవాడు. రామకృష్ణపరమహంసవలె అతను అన్ని మతాలపట్లా అభిమానం చూపేవాడు.

1956 లో డా రాధాకృష్ణన్, శివపురి బాబాల మధ్య జరిగిన సంభాషణ ఇది.

రా—మీరు బోధించేది ఏమిటి?

శి—ఆధ్యాత్మిక, నైతిక, భౌతిక శిక్షణ గురించి బోధిస్తూ ఉంటాను.

రా—సత్యాన్నంతా ఈ కొద్ది మాటలలోనా?

శి—అవును.

రా—(తన అనుచరులని ఉద్దేశించి) సత్యాన్నంతా ఈ కొద్ది మాటలలోనే!

శి—అవును!

తర్వాత డా. రాధాకృష్ణన్ తన అనుచరులకి శివపురిబాబా తత్వాన్ని విడమరచి చెప్పాడు.

'స్వధర్మం' అనేది హైందవులకీ, మహమ్మదీయులకీ, యూదులకీ, క్రైస్తవులకీ అందరికీ ఒకటే అనేవాడు గోవిందానంద భారతి. ఆయన సందేశం గురించి జె. జి. బెన్నెట్ రాసిన 'ది లాంగ్ పిల్‌గ్రిమేజ్' అనే పుస్తకంలో చదువుకోవచ్చు. 1961 దాకా ఈయన ఈ బాబా శిష్యుడు.

—ఎస్. ●

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

CHO-110 Tel (R)